సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

శనివారం | 9 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 289
| పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ పౌర్ణమి మ.1.31 వరకు, శ్రవణం మ.3.32 వరకు వర్జ్యం రా.7.32 నుంచి 9.08 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.42 నుంచి 7.24 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● అమెరికా సుంకాల భయాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు ● మూడు నెలల కనిష్ఠ స్థాయికి పతనమైన సూచీలు ● సెన్సెక్స్ 765, నిఫ్టీ 232 పాయింట్లు నష్టం

## అమెరికా 50శాతం టారిఫ్ సరికాదు



6 లో

● ట్రంప్ తీరును ఖండించిన భారత్ ● చైనా, రష్యా, బ్రెజిల్ వంటి దేశాల మద్దతు ● వాణిజ్య రాజకీయాల్లో భారత్ స్థానం మరింత బలపడుతోందని అక్కసు

## వెనిజుల అధ్యక్షుడిని పట్టివ్వండి



6 లో

● వెనిజుల అధ్యక్షుడిపై అమెరికా రూ.430 కోట్ల రివార్డు ● మదురో అరెస్టుకు సహకరిస్తే 50 మిలియన్ డాలర్ల బహుమానం ● అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి ప్రయత్నిస్తున్నారని మదురోపై ఆరోపణ

### ఆధారాలు లేకుండా ఆరోపణలా?



6 లో

● గతంలో చేసిన ఆరోపణలపై నేటికీ వివరణలివ్వని రాహుల్ గాంధీ ● ఓట్ల దొంగలంటూ ఈసీపై చేసిన వ్యాఖ్యలకు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్!

కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్ ఇచ్చారు. రాహుల్ ఎలాంటి ఆధారలు లేకుండా ఈసీపై ఆరోపణలు చేశారన్నారు.

### చొరబాటుదారులే విపక్షం
# ఓటు బ్యాంకు

● అందుకే సర్‌ని కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి ● ఓట్ల కోసం దేశ ప్రజలకి తీరని ద్రోహం చేస్తున్న పార్టీలు ● రాహుల్ ఓటు బ్యాంకు రాజకీయాలు ఆపాలి ● విపక్షాలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా విమర్శలు

బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు.



6 లో

### ఉజ్వల యోజన
# కొనసాగింపు

● రూ.12,000 కోట్ల రూపాయలు కేటాయింపు ● ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్ ● అస్సాం, త్రిపురకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద 4250 కోట్లు ● 275 సాంకేతిక విద్యా సంస్థల్లో మెరిట్ పథకం అమలు ● వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం.. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది.



6 లో

## అమెరికాతో బోయింగ్ విమానాల ఒప్పందం రద్దు?
50 శాతం టారిఫ్‌ల ట్రంప్‌ను ధీటుగా ఎదుర్కొనాలని మోడీ సర్కార్ నిర్ణయం

## ఈసీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రికార్డు స్థాయిలో హంద్రీనీవా
# కాలువ వెడల్పు

● ఎంతో శ్రమకోర్చి పనులు పూర్తి చేశాం ● రాగులపాడు పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల



2 లో

రికార్డు స్థాయిలో.. కేవలం 100 రోజుల్లో.. ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు.

### గిరిజన సంక్షేమంలో
# నూతన అధ్యాయం

● పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ● హాజరు కానున్న సీఎం చంద్రబాబు



3 లో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు.

### ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తాటిపర్తిలో
# పటిష్ట భద్రతా ఏర్పాట్లు

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్



3 లో

### పుతిన్‌కు
# మోడీ ఫోన్



6 లో

23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సుకు ఆహ్వానం

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండడంతో భారత్‌పై అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తన మాట వినడం లేదంటూ భారత్‌పై ఆయన ప్రతీకార సుంకాలను అంతకంతకు పెంచుకుంటూ పోతున్నారు.

## అంతా ఇంతే!




### అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్
# రహిత రాష్ట్రంగా ఏపీ

● అల్లిపురం డంపింగ్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ ● గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయింది ● చెత్త విముక్త గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే చర్యలు చేపడతాం

రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ అన్నారు.



వివరాలు-2లో

### ఓటమి భయంతోనే వైసీపీ
## డైవర్షన్ పాలిటిక్స్



2 లో

● దాడులన్నీ వారే చేసుకొని టీడీపీపై వేస్తున్నారు ● బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు.

### అట్టహాసంగా ప్రారంభమైన
# ఏపీఎల్ సీజన్ 4

● గ్రామీణ స్థాయి ఆటగాళ్ల ప్రోత్సాహానికే పోటీలు ● ఢిల్లీ క్యాపిటల్స్‌తో సహా పలు జట్లకు కలసి వచ్చిన విశాఖ ● విశాఖ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ● గెలుపు ఓటములు కాదు, ఆంధ్రలో క్రికెట్ టాలెంట్ గెలవాలన్న కేంద్రమంత్రి కింజరాపు



2 లో



# విశాఖ భూముల వ్యవహారంపై విచారణకు ఆదేశం

విశాఖపట్నం : విశాఖపట్నంలో భూముల వ్యవహారంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మాజీ సైనికులు, డీ-పట్టా అసైన్డ్ భూముల ఆక్రమణ, ఎన్ఓసీ అక్రమంగా జారీపై విచారణకు సీసీఎల్ఏకు ఆదేశించారు. వీటి వెనుక రాజకీయ నేతలు, సీనియర్ ఐఏఎస్, రెవెన్యూ అధికారుల పాత్రపై గతంలో ఆరోపణలు వచ్చాయి. విశాఖ భూములను కాపాడాలని, అక్రమాలపై విచారణ చేయాలన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు గత నెలలో లేఖ రాశాడు. ఇక, విశాఖ భూములపై సమగ్ర విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకి మండలి ప్రతిపక్ష నేత బొత్సా సత్యనారాయణ లేఖ రాశారు. మొత్తానికి సమగ్ర విచారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అక్రమాలు, ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు.

# ప్రతి కార్యకర్తను కలుస్తా : పీవీఎన్ మాధవ్

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీని మర్యాద పూర్వకంగా కలిసినట్లు భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి ప్రధాని సలహాలు, సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి కార్యకర్తను కలవాలని ప్రధాని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌ల వల్ల రాష్ట్రంలో ఆక్వా రైతులు పడే ఇబ్బందులను ప్రధాని దృష్టికి తీసుకెళ్లాను. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని ప్రధాని చెప్పారు. రాష్ట్రంలో రైతులు, ఇతర వర్గాల సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లాను. ఏపీలో పార్టీ అభివృద్ధికి సంబంధించిన రోడ్ మ్యాప్‌ను ప్రధానికి వివరించాను. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించాం. వైకాపాకు కేంద్రం మద్దతు ఉందన్న ప్రచారం అవాస్తవం.

# విశాఖపట్నం పోర్టు అథారిటీకి
# స్వచ్ఛత పఖ్వాడా అవార్డ్

- దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిన విశాఖ పోర్టు
- పోటీ నిర్వహించిన పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్‌వేస్ మంత్రిత్వశాఖ
- స్వచ్ఛతకి భాగీదారీ మరియు సంపూర్ణ స్వచ్ఛత తదితర ప్రభావిత కార్యక్రమాలు
- ఏక్ పెడ్ మా కే నామ్ విశాఖపట్నం జిల్లాల్లో మొత్తం 31,800 మొక్కలు నాటిన పోర్టు
- వైద్య విభాగం, పారిశుద్ధ్య కార్మికుల కోసం సఫాయి మిత్ర సురక్ష శివిర్ నిర్వహణ



విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టు అథారిటీ మరో అరుదైన ఘనత సాధించింది.. స్వచ్ఛత పఖ్వాడా అవార్డ్స్ 2024లో భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలించింది. తద్వారా విశాఖ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపింది విశాఖ పోర్టు.. పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్‌వేస్ మంత్రిత్వశాఖ నిర్వహించిన ఈ పోటీలో, శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టు అథారిటీ రెండవ స్థానంలో నిలవగా.. ఇండియన్ మేరిటైమ్ యూనివర్సిటీ మూడవ స్థానంలో నిలిచింది.. ఇక, స్వచ్ఛత మరియు పారిశుధ్య కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన విశాఖపట్నం పోర్ట్ ని కేంద్ర మంత్రిత్వశాఖ ప్రత్యేకంగా అభినందించింది. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, స్వచ్ఛత కి భాగీదారీ మరియు సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమాల కింద పోర్ట్ పలు ప్రభావవంతమైన కార్యక్రమాలు చేపట్టింది. వీటిలో పెద్ద ఎత్తున నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాలు, ఏక్ పెడ్ మా కే నామ్ మొక్కలు నాటే కార్యక్రమం, గోడలపై చిత్రలేఖనం, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రోత్సహించే సృజనాత్మక పోటీలు ఉండడం విశేషం..

మరోవైపు, 15 సంవత్సరాలుగా మునిగిపోయి ఉన్న పడవలను తొలగించిన.. ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన మెగా క్లీనప్ డ్రైవ్ ఈ కార్యక్రమాలలో విశేషంగా నిలిచింది.. పోర్ట్ వైద్య విభాగం, పారిశుద్ధ్య కార్మికుల కోసం సఫాయి మిత్ర సురక్ష శివిర్ నిర్వహించింది. ఇందులో వ్యాధి నిరోధక ఆరోగ్య పరీక్షలు, పీపీఈ కిట్ల పంపిణీ, వైద్య సదుపాయాల కల్పన వంటి సేవలు అందించారు. పర్యావరణ సుస్థిరత వైపు బలమైన అడుగులు వేస్తూ, పోర్ట్ విస్తృతస్థాయిలో పచ్చదనం అభివృద్ధి, ల్యాండ్‌స్కేప్ రూపకల్పన చేపట్టి, ఏఎస్ఆర్ అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో మొత్తం 31,800 మొక్కలు నాటింది. కంభాలకొండ ఈకో టూరిజం పార్క్‌లో 350 మంది తో ట్రెక్కింగ్ మరియు శుభ్రత కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం సమాజంలో ఐక్యతను పెంచడంతో పాటు, పార్క్ పరిసరాలను మరింత అందంగా మార్చింది విశాఖ పోర్ట్..

స్వచ్ఛతలో విశాఖ పోర్ట్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఆనందం వ్యక్తంచేశారు. పోర్ట్ సాధించిన విజయంపై సిబ్బంది, భాగస్వాములను అభినందించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాల సాధనలో స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యవంతమైన పర్యావరణం కోసం పోర్ట్ కట్టుబడి ఉందని వెల్లడించారు. విశాఖ పోర్టు అథారిటీ సిగలో మరో కలికితు రాయి చేరినట్టు అయ్యింది. కేంద్ర పోర్టులు నౌకా, జలరవాణా మంత్రిత్వ శాఖలో చేపట్టిన స్వచ్ఛతా పఖ్వాడలో విశాఖపట్నం పోర్టు మొదటి స్థానానికి దూసుకెళ్లింది. గతంలో మూడో స్థానంలో ఉన్న పోర్టు ఈ సారి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.

# అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఏపీ

- అల్లిపురం డంపింగ్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ
- గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయింది
- చెత్త విముక్త గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే చర్యలు చేపడతాం : మంత్రి నారాయణ



నెల్లూరు, మేజర్ న్యూస్ : రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. అల్లిపురం తొమ్మిదో డివిజన్లో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 2-2024న స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ సంవత్సరం అక్టోబర్ 2,2025 నాటికి ఆంధ్రప్రదేశ్ ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయిందని ఆయన అన్నారు. ఇప్పటివరకు 65 లక్షల టన్నుల చెత్తను తొలగించడం జరిగిందన్నారు. రోజుకు 26 వేలు టన్నుల చెత్తను చేయడం జరుగుతుందని దానిని4 రోజుకి 30 వేల టన్నుల చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందన్నారు. మూడు ప్రదేశాలలో డంపింగ్ యార్డ్ లు ఉన్నాయన్నారు అల్లిపురం, దొంతాలి వద్ద రెండు చెత్త డంపింగ్ యార్డ్ లు ఉన్నాయని. ఆయన అన్నారు సెప్టెంబర్ నాటికల్లా డంపింగ్ యార్డులలో చెత్తను నివారించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుంటూరు విజయవాడ వంటి నగర ప్రదేశాలలో డంపింగ్ యార్డ్ లేవని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు రెండు మాత్రమే పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. కొత్తగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా టెండర్లు త్వరలో పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, రెవెన్యూ డివిజన్ అధికారి అనూష ,టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర సెల్ సెక్రటరీ..కువ్వరపు నాగేశ్వరరావు,సుబ్బలక్ష్మి,శివతేజ,శ్రీహరి ప్రసాద్,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో హంద్రీనీవా కాలువ వెడల్పు

- ఎంతో శ్రమకోర్చి పనులు పూర్తి చేశాం
- రాగులపాడు పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఆగస్టు 08 : రికార్డు స్థాయిలో.. కేవలం 100 రోజుల్లో.. ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ప్రతిరోజు 8 నుంచి 10 పంపుల వరకు పనిచేస్తున్నాయన్నారు. వర్షాలు ఎక్కువ వచ్చిన రోజున కంట్రోల్ కోసం తగ్గించడం, తర్వాత వెంటనే పది పంపులకు పెంచడం, ఈ రకంగా మైంటైన్ చేస్తున్నారన్నారు. రికార్డు స్థాయిలో మొదటి సంవత్సరంలోనే, కేవలం 100 రోజులు లక్ష్యం పెట్టుకుని ఒకే దగ్గర, ఉరవకొండ ప్రాంతంలోనే దాదావు రెండు 270 ఎక్స్‌వేటర్లు ఒక కాంట్రాక్టర్ తో, దాదావు అంతే స్థాయిలో రెండవ కాంట్రాక్టర్ తో పనిచేయించడంతో ఈరోజు హంద్రీనీవా కాలువ నీటి సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకోగలిగామన్నారు. ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లను ఏం చేయాలి, పిల్ల కాలువలకు నీరు ఎలా తీసుకువెళ్లాలి అనేది ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఎంతో కష్టమైనా కూడా, ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో తాము ఎప్పుడూ కష్టం అనుకోలేదని, ఇష్టపడి చేసిన పనిగా భావిస్తున్నామన్నారు. జిల్లా రైతులకు ఒక నమ్మకాన్ని ఇచ్చే నీళ్లను చూస్తే మాకు చాలా ఆనందంగా ఉందని, ఇదే రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి హంద్రీనీవా మీద ఉన్న అన్ని ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి మమ్మల్ని గెలిపించిన జిల్లా రైతాంగం రుణం తీర్చుకుంటామన్నారు. జగన్ మోహన్ రెడ్డి 2019లో ఉరవకొండ జలదీక్షకు వచ్చి మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పి ఐదు నెలల్లో గంప మన్ను తీయలేదని, అయితే ఇవాళ మీరు చూస్తున్నారని ఒక సంవత్సరంలో తాము పని చేయగలిగామన్నారు. తమకు రైతులు, జిల్లా పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి ఉందని, వారు కేవలం మాటలు చెప్తే, మాకు అప్పుల సంసారాన్ని ఇచ్చినా సరే మేము ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామన్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము కానీయకుండా పనిచేస్తామని తెలియజేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న నీటితో పీఏబీఆర్ డ్యాంను నింపుతున్నామని, మొత్తం జిల్లాకు నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వ్యవస్థలో ఎక్కడ తక్కువైతే అక్కడ నీరు వాడుకునేటట్టు పీఏబీఆర్ కు తీసుకువచ్చి, తుంగభద్రలో పది టీఎంసీలు తక్కువ పడుతున్నాయని, ఎంత మేరకు అయితే అంత మేరకు వాటిని కూడా కవర్ చేసేలా తీసుకెళ్తున్నామన్నారు. పీఏబీఆర్ ని, ఆ తర్వాత ఎంపిఆర్ ని బలోపేతం చేస్తామని, జిల్లాలో ఉన్న ప్రతి రిజర్వాయర్ కు, అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీరందించే విధంగా హంద్రీనీవాని రూపొందిస్తామన్నారు. సాధ్యమైనంత తొందరగా అన్ని పనులు పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న పిల్ల కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు అన్ని సిద్ధమయ్యాయని, వాటిని కూడా తొందర్లోనే మంజూరు చేసి ఆ పనులను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఏపీఎల్ సీజన్ 4

- గ్రామీణ స్థాయి ఆటగాళ్ల ప్రోత్సాహానికే పోటీలు
- ఢిల్లీ క్యాపిటల్స్‌తో సహా పలు జట్లకు కలసి వచ్చిన విశాఖ
- విశాఖ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- గెలుపు ఓటములు కాదు, ఆంధ్రలో క్రికెట్ టాలెంట్ గెలవాలన్న కేంద్రమంత్రి కింజరాపు



విశాఖపట్నం : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ప్రారంభోత్సవం అంగరంగవైభవంగా ఆరంభమైంది. కేంద్ర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరియు నటుడు వెంకటేష్తో పాటు ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ 4 మ్యాచ్ లకు ఈ సంవత్సరం మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నయని, భారీ ఎత్తున నిర్వహించబోతున్నామని,. గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.. వారు నితీష్ కుమార్ రెడ్డి లాగా విజయం సాధించాలని కోరుకుంటున్నామని ఈ క్రమంలోనే విశాఖ హోమ్ గ్రౌండ్ సెంటిమెంట్ ఉంది. విశాఖ మైదానాన్ని హోమ్ గ్రౌండ్గా ఎంచుకున్నందున ఢిల్లీ క్యాపిటల్స్కు అదృష్టం కలిసి వచ్చిందన్నారు. ఈ ఊపిఎల్ మ్యాచ్ వెనుక ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ మరియు తక్కువ ఆదాయ ప్రజలకు సహాయం చేయడమే. ఈ సందర్భంగా కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఏపీఎల్ లీగ్ సీజన్ 4 విశాఖపట్టణం వేదికగా ప్రారంభం కావటం చాలా ఆనందంగా వుందని, గతంలో జరిగిన వాటికంటే అనేక మార్పులను తీసుకువచ్చామన్నారు. ఏపీఎల్ సీజన్ గెలుపు ఓటములు కాదు, ఆంధ్ర లోని క్రికెట్ టాలెంట్ గెలవాలి, వైభవ్ సూర్య వంశీ లాంటి యువక్రీడాకారుడు ఆటను చూశాము..సెంచరీ పెర్ఫామెన్స్ తో అలరించాడు. భారత దేశంలో క్రీడాకారుల టాలెంట్ కు ఎక్కడ కొదవ లేదు కానీ వారికి అవకాశాలు కల్పించాలి అలాంటి వారికి వేదిక గా ఏపీఎల్ సీజన్ 4 మారిందన్నారు. మొదటి మ్యాచ్ కాకినాడ కింగ్స్ మరియు అమరావతి రాయల్స్ మధ్య జరిగింది. అమరావతి రాయల్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది, అమరావతి రాయల్స్ జట్టు సభ్యులు... హనుమవిహారి (కెప్టెన్), అయ్యప్ప (వైస్ కెప్టెన్) , రాహుల్, సందీప్, పాండురంగరాజు, ప్రసాద్ (వికెట్ కీపర్), వినయ్ కుమార్, యశ్వంత్, మల్లికార్జున, విజయ్, సంతోష్ కుమార్, కాకినాడ కింగ్స్ జట్టు సభ్యులు... కె.ఎస్.భరత్ (కెప్టెన్), జి.మనీశ్ ( వైస్ కెప్టెన్) , పి. అర్జున్ టెండూల్కర్, పి.తపస్వీ, ఎమ్.లేఖజ్ రెడ్డి, కె.పి.సాయి రాహుల్, మణికంత గంగాధర్, ఎస్.హెచ్, శ్రీనివాస్, ఎస్.కె.కమ్మురుద్దీన్, కె.సుదర్శన్, వై.ప్రమోద్, ఇక టాలీవుడ్ నటి ప్రగ్యా జైస్వాల్ నృత్య ప్రదర్శన మరియు టోర్నమెంట్ అధికారిక గీతాన్ని రూపొందించిన మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల సంగీత ప్రదర్శన ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకలో లేజర్ మరియు డ్రోన్ ప్రదర్శనలు హైలెట్గా నిలుస్తాయి.

## ఓటమి భయంతోనే
# వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్



అమరావతి: వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. వరసగా మూడ్రోజులపాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారని సునీత ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. దీన్ని బట్టే పులివెందులలో వైకాపా నేతల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం ఈనాడు-ఈటీవీతో మంత్రి మాట్లాడారు. పులివెందులలో వైకాపా నాయకులు ఓడిపోతారనే భయంతోనే ధర్నాలు, పోలీసులను బెదిరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మేం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొంటాం. జగన్ రప్పా.. రప్పా అనే వ్యాఖ్యలు, వైకాపా నేతలు మాట్లాడుతున్న అసభ్యకరమైన మాటలు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. సూపర్‌సిక్స్ పథకాలు, ఏడాది నుంచి పులివెందులలో ప్రశాంతతతో ఇక్కడి రెండు స్థానాలు తెదేపా గెలుచుకుంటుందిఅని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత కామెంట్స్ :** పులివెందుల జెడ్పీటిసి ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించడం జరుగుతుందని, వైసిపి ఏ విదంగా దౌర్జన్యం చేస్తున్నారో చూస్తున్నాంమని, పోలీసులు అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం మాకు లేదు లేదని టిడిపి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మరియు కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతం ప్రభుత్వం లో ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసు,బీఫారం చించి నామినేషన్ వేయకుండా చేశారు.ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా నామినేషన్ వేసే పరిస్థితి కల్పించాం.అందుకే 11 మంది నామినేషన్లు వేశారు..పులివెందులలో ఓడిపోతున్నామనే భయంతో రెచ్చగొడుతున్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సతీష్ రెడ్డి అవినాష్ రెడ్డి ఏం మాట్లాడారో చూశాం,చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి కి ప్రజలు సహకరిస్తారు, జగన్ పార్టీ నేతలు పోలీసులను అధికారులను బెదిరిస్తున్నారు, రప్పా రప్పా నరికితే తప్పేం ఉంది జగన్ అంటున్నారు. వివేకా జయంతికి సునీతను రావద్దు అని తల్లి చెప్పే పరిస్థితి ఏర్పడింది,మేనిఫెస్టో చెప్పిన మాటలను మేము నిలబెట్టుకున్నాం. పులివెందుల అభివృద్ధి ఆపలేదు,సేవ్ డెమోక్రసీ ఉయ్ వాంట్ జస్టిస్ అని వైసిపి ర్యాలీ చేసింది. వాళ్ళకు సేవ్ డెమోక్రసీ అర్థం కూడా తెలియదు. పులివెందుల లో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పులివెందల కావాలి!



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ : పులివెందుల మారాలి. కొత్త పులివెందల కావాలి. హత్య రాజకీయాలు ఉండ కూడదు. ప్రజలకు స్వేచ్ఛ కావాలని.. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైయస్ సునీత పులివెందులలో హాట్ కామెంట్స్ చేశారు. వివేక జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె పులివెందుల వచ్చారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులకు స్వేచ్ఛనిస్తే వారి విధులు వారు నిర్వహిస్తారు. ఆరోజు మా తండ్రి వివేకానంద రెడ్డి ని హత్య చేస్తే అవినాష్ రెడ్డి దగ్గర ఉండి రక్తం శుభ్రం చేయించాడు. మరి ఆరోజు పోలీసులను బెదిరించారా లేక తొత్తులుగా వాడుకున్నారా?. జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా అవినాష్ రెడ్డి డిఎస్పీని మీరు టిడిపికి తొత్తులని మాట్లాడారు. మరి ఆరోజు పోలీసులు మీకు తొత్తులా?, బెదిరించారా..?. మా తండ్రి వివేకానంద రెడ్డి మృతదేహాన్ని ఊరిలో ఊరేగింపుగా తీసుకెళ్తామంటే మా అన్న ప్రజలు ఎవరు ఉండరు షార్ట్కట్లో ఖననం చేసే ప్రాంతానికి తీసుకెళ్తామన్నారు. మరి రెండు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి వారిపై దాడి జరిగిందని పులివెందులలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. అవినాష్ రెడ్డి మా వీధిలో చిన్నపిల్లాడుల తిరిగేవాడు. అలాంటి అవినాష్ రెడ్డి మా తండ్రిని ఇలా చేశారంటే ఎంతటి దారుణమైన పరిస్థితి. వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చాక అనుమానితులను రిలీజ్ చేశారు. మా తండ్రి వివేకానంద రెడ్డి ని హత్య చేశాక అవినాష్ ఒక లేఖ తీసుకొచ్చి ఆదినారాయణ రెడ్డి , బీటెక్ రవి , సతీష్ రెడ్డిలు హత్య చేశారని సంతకం పెట్టమన్నారని అవినాష్ అలా వ్యవహరిస్తాడని తాను కలలో కూడా అనుకోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మా తండ్రి చేసిన సేవలు గురించి ఒక్కరైనా మాట్లాడుతున్నారా?.. ఇంకా విచారణ పూర్తి కాలేదని తాను కోర్టులో పిటిషన్ వేశాను. హత్య చేసిన నిందితులు జైలుకు వెళితేనే న్యాయం , ధర్మం అనేది నిలుస్తుంది... వారు మనకు ఎంత దగ్గర వారైనా సరే. న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది... తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని వైయస్ సునీత అభిప్రాయ పడ్డారు.

## ఏపీ హైకోర్టులో నలుగురు
# అదనపు జడ్జిలకు పదోన్నతి



అమరావతి: ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఏపీ సహా 6 రాష్ట్రాల్లోని 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

## 14 మంది ఎస్‌పీఎస్ అధికారులకు
# ఐపీఎస్‌లుగా పదోన్నతి




అమరావతి:కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.



# విశాఖపట్నం పోర్టు అథారిటీకి స్వచ్ఛత పఖ్వాడా అవార్డ్

విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టు అథారిటీ మరో అరుదైన ఘనత సాధించింది.. స్వచ్ఛత పఖ్వాడా అవార్డ్స్ 2024లో భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. తద్వారా విశాఖ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపింది విశాఖ పోర్టు.. పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్వేస్ మంత్రిత్వశాఖ నిర్వహించిన ఈ పోటీలో, శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టు అథారిటీ రెండవ స్థానంలో నిలవగా.. ఇండియన్ మేరిటైమ్ యూనివర్సిటీ మూడవ స్థానంలో నిలిచింది.. ఇక, స్వచ్ఛత మరియు పారిశుధ్య కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన విశాఖపట్నం పోర్ట్ ని కేంద్ర మంత్రిత్వశాఖ ప్రత్యేకంగా అభినందించింది. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, "స్వచ్ఛత కి భాగీదారీ" మరియు "సంపూర్ణ స్వచ్ఛత" కార్యక్రమాల కింద పోర్ట్ పలు ప్రభావవంతమైన కార్యక్రమాలు చేపట్టింది. వీటిలో పెద్ద ఎత్తున నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాలు, "ఏక్ పెడ్ మా కే నామ్" మొక్కలు నాటే కార్యక్రమం, గోడలపై చిత్రలేఖనం, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రోత్సహించే సృజనాత్మక పోటీలు ఉండడం విశేషం..

**"ఏక్ పెడ్ మాకే నామ్" విశాఖపట్నం జిల్లాలో మొత్తం 31,800 మొక్కలు నాటిన పోర్టు**

స్వచ్ఛతలో విశాఖ పోర్ట్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఆనందం వ్యక్తంచేశారు. పోర్ట్ సాధించిన విజయంపై సిబ్బంది, భాగస్వాములను అభినందించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాల సాధనలో స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యవంతమైన పర్యావరణం కోసం పోర్ట్ కట్టుబడి ఉందని వెల్లడించారు.

విశాఖ పోర్టు అథారిటీ సిగలో మరో కలికితు రాయి చేరినట్టు అయ్యింది. కేంద్ర పోర్టులు నౌకా, జలరవాణా మంత్రిత్వ శాఖలో చేపట్టిన స్వచ్ఛతా పఖ్వాడలో విశాఖపట్నం పోర్టు మొదటి స్థానానికి దూసుకెళ్లింది. గతంలో మూడో స్థానంలో ఉన్న పోర్టు ఈ సారి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.

# గిరిజన సంక్షేమంలో నూతన అధ్యాయం

● పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ● హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ– కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు.

**గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులు**

మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ కోసం రూ. 2404 కోట్లు ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీడీఏ చింతూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు–కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ప్లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయటంతో పాటు ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు.



**ఆదివాసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత**

గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు 'మిషన్–2047' ను ప్రారంభించిన ప్రభుత్వం .. ఇప్పటికే 1,487 మంది రోగులను గుర్తించి నెలకు రూ.10,000 చొప్పున ఫించన్ ఇస్తోంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయంక ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేసింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలిస్తాం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం / నిమ్మాడ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు ఆయన స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని పలు వినతులను ఆయన స్వీకరించారు. నూతన ఫించన్లు, గృహాలు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున మంత్రికి అందజేశారు. త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు ఆయన వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పులివెందుల జడ్పీటీసీని గెలుచుకుని రండి

**టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు**



కడప: పులివెందుల జడ్పీటీసీని కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో గెలుచుకుని రావాలని.. తాను పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికపై టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇతర 40 మంది నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణాజలాలు అందించి పంటలను కాపాడామన్నారు. ఇప్పుడు జడ్పీటీసీ గెలుచుకురండి.. పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి జగన్ చేయని విధంగా అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలను జనంలోకి తీసుకెళ్లాలన్నారు.

# గోవా గవర్నర్ అశోక్‌తో బీసీ నేతల భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభల్ని విజయవంతంగా ముగించుకొని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు నేతృత్వంలోని బీసీ బృందం శుక్రవారం, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును రాజభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ అశోక్,తన ప్రియమైన తెలుగు మిత్రులకు ఆత్మీయ తేనీటి విందు నిచ్చి,ఎంతో ఆప్యాయతానురాగాలతో గౌరవించారు. కేసన బీసీ బృందం గవర్నర్ ను పూలమాలలతో శాలువాలు కప్పి, బొకేలన్నిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ,తెలుగు ప్రజలందరూ పివిజి గా పిలుచుకునే, విజయనగర రాజవంశీకులైన పూసపాటి విజయరామ గజపతిరాజు రెండవ కుమారుడే అశోక్ గజపతిరాజన్నారు. వీరు మితభాషిగా– మృదువైన వ్యక్తిత్వం కలిగి, నిరంతరం ప్రజల బాగు కోసం పనిచేసిన గొప్ప ఆదర్శవాదిగా ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. రాజకీయాలకు– పదవులకు అతీతంగా,తను విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు చేపట్టి, ప్రజాభిమానం చూరగొన్న గొప్ప నాయకుడన్నారు.

ఆధునిక రాజకీయాలలో వారు విలువలు–ఆదర్శ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నిజాయితీకి–నిబద్ధతకు–ప్రజాసేవకు– మానవతా విలువలకు దక్కిన గౌరవంగా,కేంద్ర ప్రభుత్వం వారికిచ్చిన గవర్నర్ గిరిగా కేసన అభివర్ణించారు. ఆయన ఆదర్శ వ్యక్తిత్వమే ఆయనకు గవర్నర్ పదవి వరించేలా చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలందరికీ అజాతశత్రువుగా–నిజమైన ప్రజా సేవకులుగా ఎదగాలని ఆకాంక్షించే నేటి రాజకీయ నాయకులు–ముఖ్యంగా యువనాయకత్వం ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని శంకరరావు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదుగున్నల శ్రీనివాస్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి



హనుమంతరావు,పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వక్తనపల్లి కాశీ విశ్వేశ్వరరావు, విక్రమ్ గౌడ్,పూర్ణచంద్రరావు, వేముల కృష్ణ తదితర బీసీ నాయకులు పాల్గొని,గవర్నర్ అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిటిడి అనుబంధ ఆలయాలలో ఘనంగా సౌభాగ్యం



తిరుపతి : టిటిడి మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగస్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 52 టిటిడి అనుబంధ ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని టీటీడీకి ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. తిరుచానూరు, నారాయణవనం , శ్రీకాకుళం, కార్వేటినగరం, దేవుని కడప, ఒంటిమిట్ట, హైదరాబాద్, సీతంపేట, పిఠాపురం, కీలపట్ల, అనంతవరం, రాజాం, సరిమల్లె, అమరావతి, విజయవాడ తదితర 52 ఆలయాల్లో సౌభాగ్యం కార్యక్రమం కింద సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ, పసుపు దారాలు, కంఃణాలను స్థానిక అధికారులు, శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. ఆయా ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమ తెదేపాలో పొరపొచ్చాలు

● మేయర్, ఎమ్మెల్యే గ్రూపుల మధ్య ఆధిపత్య పోరు ● తెదేపాకు గుంటూరు పశ్చిమతో తలనొప్పి
● బిసి ఎమ్మెల్యే ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారా ?



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : అమరావతి రాజధాని అత్యంత ప్రతిష్టాత్మకమైన జిల్లా గుంటూరు. రాజకీయ చైతన్యానికి కూడా గుంటూరు పెట్టిన పేరు. ఈ నగరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు ఈ రెండు నియోజకవర్గాల్లో కొంత రూరల్ ప్రాంతం కూడా ఉంది1 982 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత గుంటూరు తూర్పు తూర్పు నియోజకవర్గం టికెట్ ను రాజకీయ పార్టీలు ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తూ పశ్చిమ నియోజకవర్గం బీసీలు, ఓసి లకు కేటాయిస్తూ ఈ సెగ్మెంట్లో బీసీల ఓట్లు కూడా గణనీయంగా దీన్ని దృష్టిలో ఉంచుకొని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ సీటును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసి మహిళకు కేటాయించారు. ఈ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతలు నివాసం ఉంటున్నారు. అయితే అనూహ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మాధకివ్ కి టికెట్ దక్కటాన్ని అప్పట్లోనే కొంతమంది తెదేపా సామాజిక వర్గానికి చెందిన నేతలు వ్యతిరేకించారనే విమర్శ కూడా ఉంది. ప్రస్తుతం గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మాధవి, గుంటూరు నగర మేయర్ గా ఎన్నికైన కోవెలమూడి రవీంద్ర రవీంద్ర గత ఎన్నికల అప్పుడు కలసి పనిచేశారు. అయితే ఇప్పుడు ఈ ఇరువురు నేతల మధ్య రాజకీయ ఆధిపత్య పోరు సాగుతున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో తెదేపాకు కంచుకోటలైన నియోజకవర్గాలు అనేకం ఉన్నాయి. ఆ సీట్లలో ప్రత్యర్థులు ఎపుడూ పెద్దగా గెలిచిన దాఖలాలు లేవు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒకసారి గెలిచిన నేతలు మరోసారి తిరిగి రెండోసారి గెలిచిన దాఖలాలు లేవు. పార్టీ ఒకటే అయినా రెండోసారి వేరే అభ్యర్థులు గెలవటం ఆనవాయితీగా వస్తోంది. గుంటూరు జిల్లాలోని పశ్చిమ నియోజకవర్గం. తెదేపాకు బలమైన నియోజక వర్గంగా ఉంది. ఇలాంటి ఈ నియోజకవర్గంలోతెదేపాలో రెండు వర్గాలుగా ఉన్నాయని చెబుతున్నాను. నిజానికి కంచుకోట టీడీపీకి అయిన ఈ నియోజకవర్గంలో ఇలా ఒకే పార్టీలో రెండు వర్గాలు ఉండడం అంటే పార్టీకి ఇబ్బందికర పరిస్థితి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రెండు వర్గాలు కూడా గట్టిగానే ఉన్నాయి. ఎమ్మెల్యే వర్సెస్ మేయర్ గా ఇక్కడ రాజకీయాలు నడుస్తున్నట్లు తెదేపా వర్గీయులు చెబుతున్నారు. టికెట్ దక్కించుకున్న మాధవి అప్పటి వైసిపి మంత్రి విడుదల రజినిపై దాదాపు 52 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. .. తెదేపా, జనసేన, బిజెపి కూటమి సమైక్యంగా ఎన్నికల్లో పోరాడటంతో ఈ విజయం దక్కిందని తెదేపా వర్గాలు భావించాయి. మాధవి నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతున్నారు . అయితే ఆమె అనుచరుల వ్యవహార శైలిని పలువురు తెదేపా నేతలే తప్పుపడుతున్నారు. ఆమె వెంట ఉండి పార్టీకి కొంతమంది చేటు తెస్తున్నారని వాదన కూడా బలంగా వినిపిస్తోంది. అలాగే తన మాట చెల్లాలని చూస్తున్నారు . తన వారికి తన అనుచరులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే వాదనను పలువురు నేతలు వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఇక్కడ మొదటి నుంచి ఉంటూ 2024 ఎన్నికల్లో టికెట్ ని ఆశించిన నాయకుడు కోవెలమూడి రవీంద్ర. ఇపుడు ఆయనది మరో వర్గంగా ఉంది.

ఇక చూస్తే 2019 ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాల గిరి వైసీపీలోకి జంప్ చేయడంతో ఆయన ప్లేస్ లో టీడీపీ నియోజకవర్గం ఇంచార్జిగా కోవెలమూడి రవీంద్రని అప్పట్లో చంద్రబాబు నాయుడు నియమించారు. వైసీపీ హయాంలో పార్టీ పక్క దారి పట్టకుండా అంతా ఆయన కాసుకుంటూ వచ్చారు. తనకు ఎమ్మెల్యే టికెట్ వస్తుందని కూడా బలంగా నమ్మారు. కానీ మాధవి రూపంలో టికెట్ రాకుండా పోయింది. అదీ ఆయన వర్గం బాధ. అయినా పార్టీ మాటకు కట్టుబడి ఆమె గెలుపునకు కృషి చేశారు కానీ ఎన్నికల తరువాత సీన్ మారింది. ఆయనను ఎమ్మెల్యే వర్గం పట్టించుకోవడం లేదు అని అంటున్నారు.



ఇదిలా ఉంటే అధినాయకత్వం ఆయన సేవలను గుర్తించి ఆయనకు గుంటూరు మేయర్ పదవిని అప్పగించింది నాలుగేళ్ళ పాటు మేయర్ గా చేసిన వైసీపీ నేతను దించేసి కూటమి ఇక్కడ గెలిచింది. దాంతో ఆయనకు ఈ స్థానం కట్టబెట్టారు దాంతో ఇపుడు మేయర్ గా అధికారిక హోదా దక్కడంతో కోవెలమూడి రవీంద్ర వర్గం మరింత జోరు చేస్తోంది అని అంటున్నారు. దాంతో కంచుకోటలో రెండు వర్గాలు కత్తులు దూసుకుంటున్నాయని అంటున్నారు. దీంతో పార్టీ పెద్దలు అయితే ఏమిటిది అని కంగారు పడుతున్నారని %ప్రజ% అంటున్నారు. ఇక పార్టీ కోసం కష్టపడే తమ్ముళ్ళు అయితే ఈ రెండు శిబిరాలతో తెగ ఇబ్బందులు పడుతున్నారు అని అంటున్నారు. హైకమాండ్ జోక్యం చేసుకుని అంతా చక్కదిద్దలని కోరుతున్నారు తొలి దశలో గురుకుల పోరు ఇక్కడ తెదేపాకు తల నొప్పిగా ఈ గ్రూపులను ఇప్పుడే అదుపు చేయలేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం నేతలతో పాటు, పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం**



తిరుపతి : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం స్వర్ణరథంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వర్ణరథోత్సవంలో ఈవో జె. శ్యామల రావు దంపతులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

**ఫారం నెం. INC-26**
[కంపెనీల (ఇన్కార్పొరేషన్) నియమాలు 2014లోని నియమం 30 ప్రకారం]
**కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన**
కేంద్ర ప్రభుత్వం ముందు
ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, తెలంగాణ
కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 మరియు కంపెనీల (ఇన్కార్పొరేషన్) నియమాలు 2014లోని నియమం 30లోని సబ్-సెక్షన్ (5)లోని క్లాజు (ఎ) విషయంలో.
మరియు
BAMBOAT MARINE PRIVATE LIMITED కి సంబంధించి, దీని రిజిస్టర్డ్ కార్యాలయం SL 05 05, పారామౌంట్ టవర్స్ శ్రీరామ్ ప్రాపర్టీస్, యెండడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 530045 వద్ద ఉంది. .....పిటిషనర్
ఈ నోటీసు ద్వారా ప్రజలందరికీ తెలియజేయడమేమనగా, కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "గుజరాత్ రాష్ట్రానికి" మార్చడానికి వీలుగా, శుక్రవారం, 2025 ఆగస్టు 8న జరిగిన అసాధారణ సాధారణ సమావేశంలో ఆమోదించబడిన ఒక ప్రత్యేక తీర్మానం ప్రకారం, కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ మార్పును ధృవీకరించాలని కోరుతూ, కంపెనీల చట్టం 2013, సెక్షన్ 13(4) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదిస్తోంది.
ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరి ప్రయోజనానికైనా నష్టం వాటిల్లే అవకాశం ఉంటే, వారు **MCA-21 పోర్టల్ (www.mca.gov.in) లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్‌ను పూరించడం ద్వారా** లేదా తన ఆసక్తి యొక్క స్వభావం మరియు అభ్యంతరానికి గల కారణాలను పేర్కొంటూ అఫిడవిట్‌తో కూడిన తన అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కింది చిరునామాలో ప్రాంతీయ డైరెక్టర్‌కు పంపవచ్చు లేదా అందజేయవచ్చు: **3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068**, తెలంగాణ. ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 14 రోజులలోపు, దరఖాస్తుదారు కంపెనీకి దాని రిజిస్టర్డ్ కార్యాలయం, కింది చిరునామాలో ఒక కాపీని పంపాలి:
SL 05 05, పారామౌంట్ టవర్స్ శ్రీరామ్ ప్రాపర్టీస్, యెండడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 530045 (ప్రస్తుత చిరునామా)
Bamboat Marine Private Limited
తరపున
మరియు దాని తరపున
CIN: U35999AP2020PTC114000
సంతకం/- రాయోమండ్ గెవ్ బాంబోట్
DIN: 08678173

# తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో

**శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ**



తిరుపతి, : తొండమాన్పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టార్చన, పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో మూలమూర్తులు, ధ్వజస్తంభం, పరివార దేవతలకు, ఉత్సవ మూర్తులకు పవిత్రలు సమర్పించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ సుదీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. టిటిడి ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

● పలు ప్రాంతాల్లో నేడు, రేపు భారీ వర్షాలు ● 13 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ● అమరావతి వాతావరణ కేంద్రం



అమరావతి : వర్షాకాలంలో వేసవి తరహా వాతావరణంతో అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో శనివారం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు జోరందుకుంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో ఎక్కువ రోజులు వర్షాలు కురిసేందుకు అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈ నెల 13 నాటికి అల్పపీడనం : రాష్ట్రంలో ఆగస్టు నెల ప్రారంభం నుంచి వేడి, ఉక్కపోత వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల కారణంగా మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి ఎండ తీవ్రత తగ్గే అవకాశముందని, ఈ సీజన్ చివరి వరకు రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వారం రోజులుగా పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఇది పశ్చిమ దిశగా కదులుతుందని అంచనా. తర్వాత వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడతాయని, తుపాన్లుగా బలపడే పరిస్థితులు ఉన్నాయని కొన్ని వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. 215.6 మి.మీ. వర్షాపాతం నమోదు : రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ వర్షాలు పడలేదు. జూన్, జులై నెలల్లో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక సొసైటీ వెబ్సైట్లోని వివరాల ప్రకారం జూన్ 1 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 288.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 215.6 మి.మీ. నమోదైంది. 'ఈ నెలలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా ఏకధాటిగా వాన కురిసే పరిస్థితులు తక్కువ. సెప్టెంబరు నాటికి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది' అని ఐఎండీ మాజీ డైరెక్టర్ జనరల్ కేజే రమేశ్ పేర్కొన్నారు. నేడు, రేపు భారీ వర్షాలు : రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శని, శాదివారాల్లో, తర్వాత మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. ఇప్పటికే గురువారం నెల్లూరు, కోనసీమ, కాకినాడ, వైఎస్సార్ కడప, అనకాపల్లి, ప్రకాశం, అనంతపురం, ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా నెల్లూరు జిల్లా వింజమూరులో 73.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**అల్లూరి జిల్లాలో గంజాయి సాగు పూర్తిగా నియంత్రించాం : ఈగల్ ఐజీ**

విశాఖపట్నం: అల్లూరి జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించినట్లు ఈగల్ ఐజీ రవికృష్ణ వెల్లడించారు. ఇప్పుడు గంజాయి అంతా ఒడిశా నుంచే వస్తోందన్నారు. ఆ రాష్ట్రం నుంచి వచ్చే అన్ని రైళ్లను తనిఖీ చేస్తున్నామని, స్మగ్లర్లను గట్టిగా హెచ్చరిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా వారి ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో డ్రగ్స్ అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# యూరియా కొరతకు పరిష్కారమేది?

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ప్రధాన రాష్ట్రం. ఇక్కడి రైతులు ముఖ్యంగా వరి, పత్తి, మక్కజొన్న, సోయాబీన్, పప్పులు వంటి పంటలు విస్తృతంగా సాగు చేస్తారు. ఈ పంటల్లో ఎక్కువ శాతం మంచి దిగుబడి రావడానికి యూరియా ఎరువు చాలా అవసరం అవుతుంది. అయితే ఇటీవల రాష్ట్రంలో యూరియా కొరత పరిస్థితి తీవ్రతరమైంది. పంటలు వృద్ధి దశలో ఉన్న ఈ సమయంలో ఎరువు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. పాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) కేంద్రాలు, డిపోలు ముందు రైతులు ఉదయం నుండి క్యూలలో నిలబడి, రెండు సంచులకంటే ఎక్కువ పొందలేని పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు రాత్రి వేళల్లోనే క్యూలో నిలబడి, ఉదయానికి సరఫరా అయిన ఎరువును పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇది రైతుల ఆర్థిక, మానసిక స్థితిపై పెద్ద ఒత్తిడిని కలిగిస్తోంది.

ఈ పరిస్థితి వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వర్షాలు సమయానికి రావడంతో పలు రాష్ట్రాల్లో ఒకేసారి ఎరువుల డిమాండ్ పెరిగింది. దీని ఫలితంగా కేంద్రం నుంచి తెలంగాణకు సరఫరా కావాల్సిన యూరియా మె-ంత్తంలో ఆలస్యం ఏర్పడింది. అంతేకాకుండా ఈ సీజన్‌లో పత్తి, వరి సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే గణనీయంగా పెరగడం కూడా డిమాండ్ పెరగడానికి దారితీసింది. మరోవైపు కొందరు మధ్యవర్తులు, డీలర్లు ఎరువును ఎక్కువ ధరలకు అమ్మే ఉద్దేశంతో గోదాముల్లో దాచిపెట్టడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం వల్ల అధికారిక మార్కెట్లో కొరత మరింత పెరిగింది. కేంద్ర ప్రభుత్వం యూరియాను కేటాయించే విధానం కూడా ఈ సమస్యలో ఒక కారణం. రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ మొత్తాన్ని పూర్తిగా ఆమోదించకపోవడం లేదా కేటాయింపులో ఆలస్యం కావడం వల్ల రైతులకు అవసరమైన సమయానికి ఎరువులు అందడం కష్టమవుతోంది. భారత్‌లో యూరియా ఉత్పత్తి పూర్తిగా అవసరాలను తీర్చలేకపోవడం వల్ల 25 నుండి 30 శాతం వరకు విదేశాల నుండి దిగుమతి చేయాల్సి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడం, రవాణా వ్యవస్థల్లో ఆలస్యం జరగడం వంటి అంశాలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి.

యూరియా కొరత రైతులపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. పంటలకు సమయానికి నత్రజని అందకపోవడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారడం, పంట వృద్ధి మందగించడం జరుగుతోంది. ఫలితంగా దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది. మార్కెట్లో అధిక ధరలకు ఎరువులు కొనాల్సి రావడం వల్ల రైతులపై అప్పు భారం మరింత పెరుగుతోంది.

అంతేకాకుండా ఎరువులు నిర్దిష్ట దశలోనే వేయాల్సి ఉండటం వల్ల ఆలస్యం జరిగితే పంట నాణ్యత తగ్గిపోతుంది. ఈ సమస్యను తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరం. కేంద్ర ప్రభుత్వం అదనపు యూరియా రైళ్లు, ట్రక్కులు పంపించి రాష్ట్రానికి తక్షణ సరఫరా కల్పించాలి. పాక్స్ కేంద్రాలలో ఎరువు అందుబాటును డిజిటల్ పద్ధతిలో పర్యవేక్షించాలి, ఎవరికీ ఎంత ఇచ్చారో రియల్‌టైమ్ డేటాగా రైతులకు అందుబాటులో ఉంచాలి. మధ్యవర్తులు, డీలర్లు అక్రమంగా దాచిపెట్టిన యూరియాను స్వాధీనం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలి.

యూరియా కొరత సమస్యకు ఒక ప్రధాన పరిష్కారం, రైతులు దానిపై ఉన్న ఆధారాన్ని తగ్గించడం. పంటలకు అవసరమైన నత్రజని అందించడానికి యూరియా మాత్రమే కాదు, ఇతర పద్ధతులు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, నత్రజని స్థిరపరిచే జీవ ఎరువులు (బయోఫర్టిలైజర్లు) ఉపయోగించడం ద్వారా మట్టిలో సహజ నత్రజని స్థాయి పెరుగుతుంది. రైజోబియం, అజోస్పిరిల్లం, అజోటోబాక్టర్ వంటి సూక్ష్మజీవ ఎరువులు పంటలకు సురక్షితంగా, దీర్ఘకాలికంగా పోషకాలు అందిస్తాయి. ఇవి పంట దిగుబడిని తగ్గించకుండా, మట్టిసారాన్ని కూడా పెంచుతాయి.

డి ఏపి (డై-అమ్మోనియం ఫాస్ఫేట్) వంటి మిశ్రమ ఎరువులు, యూరియా లేకపోయినా, పంటకు అవసరమైన నత్రజని, ఫాస్ఫరస్ రెండింటినీ అందిస్తాయి. అలాగే పొటాష్ ఎరువులు పంటల వృద్ధి, గింజల నాణ్యత మెరుగుపరచడంలో సహాయపడతాయి. వీటిని సమతుల్యంగా వాడితే, యూరియా డిమాండ్ తగ్గుతుంది. దీని గురించి రైతులకు అవగాహన కల్పించడానికి వ్యవసాయ శాఖ తరఫున గ్రామ స్థాయి శిక్షణ శిబిరాలు, ఫీల్డ్ డెమో ప్రోగ్రాములు ఏర్పాటు చేయాలి.

సేంద్రియ వ్యవసాయం దీర్ఘకాలిక పరిష్కారాల్లో ఒకటి. గోమూత్రం, జీబూ అమృతం, వర్మీ కంపోస్ట్, పచ్చి ఎరువులు వంటి సహజ ఎరువులు మట్టిసారాన్ని మెరుగుపరచడంతో పాటు పంటలకి అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందిస్తాయి. పప్పుధాన్యాలు, గ్రీన్ మాన్యూర్ పంటలు (జనుము, సన్నప, ధీనప వంటి పంటలు) సాగు చేసి వాటిని నేలలో కలిపితే, మట్టిలో సహజ నత్రజని స్థాయి గణనీయంగా పెరుగుతుంది. దీని వల్ల తరువాతి పంటలకు యూరియా అవసరం తగ్గుతుంది.

ప్రభుత్వం దీర్ఘకాలికంగా అనుసరించాల్సిన వ్యూహాలలో ఒకటి, రాష్ట్రంలోనే యూరియా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం. ప్రస్తుతం భారత్‌లో ఎక్కువ యూరియా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రసాయన కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతుంది. తెలంగాణలో కూడా నూతన యూరియా ప్లాంట్లను ఏర్పాటు చేయడం లేదా ఉన్న ఎరువు ప్లాంట్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సరఫరా సమస్యను తగ్గించవచ్చు. కేంద్ర ప్రభుత్వం దీనికి పెట్టుబడులు పెట్టాలి. అదే సమయంలో ఎరువుల పంపిణీ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా మార్చాలి. ఆన్‌లైన్ స్టాక్ మానిటరింగ్, రైతు ఆధార్ లేదా పంటపాసు ఆధారంగా సరఫరా చేసే విధానం అమలు చేస్తే బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించవచ్చు. పాక్స్ కేంద్రాలు , రైతు సమాఖ్యలు, మ్యూచువల్ ఎయిడ్ కోఆపరేటివ్ సొసైటీలు సమన్వయంతో పని చేస్తే, ఎరువులు సమయానికి అందుతాయి.

రైతులకు పంటపరమైన సలహాలు ఇవ్వడానికి వ్యవసాయ విస్తరణాధికారులు ముందుండాలి. పంట రకాన్ని బట్టి ఎరువు అవసరాన్ని లెక్కించి, దాని ఆధారంగా మాత్రమే యూరియా వాడాలని సలహా ఇవ్వాలి. అనవసరంగా అధిక యూరియా వాడటం వల్ల మట్టిసారం క్షీణించడం, పంటలకు వ్యాధులు రావడం, నీటి కాలుష్యం పెరగడం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి సమతుల్య ఎరువు వినియోగం తప్పనిసరి. ఈ విధంగా యూరియాపై ఆధారాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాల ప్రభావం తక్కువవుతుంది. అంతేకాకుండా రైతులు పంటల ఉత్పత్తి ఖర్చు తగ్గించుకొని, లాభదాయకంగా సాగు చేయగలుగుతారు.

తెలంగాణలో ప్రస్తుత యూరియా కొరత సమస్య తాత్కాలికం అయినా, దీని ప్రభావం రైతులపై తీవ్రమైనదే. ఇది కేవలం సరఫరా లోపం లేదా కేటాయింపు ఆలస్యం మాత్రమే కాదు, యూరియాపై అధిక ఆధారం, సరఫరా వ్యవస్థలో పారదర్శకత లోపం, మధ్యవర్తుల దుర్వినియోగం, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం వంటి అనేక అంశాల సమ్మేళనంతో ఏర్పడిన సంక్షోభం. రైతులు పంటల సరైన దశలో ఎరువులు అందుకోకపోతే, దిగుబడులు తగ్గి, ఆర్థిక నష్టాలు పెరుగుతాయి.

ఈ పరిస్థితిని తక్షణం సరిచేయడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు రావాలి. అదనపు కేటాయింపులు, ప్రత్యేక రవాణా ఏర్పాట్లు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు, డిజిటల్ మానిటరింగ్ వంటి తక్షణ చర్యలు రైతుల ఆందోళనను తగ్గిస్తాయి. దీర్ఘకాలంలో మాత్రం యూరియాపై ఆధారాన్ని తగ్గించే విధానాలు, ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగ ప్రోత్సాహం, సేంద్రియ వ్యవసాయం విస్తరణ, రాష్ట్రంలోనే ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి వ్యూహాలు తప్పనిసరి.

రైతులకు అవగాహన కల్పించడం కూడా సమానంగా ముఖ్యమైంది. పంటకు అవసరమైనంత మాత్రమే యూరియా వాడడం, మిగతా పోషకాలను ఇతర ఎరువుల ద్వారా సమతుల్యంగా అందించడం ద్వారా పంటల ఆరోగ్యం, మట్టిసారం రెండూ కాపాడుకోవచ్చు. ప్రభుత్వం, రైతులు, వ్యవసాయ నిపుణులు కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను మూలంతో పరిష్కరించవచ్చు. సరఫరా స్థిరత్వం, వినియోగ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ అనే మూడు సూత్రాల మీద ఆధారపడి ముందుకు వెళ్లడం ద్వారా, భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయవచ్చు.

# మెడికోలు మేలుకోండి!

■ ఫెర్టిలిటీ సెంటర్ మాటున పసిపిల్లల అమ్మకాలంటూ ఆరోపణలు ■ వెలుగులోకి చూస్తున్న ఐవిఎఫ్ విషయంలో చేసిన తప్పులు ■ యువ మానవ వనరుల కొరతతో నెమ్మదిగా క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థలు ■ జననాలు తగ్గిపోతూ ఆందోళన చెందుతున్న పరిస్థితులు

పిల్లలు కి కొత్త జీవనానికి మరింత పారదర్శకంగా వ్యవహరించాలి



తేజస్వి
హైదరాబాద్

ఇటీవల తెలంగాణలో వెలుగులోకి వచ్చిన "నమ్రత సృష్టి ఫర్టిలిటీ సెంటర్" కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నమ్రత, వైద్య వృత్తిలో ఎన్నో సంవత్సరాలు శ్రమించి, ఫర్టిలిటీ రంగంలో సేవలందిస్తున్న ఒక డాక్టర్. కానీ, ఐవిఎఫ్ విషయంలో ఆమె చేసిన తప్పులు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. అయితే దీన్ని నేరంగా పరిగణించాలా ?లేక తప్పుగా చూడాలా అన్నదే ఆలోచించాల్సిన విషయం. దీనికి మన దేశం,అలాగే మన ప్రపంచంలో యువ జనాభా లేక, జననాలు తగ్గిపోతూ ఆందోళన చెందుతున్న పరిస్థితులను కూడా అర్థం చేసుకోవాలి.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి భవిష్యత్తు నిర్మించేది యువత. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక ప్రగతి, సామాజిక మార్పులు. ఈ మూడింటికీ ప్రధాన శక్తి యువత. వయసు మీదపడ్డ జనాభా పెరిగి, య-ువశక్తి తగ్గిపోతే దేశ ప్రగతికి పెద్ద అడ్డంకులు వస్తాయి. చైనా, జపాన్ వంటి దేశాలు ప్రస్తుతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. చైనాలో ఒకప్పుడు "ఒక కుటుంబం%-%ఒక బిడ్డ " విధానం అమలు చేయడం వల్ల జనన రేటు గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు అక్కడ పెద్దవారి సంఖ్య పెరిగి, పని చేసే వయసులోని జనాభా తక్కువవుతోంది. జపాన్లో పరిస్థితి ఇంకా క్లిష్టంబీ అక్కడ జనన రేటు చాలా తక్కువగా ఉండటంతో, పింఛన్లు చెల్లించేందుకు కూడా యువత లేకుండా పోతోంది. ఈ రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలు యువ మానవ వనరుల కొరతతో నెమ్మదిగా క్షీణిస్తున్నాయి.

ఇలాంటి సందర్భంలో భారతదేశానికి అధిక జనన రేటు అనేది ఒక ఆస్తి. ఇక్కడి విస్తారమైన యువశక్తి దేశాన్ని రాబోయే దశాబ్దాల్లో ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే సామర్థ్యం కలిగి ఉంది. కానీ ఈ శక్తిని నిలుపుకోవాలంటే, జనాభా సహజంగా పెరిగేలా చూడాలి. ఇందులో వంధ్యత్వ చికిత్స, సరోగసీ, వీర్యదానం,శిశు దత్తత వంటి పద్ధతులు కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇవి కేవలం వ్యక్తిగత అవసరాల కోసం కాదు, దేశానికి మానవ వనరులను అందించడానికి కూడా ఉపయోగపడతాయి.

ఇటీవల తెలంగాణలో వెలుగులోకి వచ్చిన "నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్" ఘటన ఈ కోణంలో చూడదగ్గది. డాక్టర్ నమ్రతపై ప్రస్తుతం అనేక ఆరోపణలు ఉన్నాయి బీ ఆమె బిడ్డలను కావాలి అని వచ్చిన వారికి వారి ద్వారా పుట్టిన పిల్లలను కూడా వేరే పిల్లలను ఇవ్వడమే ఈ మొత్తం కేసులో అసలు నేరం. ఈ అంశం సామాజిక, చట్టపరమైన, నైతిక కోణాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. చాలామంది ఆమెను మోసగాళ్ల జాబితాలో చేర్చి విమర్శిస్తున్నారు. కానీ ఆమె వైద్యురాలిగా ఎన్నో సంవత్సరాలు చదివి, శిక్షణ పొంది, అనుభవం సొంతం చేసుకున్నది అన్నది నిజం.

ఈ సందర్భంలో ఒక వేరే కోణం నుండి ఆలోచిస్తే బీఆమె తప్పు పద్ధతిలో కాకుండా, నిజాయితీగా, పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ పిల్లలు కి కొత్త జీవనానికి అవకాశం ఉండేది. నేటి సమాజం దత్తత పట్ల చాలా ఓపెన్గా ఉంది. తల్లిదండ్రులు కాని వారు కూడా ప్రేమతో పిల్లలను పెంచుతున్నారు. చట్టబద్ధమైన ఒప్పందాల ద్వారా, దాతలు మరియు గ్రహీతలు మధ్య పూర్తి అవగాహన కల్పించడం ద్వారా సమస్యలు నివారించవచ్చు.

నమ్రత ఘటనలో తప్పు పద్ధతులు అనుసరించకుండా, సమాజం ఈ అంశాన్ని పాజిటివ్గా స్వీకరించేలా ఆమె కృషి చేసి ఉంటే, ఇది ఒక మంచి ఉదాహరణగా నిలిచేది. మన సమాజం ఇప్పుడు మరింత ఓపెన్ కల్చర్ వైపు దారితీస్తోంది. దత్తత, సరోగసీ, డోనేషన్ వంటి విషయాలపై పాత మానసిక అడ్డంకులు తగ్గుతున్నాయి. ఇక్కడే నమ్రత కేసును కొత్త కోణంలో చూడవచ్చు ఆరోపణల ప్రకారం, ఆమె నిజం దాచడం తప్పు అయినప్పటికీ, ఆ పిల్లలు పుడటానికి సహాయపడటమే చివరి ఫలితమైతే, అది మన సమాజానికి ఒక రకమైన లాభం కూడా కావచ్చు.ఒక వైద్యురాలు, ఏళ్ల తరబడి చదువుకొని, ఫర్టిలిటీ రంగంలోకి రావడం చిన్న విషయం కాదు. ఈ కేసు మనకు ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది బీ డాక్టర్ నైతికత మరియు జనాభా అవసరం మధ్య సరిహద్దు ఎక్కడ? బదులుగా, ఆమె తల్లిదండ్రులను ఒప్పించి, సరైన లీగల్ అగ్రిమెంట్తో ఈ ప్రక్రియను నడిపి ఉంటే, ఈ కేసు మోసం కాదని చెప్పవచ్చు.ఇది కేవలం నమ్రత కథ మాత్రమే కాదు బీ ఇది ఫర్టిలిటీ రంగం, జనాభా భవిష్యత్తు మరియు ఓపెన్ కల్చర్లో వైద్య నైతికత గురించి మనం ఆలోచించాల్సిన సమయం కూడా.

భిక్షాటన చేసే వ్యక్తులు సైతం స్పెర్మ్ డోనేట్ చేస్తున్న ఈ కాలంలో, వైద్యులు దీన్ని మరింత సురక్షితంగా, పారదర్శకంగా, చట్టపరమైన మార్గంలో చేయడం నేర్చుకోవాలి.

చైనా, జపాన్ల వంటి దేశాల్లో యువత శాతం తగ్గిపోతూ, వృద్ధుల శాతం వేగంగా పెరుగుతోంది. దీనివల్ల ఆ దేశాలు తీవ్రమైన జనాభా సంక్షోభం ఎదుర్కొంటున్నాయి. కొత్త జననాలు తగ్గిపోవడం వలన భవిష్యత్తులో పని చేసే జనశక్తి కరువై,

ఆర్థిక అభివృద్ధి నెమ్మదించిపోతుందనే భయం వారికి ఉంది. ఈ నేపథ్యంలోని భారతదేశం గురించి ఆలోచిస్తేబీమనం ఇంకా యువ జనాభాలో బలంగా ఉన్నాం. కానీ, పుట్టుకల రేటు క్రమంగా తగ్గిపోతోంది. భవిష్యత్తులో మనం కూడా అదే పరిస్థితి ఎదుర్కోకూడదంటే, కొత్త పుట్టుకలు పెరగడానికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

జపాన్ ప్రపంచంలోనే అత్యధిక వృద్ధాప్య జనాభా కలిగిన దేశం. జనన నమోదు చాలా తక్కువగా ఉన్నందున, ప్రభుత్వం పలు విధానాలు ప్రారంభించింది. ఉచిత లేదా తక్కువ ధరలో శిశు సంరక్షణ కేంద్రాలు, అమ్మలకు ఉద్యోగ సమయాల్లో రాయితీలు, పిల్లల చదువుకు సబ్సిడీలు, కుటుంబాలకు ఆర్థిక సాయం వంటి పథకాలు ఉన్నాయి. అలాగే, పనిచేసే



ఇప్పుడు ప్రపంచంలో వీర్యదానం, గర్భదానం వంటి విషయాలు సాధారణమయ్యాయి. కొంతమంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు కూడా దీన్ని ఉపాధిగా ఎంచుకుంటున్నారు. దేశంలోని పేదవారు, భిక్షాటన చేసే వారు కూడా సేకరణ కేంద్రాలకు దాతలుగా వెళ్తున్నారు. ఈ దానం వల్ల వారికి డబ్బు వస్తుంది, మరొకరి జీవితంలో సంతానం అనే ఆశ నెరవేరుతుంది. విదేశాలలో, ముఖ్యంగా చైనా, జపాన్ వంటి దేశాలలో వీర్యదాతలపై డిమాండ్ ఎక్కువ. అక్కడి కొరతను తీర్చడానికే కాదు, మానవ వనరులను నిలుపుకోవడానికీ ఇది అవసరం.

మహిళలకు పని వాతావరణాన్ని స్నేహపూర్వకంగా మార్చడానికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

జనాభా పెంపుకు ప్రభుత్వం ప్రత్యేకంగా "ప్రోత్సాహక పథకాలు" ప్రారంభించింది. పిల్లల సంరక్షణ, విద్య, ఆరోగ్య సేవల్లో రాయితీలు, కుటుంబాలకు నేరుగా నగదు అందజేయడం, పన్ను మినహాయింపులు వంటి వివిధ సౌకర్యాలు ఇస్తోంది. మహిళల ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటోంది.సింగపూర్ ప్రభుత్వం కుటుంబాలకు పుట్టుక బోనసులు, పిల్లల జ

న్మతో పాటు పెంపకం వరకు వివిధ రాయితీలను అందజేస్తోంది. విద్యార్థులకు అందించే రాయితీలు, సౌకర్యాలు, కుటుంబ నిర్మాణానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది.ఫ్రాన్స్లో జనన నమోదు సంతృప్తికరమైన స్థాయిలో ఉంది. ఇది మహిళలకు పని-జీవిత సమతుల్యత కల్పించడం, శిశు సంరక్షణ, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం పెద్ద మద్దతు ఇచ్చిన ఫలితం. తల్లిదండ్రులకు అనేక రకాల సెలవులు, ఆర్థిక సహాయం, పిల్లలకి మంచి విద్యా అవకాశాలు అందజేస్తోంది.

వైద్యులు కేవలం సాంకేతిక జ్ఞానం మాత్రమే కాక, చట్టపరమైన అవగాహన, నైతికత, మరియు సమాజ ఆమోదాన్ని పొందే విధానాలను పాటించాలి. ఎందుకంటే ఫెర్టిలిటీ ట్రీట్మెంట్స్ లాంటి సున్నితమైన రంగాల్లో, చిన్న తప్పిదం కూడా పెద్ద వివాదాలకు దారితీస్తుంది. దీంతో పాటు, భవిష్యత్తులో భారతదేశం కూడా చైనా, జపాన్ల మాదిరిగా జననాల కొరత ఎదుర్కోకూడదంటే, ఇలాంటి ఫెర్టిలిటీ రంగం మరింత ప్రోత్సహించబడాలి. ఈ రంగంలో పనిచేసే వైద్యులు, చట్టబద్ధంగా, పారదర్శకంగా, మరియు సమాజ మన్నన పొందే విధంగా ప్రాజెక్టులు అమలు చేస్తేబీ దేశానికి అవసరమైన యువ శక్తిని భద్రపరచడంలో గొప్ప సహకారం అందించగలరు.

ఫెర్టిలిటీ రంగంలో పనిచేస్తున్న ఐవిఎఫ్ వైద్యులు, సాంకేతిక నిపుణులు, క్లినిక్ నిర్వాహకులు తమ కృషిని పలు దిశలలో సమగ్రంగా అభివృద్ధి చేయాలి. జనాభా పెరుగుదల, ప్రజారోగ్యం, సామాజిక బాధ్యతల దృష్ట్యా ఈ రంగం ప్రత్యేకమైన బాధ్యతను తీసుకుని పని చేయాల్సిన అవసరం ఉంది.

మొదటగా, ఐవిఎఫ్ ప్రక్రియలో నైతికత (ఎథిక్స్) మరియు చట్టపరమైన ప్రమాణాలు పాటించడం అత్యంత ముఖ్యం. ప్రతి రోగికి తగిన సమగ్ర సమాచారం, చికిత్స పద్ధతులు స్పష్టంగా వివరించి, వారి ఆమోదం లేకుండా ఏ విధమైన మార్పులు చేయకూడదు. డోనర్ల వివరాలు గోప్యంగా, చట్టబద్ధంగా నిర్వహించి, తప్పు సమాచారం ఇవ్వకుండా పారదర్శకత కల్పించాలి. ఈ విధంగా నమ్మకాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరం.రెండవది, వైద్యులు సమాజంలో ఫెర్టిలిటీ చికిత్సలకు ఉన్న పాత మతాభిమానాలు, అపోహలను అధిగమించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలకు చట్టబద్ధమైన దత్తత, వీర్యదానం, సరోగసీ వంటి పద్ధతుల ప్రయోజనాలను వివరించి, సమాజం సానుకూలంగా స్వీకరించేలా మార్పు తీసుకురావాలి.

మూడవది, ప్రతి కేసును వ్యక్తిగతంగా, దంపతుల ఆవశ్యకతలకు తగ్గట్టుగా క్షేత్రజ్ఞానం మరియు అనుభవం ఆధారంగా చూసి, అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలి. ఇది మాత్రమే కాదు, రోగుల మానసిక, సామాజిక స్థితిని కూడా పరిగణలోకి తీసుకుని, మానసిక సలహాలు, సహాయం అందించడం కూడా వైద్యుల బాధ్యత.నాలుగవది, ఐవిఎఫ్ కేంద్రాలు పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి, శాస్త్రీయ పరిశోధనలు, టెక్నాలజీ అప్డేట్లను అనుసరించి తమ సేవలను మెరుగుపర్చుకోవాలి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు ఇతర అధికారులతో సమన్వయం చేసి, అనుమతులు, రిజిస్ట్రేషన్లు సక్రమంగా నిర్వహించాలి.

ఈ విధంగా ఐవిఎఫ్ వైద్యులు, ఫెర్టిలిటీ రంగంలోని నిపుణులు సమగ్ర బాధ్యతతో, నైతికతతో, సమాజ ఆమోదంతో పని చేస్తే, దేశంలో జనాభా పెరుగుదలకు కీలక భాగస్వాములుగా నిలవగలరు. ఇలాంటి వృత్తిపరమైన మార్గదర్శకాలు పాటించడం ద్వారా, ఫెర్టిలిటీ చికిత్సలు మరింత సురక్షితమైనవి, ప్రజలకు అంచనా దోషాలు తక్కువగానే ఉండేలా చేయవచ్చు.

ఇది ఒక వైద్య రంగం మాత్రమే కాక, సమాజం అభివృద్ధికి అవసరమైన ఒక పెద్ద సేవగా భావించాలి. అందుకే ఐవిఎఫ్ వైద్యులు వారి ఫ్రేమ్వర్క్ను ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని మరింత పరిపూర్ణంగా, నైతిక దృక్కోణంతో రూపొందించుకోవాలి.అలాగే నమ్రత కేసు నుండి పాఠం కూడా నేర్చుకుని ఈ దిశలో ముందుకు సాగాలి.

# అంతరిక్ష కలలకు పునాది - హిమాలయాల అంచున 'హోప్'

■ పరిశోధనలో భారత్ విజయవంతమైన ప్రయాణం ■ ఇప్పటికే , ప్రపంచ అంతరిక్ష రంగంలో ముఖ్యమైన శక్తి ■ అంగారక గ్రహంపైకి రాకెట్లను విజయవంతంగా పంపిన ఇస్రో ■ భవిష్యత్ అంతరిక్ష లక్ష్యాలకు బలమైన పునాదిని వేస్తున్న భారతావని ■ పరిశోధనలపై ఒక పూర్తిస్థాయి, సమగ్రమైన కొనసాగింపు 'హోప్'

డి జె మోహన్ రావు
8247045230

అంతరిక్ష పరిశోధనలో భారతదేశం తన విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. చంద్రుడిపైకి, అంగారక గ్రహంపైకి రాకెట్లను విజయవంతంగా పంపిన ఇస్రో, ప్రపంచ అంతరిక్ష రంగంలో ఒక ముఖ్యమైన శక్తిగా ఎదిగింది. ఇప్పుడు ఇస్రో తన తదుపరి పెద్ద లక్ష్యమైన మానవసహిత అంతరిక్ష యానంపై దృష్టి పెట్టింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ఇస్రో లడఖ్లోని త్సోకర్ లోయలో 'హిమాలయన్ ఔట్పోస్ట్ ఫర్ ప్లానెటరీ ఎక్స్ప్లోరేషన్' (హోప్) అనే అత్యాధునిక అనలాగ్ మిషన్ను మొదలుపెట్టింది.

అనలాగ్ స్పేస్ మిషన్ అంటే, ఇతర గ్రహాలపై లేదా అంతరిక్షంలో ఉండే పరిస్థితులను భూమిపైనే కృత్రిమంగా సృష్టించి అధ్యయనం చేయడం. ఇది శాస్త్రవేత్తలకు, అంతరిక్ష సంస్థలకు ఒక నియంత్రిత వాతావరణంలో మానవ, రోబోటిక్ అంతరిక్ష అన్వేషణకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడానికి, ప్రయోగాలు చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తుంది.

హోప్ మిషన్ కేవలం ఒక సాధారణ ప్రయోగం కాదు: ఇది భవిష్యత్తులో మన వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపడానికి చేసే ఒక సమగ్ర రిహార్సల్. భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు అవసరమైన శిక్షణ, పరిశోధనలను ఇది అందిస్తుంది. ఈ మిషన్ను జూలై 31, 2025న ఇస్రో చైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శి డాక్టర్ వి. నారాయణన్ ప్రారంభించారు. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా, భారతీయ పరిశ్రమల నుండి ఎక్కువ భాగస్వామ్యం కోసం అంతరిక్ష రంగాన్ని తెరిచామని కూడా ఆయన పేర్కొన్నారు. ఇస్రో చైర్మన్ చెప్పినట్లుగా, ఈ మిషన్ భారతదేశ భవిష్యత్ అంతరిక్ష లక్ష్యాలకు బలమైన పునాదిని వేస్తోంది.

**ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో 'హోప్' ప్రాజెక్ట్:**

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కేవలం ఇస్రో సొంతం కాదు. ఇది బెంగళూరుకు చెందిన ప్రైవేట్ సంస్థ 'ప్రోటోప్లానెట్' సహకారంతో ఏర్పాటు చేయబడింది. ఇస్రోలోని హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ ఈ ప్రాజెక్టు అవసరమైన మార్గదర్శకత్వం, ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. ప్రభుత్వ-ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం భారత అంతరిక్ష పరిశోధనలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇస్రో, యువ స్టార్టప్ల నైపుణ్యంతో పరిశోధనలను మరింత వేగవంతం చేస్తోంది. ఈ మిషన్ గగన్యాన్ మిషన్తో పాటు, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయులను పంపాలనే ఇస్రో లక్ష్యానికి ఒక కీలకమైన మెట్టు. అంతరిక్షంలోకి వెళ్లే ముందు మానవ శరీరం అంతరిక్ష పరిస్థితులకు ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గతంలో ఇస్రో 'లడఖ్ హ్యూమన్ అనలాగ్ మిషన్', 'అనుగామి' వంటి చిన్న స్థాయి అధ్యయనాలు నిర్వహించినప్పటికీ, 'హోప్' షన్ వాటికి ఒక పూర్తిస్థాయి, సమగ్రమైన కొనసాగింపు.

**త్సోకర్ లోయ – అంతరిక్షానికి ఆదర్శవంతమైన వాతావరణం:**

లడఖ్లోని త్సోకర్ లోయ ఈ ప్రయోగానికి ఒక సరైన ప్రదేశం. ఇక్కడ ఉ




న్న వాతావరణం అంగారక గ్రహంపై ఉండే పరిస్థితులకు చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతాన్ని జాగ్రత్తగా ఎంచుకోవడానికి గల కారణాలను ఇస్రో శాస్త్రవేత్తలు వివరించారు. సముద్ర మట్టానికి 4,530 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ప్రదేశంలో అధిక అతి నీలలోహిత కిరణాలు, తక్కువ గాలి పీడనం, విపరీతమైన చలి, ఉప్పు నేలలు ఉంటాయి. ఇవన్నీ అంతరిక్షంలో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేయడానికి సహాయపడతాయి. ఇక్కడి వాతావరణ పీడనం సముద్ర మట్టంతో పోలిస్తే కేవలం 60% మాత్రమే ఉంటుంది. ఇది అంతరిక్షంలో ఉండే పరిస్థితులను అనుకరించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాకుండా, ఇక్కడ పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో తీవ్రమైన మార్పులు ఉంటాయి. పగటిపూట ఉష్ణోగ్రత 25 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటే, రాత్రిపూట మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోతుంది. ఈ పరిస్థితులు చంద్రుడి ఉపరితలంపై ఉండే పరిస్థితులను పోలి ఉంటాయి. ఈ వాతావరణంలో వ్యోమగాముల కోసం నిర్మించిన నివాస గదులు, వాటిలో ఉపయోగించే పరికరాలు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. త్సోకర్ లోయలోని ఉప్పు నేలలు అంగారక గ్రహంపై ఉండే ఉపరితలం నిర్మాణాన్ని పోలి ఉంటాయి. ఇది భవిష్యత్ అంగారక మిషన్లకు అవసరమైన రోవర్లు, సాంకేతిక పరికరాలను పరీక్షించడానికి ఉపయోగపడుతుంది.

**మిషన్ లక్ష్యాలు– లోతైన పరిశోధనలు:**

'హోప్' మిషన్లో భాగంగా, ఒక చిన్న బృందం 10 నుంచి 15 రోజుల పాటు ఒక ప్రత్యేకమైన నివాస గదిలో పూర్తి ఏకాంతంలో ఉంటుంది. ఈ నివాస గదిలో రెండు భాగాలు ఉంటాయి. ఒకటి 8 మీటర్ల వెడల్పు ఉన్న ప్రధాన నివాస గది, మరొకటి 5 మీటర్ల వెడల్పు ఉన్న సహాయక గది. ఈ గదులు వ్యోమగాములకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తాయి. ఈ సమయంలో, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఐఐటీలు, ఇన్స్టిట్యూట్ ఫర్ ఏరోస్పేస్ మెడిసిన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల పరిశోధకులు వ్యోమగాముల శారీరక, మానసిక మార్పులను నిశితంగా పరిశీలిస్తారు. దీనిలో భాగంగా, ఎపిజెనెటిక్స్ (జన్యువులలో మార్పులు), మైక్రోబయల్ అనాలిసిస్ (సూక్ష్మజీవుల విశ్లేషణ), ఆస్ట్రోబయాలజీ (అంగారక గ్రహంపై జీవం ఉనికి పరిశోధన) వంటి అంశాలపై లోతైన పరిశోధనలు నిర్వహిస్తారు.

**పరిశోధనా ఫలితాల ఉపయోగాలు:**

ఈ సమాచారం భవిష్యత్తులో వ్యోమగాముల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన నియమాలను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ అధ్యయనం ద్వారా సేకరించిన డేటా, భవిష్యత్ అంతరిక్ష ప్రయాణాలలో వ్యోమగాముల ఆహారపు అలవాట్లు, వ్యాయామ ప్రణాళికలు, మానసిక ఆరోగ్య చికిత్సలను రూపొందించడానికి కూడా సహాయపడుతుంది.

**భవిష్యత్ లక్ష్యాలకు 'హోప్' పాత్ర:**

'హోప్' మిషన్ ద్వారా సేకరించిన విలువైన సమాచారం భారత భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలకు బలమైన పునాదిగా నిలుస్తుంది. ఇది గగన్యాన్ మిషన్ విజయానికి, వ్యోమగాముల భద్రతకు అవసరమైన ఆరోగ్య, మానసిక సమాచారాన్ని అందిస్తుంది. అంతేకాకుండా 2035 నాటికి నిర్మించాలనుకుంటున్న భారతీయ అంతరిక్ష కేంద్రం కోసం నివాస గది నమూనాలు, లైఫ్-సపోర్ట్ ప్రోటోకాల్స్ వంటివి ఇక్కడ పరీక్షించబడతాయి. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై మనిషిని పంపాలన్న మన కలలకు 'హోప్' ఒక ముందడుగు. ఇక్కడ జరిగే నమూనాల సేకరణ, రోవర్ల ప్రయోగం వంటి అనుకరణలు చంద్రుడిపై భవిష్యత్ యాత్రలకు ఒక పటిష్టమైన పునాదిని వేస్తాయి. ఈ మిషన్ భారతదేశపు అంతరిక్ష పరిశోధనలు కేవలం ఉపగ్రహ ప్రయోగాలకు మాత్రమే పరిమితం కాకుండా, మానవ అంతరిక్ష యాత్రల వైపు దూసుకెళ్తున్నాయని చాటి చెబుతోంది.

**సవాళ్లు– పరిష్కారాలు:**

ఈ ప్రాజెక్ట్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. అధిక ఎత్తులో ఆక్సిజన్ కొరత కారణంగా వ్యోమగాములకు అనారోగ్య సమస్యలు రావచ్చు. ఒంటరితనం, పరిమిత వనరులు వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. అలాగే, తీవ్రమైన చలిలో పరికరాలు పనిచేయకపోవడం ఒక పెద్ద సమస్య. ఈ సవాళ్లను అధిగమించడానికి, వ్యోమగాముల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తారు. మానసిక ఆరోగ్య నిపుణుల సహాయంతో, వ్యోమగాములకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. భవిష్యత్తులో ఈ మిషన్ల వ్యవధిని పెంచి, మరిన్ని కఠినమైన ప్రయోగాలను నిర్వహించాలని ఇస్రో ప్రణాళికలు వేస్తోంది.

చిన్న అడుగుతో మొదలైన 'హోప్' మిషన్, ఆత్మనిర్భర్ భారత్కు, అంతరిక్ష రంగంలో మన దేశం శక్తిగా ఎదగడానికి గొప్ప నిదర్శనం. హిమాలయాల అంచున మొదలైన ఈ ప్రయాణం, భవిష్యత్తులో విశ్వాంతరాలను చేరుకోవడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుంది.

# బిజినెస్

## హైదరాబాద్‌లో 800 బెడ్ ఆసుపత్రి భాగస్వామ్యం

హైదరాబాద్ నిజాంపేట్‌లో 800 బెడ్‌లతో కూడిన ఆధునిక బహుళవిశిష్ట ఆసుపత్రి నిర్మాణానికి ఎస్ఎల్‌జి హాస్పిటల్స్ మరియు అజింక్య డి వై పటిల్ హెల్త్‌కేర్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరింది. ఈ ఆసుపత్రి దశలవారీగా ప్రారంభం అవుతూ, ప్రతి దశ పూర్తయ్యే కొద్దీ ప్రజలకు నూతన, ఆధునిక వైద్య సేవలను అందజేయనున్నది. ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు తమ అనుభవాలు, నైపుణ్యాలను కలిపి ఉత్తమమైన, వ్యయపరంగా అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణను కల్పించడానికి కృషి చేస్తాయి. ఈ ఆసుపత్రి ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు, గుండె సంబంధిత చికిత్సలు, కాన్సర్ చికిత్స, ముఖ్యంగా రేడియేషన్ ఒంకాలజీ వంటి విభాగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టబోతోంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు సమగ్రమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించే లక్ష్యంతో, పూర్తి బిల్లింగ్ పారదర్శకతతో కూడిన, ఖర్చులు తక్కువగానే ఉండే ప్యాకేజీలను అందించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు యుకె ఆధారిత ఆప్టిమస్ ఇన్వెస్ట్మెంట్స్ సలహాదారులుగా వ్యవహరిస్తోంది. ఎస్ఎల్‌జి హాస్పిటల్స్ చైర్మన్ శ్రీ దండు శివరామరాజు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా ప్రజలకు ప్రాప్యత కలిగే, ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించే స్వప్నాన్ని నెరవేర్చేందుకు ఇది పెద్ద అడుగు అని గుర్తుచేశారు. అలాగే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ దివిఎస్ సోమరాజు, తమ మిషన్ వైద్యం అందుబాటులో ఉండేందుకు, ఖర్చులు తగ్గించి, సమగ్ర సేవలను అందించే దిశగా ఈ భాగస్వామ్యం కీలకమని తెలిపారు. అజింక్య డి వై పటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజింక్య పటిల్ ఈ భాగస్వామ్యం ద్వారా వైద్య రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని, సమగ్ర వైద్యం అందించడంలో భాగస్వామ్యం ద్వారా ప్రభావాన్ని పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఆప్టిమస్ ఇన్వెస్ట్మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్లు అభయ్ అహుజా, హర్ష్ అథోలియా ఈ ప్రాజెక్ట్‌లో స్థిరమైన నాణ్యత మరియు వ్యయ నిర్వహణపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇంద్రజిత్ చక్రబర్తి, సమకాలీన, సున్నితమైన వైద్య సేవలను అందించే ఆసుపత్రిగా ఈ ప్రాజెక్ట్ నిలవనుందని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్ మరియు పక్కనే ఉన్న రాష్ట్రాలలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు అందించి, వైద్య సేవల పరంగా ఒక కొత్త మైలురాయి సాధించనున్నారు. నూతన చికిత్సా విధానాలు ప్రవేశపెట్టబోతున్నాయి. రోగులకు సౌకర్యవంతమైన వసతులు, పూర్తి మెడికల్ సహాయం అందించేందుకు ప్రత్యేకంగా కట్టుబడతారు.

## ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్‌లో అగ్రగామిగా షాట్

స్పెషాలిటీ గ్లాస్‌లో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న షాట్ గుజరాత్ రాష్ట్రం జంబుసర్‌లో తన ప్రస్తుత అత్యాధునిక తయారీ సామర్థ్యాలకు సిరంజి, క్యాట్రిడ్జ్ ట్యూబింగ్‌ను జోడించామని వెల్లడించింది. ఇది ఇండియన్ గ్లాస్ ప్రాథమిక ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ విభాగంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా'చొరవకు షాట్) నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

"భారతదేశంలో ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ సామర్థ్యాలకు మద్దతు ఇచ్చే మా ప్రయాణంలో ఈ వ్యూహాత్మక విస్తరణ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది" అని షాట్ గ్లాస్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ %ఒ%మార్కెటింగ్ సందీప్ ప్రభుపేర్కొన్నారు. "భారతదేశంలో స్థానికంగా హై-ప్రెసిషన్ సిరంజి, క్యాట్రిడ్జ్ గ్లాస్ ట్యూబింగ్‌లను తయారు చేస్తున్న మొట్టమొదటి సంస్థగా, మేము మా కార్యాచరణ సామర్థ్యాలను పెంచుకోవడమే కాకుండా భారతదేశం ఆరోగ్య సంరక్షణ స్వయం సమృద్ధిని కూడా బలోపేతం చేస్తున్నాము. ఈ పెట్టుబడి 'మేక్ ఇన్ ఇండియా' నినాదానికి అనుగుణంగా ఉంది. దేశంలో ఎక్సలెన్స్, ఆర్థిక వృద్ధిని ముందుకు తోడ్కొనివెళ్లేందుకు మా నిరంతర నిబద్ధతను ప్రదర్శిస్తుంది" అని వివరించారు.

### జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ 'ఈవీ సాహి హై' ప్రచారం

కస్టమర్ నేతృత్వంలో (రియల్ పీపుల్, రియల్ ఎక్స్‌పీరియన్స్): ఈ దశలో డిజిటల్‌గా మరియు టెలివిజన్‌లో ప్రచారం చేయబడిన 10 చిత్రాల శ్రేణి ఉంటుంది 'ఫుక్రే' చిత్రంలో వారి పాత్రలకు ప్రసిద్ధి చెందిన వరుణ్ శర్మ మరియు పుల్కిత్ సామ్రాట్ ఈ ప్రచారం కోసం ఎంపికయ్యారు జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా అధికారికంగా తన విలక్షణమైన ఈవీ అవగాహన ప్రచారమైన 'ఈవీ సాహి హై'ని ప్రారంభించింది, ఇది అపోహలను తొలగించడానికి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ గురించి విశ్వాసాన్ని కలిగించడానికి రూపొందించబడింది. ఈ ప్రచారం రెండు భాగాలుగా నిర్మించబడింది. మొదటిది 'వినియోగదారుల నేతృత్వంలో', ఇది డిజిటల్‌గా మరియు టెలివిజన్‌లో ప్రచారం చేయబడే 10 చిత్రాల శ్రేణిని కలిగి ఉంటుంది. ఈ చిత్రాలు నిజమైన కస్టమర్లు తమ నిజమైన ఈవీ అనుభవాలను వివరిస్తూ మరియు ఈవీ లకు మారాలనే వారి నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రదర్శిస్తారు. ప్రతి టెస్టిమోనియల్ 'ఈవీ సహీ హై' అనే శక్తివంతమైన సందేశంతో ముగుస్తుంది.

### ఉత్సవ కాలంలో సైబర్ మోసాలపై అవగాహన

ఉత్సవ కాలంలో ఆన్‌లైన్ షాపింగ్ అమ్మకాలు వృద్ధి జరిగే సమయంలో, మోసగాళ్లు ఈ జాగ్రత్తలేమిని అవకాశంగా మలుచుకుంటున్నారు. నకిలీ డెలివరీ లింకులు పంపడం, సరఫరాదారుల పేరుతో తప్పుడు బ్యాంక్ వివరాల మార్పులు కోరడం, ఫేక్ డెలివరీ మెసేజ్‌లు పంపడం ద్వారా వ్యక్తులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తారు. పండుగ శుభాకాంక్షల రూపంలో నకిలీ క్యూఆర్ కోడ్‌లు, ఓటీపీ అభ్యర్థనలు పంపడం ద్వారా డేటా దొంగతనం చేస్తున్నారు.

ఈ మోసాలను నివారించేందుకు "ఒకే, ఆలోచించు, చర్య తీసుకో" అన్న నినాదాన్ని అనుసరించాలి. డబ్బు ఖాతాలో చేసిన తరువాతే నగదు పంపాలి. బ్యాంక్ వివరాల మార్పును ధృవీకరించాలి. ఉద్యోగులకు అనుమానాస్పద లింకులు, క్యూఆర్ కోడ్లు గుర్తించే శిక్షణ ఇవ్వాలి. ద్వంద్వ ధృవీకరణ పద్ధతిని పాటించాలి. అనుమానాస్పద చర్యలను నివేదించేందుకు ఒక సరళమైన విధానాన్ని అమలు చేయాలి. ఈ చర్యలు వ్యాపార ఆదాయం, కస్టమర్ విశ్వాసం, సంస్థ గౌరవాన్ని కాపాడుతాయి.

### స్వాతంత్ర్య దినోత్సవం పై క్రోమా భారీ ఆఫర్



టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం ఉత్తమ ఆకర్షణీయమైన డీల్స్‌ను ప్రకటించింది. ఆగస్టు 17 వరకు కొనసాగనున్న ఈ సేల్‌లో టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మెషీన్లు, ల్యాప్‌టాప్‌లు వంటి అనేక ఎలక్ట్రానిక్ వస్తువులపై 50% వరకు తగ్గింపు ఉన్నాయి. వినియోగదారులు తమ పాత పరికరాలను మార్పిడి చేసుకొని, నూతన టెక్నాలజీకి తక్కువ ధరల్లో అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఇది మంచి అవకాశం. ఈ ఆఫర్‌లో భాగంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక తగ్గింపులు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్ రూ.12,500 వరకు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు మరియు 24 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ లభ్యం. యాపిల్ ఉత్పత్తులపై కూడా భారీ తగ్గింపులు ఉన్నాయి – ఐఫోన్, మ్యాక్‌బుక్, ఐప్యాడ్, వాచ్, ఎయిర్‌పాడ్స్ లాంటి పరికరాలు తగ్గింపు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న 560కి పైగా స్టోర్లలో ఈ ఆఫర్లు లభ్యమవుతున్నాయి, దీని ద్వారా వినియోగదారులకు సౌకర్యవంతమైన మరియు సరళమైన షాపింగ్ అనుభవం లభిస్తోంది.

### ఆరు విభాగాల్లో హెచ్‌సీఎల్‌టెక్‌కు గౌరవనీయ గుర్తింపు



గ్లోబల్ టెక్నాలజీ రంగంలో ప్రముఖంగా నిలిచిన హెచ్‌సీఎల్‌టెక్, ఐటీ సేవల విభాగాల్లో గార్ట్నర్ "వాయిస్ ఆఫ్ కస్టమర్" నివేదికల్లో ఆరు విభాగాల్లో "కస్టమర్స్ చాయిస్" గుర్తింపు పొందిన ఏకైక సంస్థగా గుర్తింపు పొందింది. ఈ విభాగాల్లో పబ్లిక్ క్లౌడ్ ఐటీ సేవలు, డేటా సెంటర్ అవుట్‌సోర్సింగ్, కస్టమ్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, డిజిటల్ వర్క్‌ప్లేస్ సేవలు, నెట్‌వర్క్ నిర్వహణ, క్లౌడ్ ఈఆర్‌పి సేవలు ఉన్నాయి. ఈ విజయంతో సంస్థ నూతన ఆవిష్కరణలు, సేవా నాణ్యత మరియు కస్టమర్ సంతృప్తిని ప్రతిబింబిస్తుంది. ఇది 'హెచ్‌సీఎల్‌టెక్' యొక్క సమగ్ర సేవల శ్రేణి, నిపుణుల బృందం మరియు అధునాతన సాంకేతికతల సమన్వయంతో సాధ్యమైంది. గ్లోబల్ సంస్థలకు డిజిటల్ పరిష్కారాలను అందించడంలో తమ దృష్టిని ఈ గుర్తింపు బలపరుస్తుందని సంస్థ నాయకులు తెలిపారు. కస్టమర్ల అభిప్రాయాలను ఆధారంగా తీసుకొని రూపొందించిన ఈ నివేదికలు, వ్యాపార నిష్పత్తులను మెరుగుపరచడానికి కీలకంగా పనిచేస్తాయని గార్ట్నర్ పేర్కొంది. ఏఐ వంటి సాంకేతికతలతో డిజిటల్ మార్పులను వేగవంతం చేయడమే లక్ష్యంగా హెచ్‌సీఎల్‌టెక్ ముందుకు సాగుతోంది.

### ఉఫ్లెక్స్‌కు భారతదేశంలో టాప్ ఎంప్లాయర్ గౌరవం

భారతదేశంలో అతిపెద్ద మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ సంస్థ అయిన ఉఫ్లెక్స్ లిమిటెడ్, టాప్ ఎంప్లాయర్స్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 2025 భారత టాప్ ఎంప్లాయర్గా గుర్తింపు పొందింది. ఇది ఉద్యోగులను కేంద్రంగా ఉంచిన సంస్కృతిని ప్రతిబింబించడమే కాక, ప్రజ్ఞా ప్రణాళిక, నైపుణ్య అభివృద్ధి, సమాన అవకాశాలు, ఆరోగ్యం వంటి విభాగాల్లో ఉత్తమ నిబంధనలను అనుసరించినందుకుగాను లభించిన గౌరవం. సంస్థ హెచ్.ఆర్. విధానాల సమగ్ర సమీక్షలో ఈ గుర్తింపు వచ్చింది. ఉఫ్లెక్స్ యాజమాన్యం ప్రకారం, వారి విజయ రహస్యమే ఉద్యోగుల అభివృద్ధిపై దృష్టి మరియు ప్రగతిశీల, అంతర్జాతీయ స్థాయి పని సంస్కృతి.

సంస్థ ఆత్మవిశ్వాసం కలిగిన, శిక్షణా మార్గాలు, నాయకత్వ అభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్ వేదికల ద్వారా ఉద్యోగుల నిరంతర నైపుణ్య ప్రగతిని ప్రోత్సహిస్తోంది. వివిధ దేశాల్లో కార్యకలాపాలతో కూడిన ఈ సంస్థ, 150కిపైగా దేశాల్లో కస్టమర్లకు సేవలందిస్తోంది. ఈ గుర్తింపు ఉద్యోగ అనుభవాలను మెరుగుపరిచే దిశగా ఉఫ్లెక్స్ చేస్తున్న కృషికి నిదర్శనం.

ఉత్పత్తి శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు స్థిరత్వం కోసం వివిధ మార్యా గ్లోబల్ అవార్డులను గెలుచుకున్న యుఫ్లెక్స్, మిశ్రమ ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌ను సంభావితం చేసినందుకు 1995లో దావోస్ రీసైకిల్ ఫోరమ్‌లో గుర్తింపు పొందిన ప్రపంచంలోనే మొట్టమొదటి కంపెనీ.

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల నష్టాల పరంపర కొనసాగుతోంది. రష్యా చమురు విషయంలో సమస్య పరిష్కారం అయ్యేంత వరకు భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. దీనికితోడు ఎఫ్ఐఐల వరుస అమ్మకాలు, క్యూ1 ఫలితాలు మదుపర్లను మెప్పించకపోవడం వంటి కారణాలతో సూచీలు వరుసగా ఆరో వారమూ నష్టాలతో ముగిశాయి.

ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిఫ్టీ కీలక మద్దతు స్థాయి అయిన 24,400ను కోల్పోయింది. ఈ క్రమంలోనే మూడు నెలల కనిష్ఠానికి చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ సైతం రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.440 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,478.01 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,623.26) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 79,775.84 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 765.47 పాయింట్ల నష్టంతో 79,857.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 232 పాయింట్ల నష్టంతో 24,363.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. ఎన్టీపీసీ, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఐటీసీ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.99 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,387 వద్ద కొనసాగుతోంది.

## తొలి త్రైమాసికంలో ఐస్ మేక్ మెరుగైన ఆదాయ వృద్ధి



హైదరాబాద్ : 50కు పైగా వినూత్న శీతలీకరణ పరిష్కారాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్, జూన్ 30, 2025 (2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం)తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది, లాభదాయకత పరంగా తాత్కాలిక అవరోధాలు కనిపించినప్పటికీ ఆదాయ వృద్ధిలో మెరుగైన ధోరణిని ప్రదర్శించింది.

ఈ త్రైమాసికంలో, కంపెనీ రూ. 111.50 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది ఆర్థిక సంవత్సరం 2025 మొదటి త్రైమాసికంలోని రూ. 85.23 కోట్లతో పోలిస్తే 30 శాతానికి పైగా వార్షిక వృద్ధిని నమోదు చేసింది. అయితే, కాలానుగుణ ఇన్‌పుట్ వ్యయ హెచ్చుతగ్గులు, పెరిగిన ఫైనాన్స్ ఖర్చులు, ఇన్వెంటరీ సర్దుబాట్ల కారణంగా, కంపెనీ గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదు చేసిన రూ. 3.64 కోట్ల లాభంతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం 2026 మొదటి త్రైమాసికంలో రూ. -1.47 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది స్వల్పకాలిక ప్రభావం అని మరియు వ్యాపారం యొక్క అంతర్లీన ఫండమెంటల్స్ బలంగా ఉన్నాయని యాజమాన్యం నొక్కి చెప్పింది. ఈ ఫలితాలపై చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పి. పటేల్ మాట్లాడుతూ, "మా కస్టమర్ల నిరంతర నమ్మకం మాకు ప్రోత్సాహాన్నిస్తోంది. తాత్కాలిక ఖర్చు సంబంధిత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, మా బహుముఖ విస్తరణ వ్యూహం , రాబోయే నిధుల సేకరణ ప్రణాళికల ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయక వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము" అని అన్నారు.

## తెలంగాణలో పిరమల్ ఫైనాన్స్ రూ.5,200 కోట్ల రుణం



హైదరాబాద్, : దేశంలోని ప్రముఖ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల లో ఒకటైన పిరమల్ ఫైనాన్స్, తెలంగాణలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్రం కంపెనీ మొత్తం వ్యాపారంలో సుమారు 10% వాటా కలిగి ఉంది. రాష్ట్రంలోని రుణ పోర్ట్‌ఫోలియో విలువ రూ.5,000 కోట్లు నుంచి రూ.5,200 కోట్ల వరకు ఉంది. హోమ్ లోన్స్, లోన్స్ అగెన్స్ట్ ప్రాపర్టీ, బిజినెస్ లోన్స్, అనుసెక్యూర్డ్ బిజినెస్ లోన్స్ వంటి విభాగాల్లో బలమైన డిమాండ్ ఉంది.

తెలంగాణ, పిరమల్ ఫైనాన్స్ టాప్ 5 మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది. 44,000 కస్టమర్లకు పైగా, రాష్ట్రంలోని 23 నగరాల్లో 29 బ్రాంచుల నెట్‌వర్క్‌తో, రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను కంపెనీ నమోదు చేస్తోంది. రాబోయే నెలల్లో రాష్ట్రంలో రిటైల్ బ్రాంచుల నెట్‌వర్క్‌ను విస్తరించాలనే యోచనలో ఉంది.

రాష్ట్రంలో కంపెనీ వృద్ధిపై మాట్లాడుతూ, పిరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి అన్నారు: "మా రిటైల్ వ్యాపారంలో తెలంగాణ నిరంతర వృద్ధిని చూపుతోంది. మా విధానం సులభం ఎ కస్టమర్లతో మైదానంలో సమయం గడపడం, వారి అవసరాలు తెలుసుకోవడం, వారికి సరిపడే పరిష్కారాలను అందించడం. ఇది మాకు దీర్ఘకాలిక సంబంధాలను నెలకొల్పడంలో, పరిశ్రమలో అగ్రస్థాయి ఆస్తి నాణ్యతను కొనసాగించడంలో సహాయపడింది." అన్నారు.

## యూనివర్సల్ బ్యాంక్‌గా ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

ముంబై, %-% భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలో నిలిచిపోయే ఈ తరుణంలో, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎయు) యూనివర్సల్ బ్యాంక్‌గా మారడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నుండి సూత్రప్రాయంగా ఆమోదం పొందింది. ఈ నోటిఫికేషన్‌తో, ఎయు భారతదేశంలో యూనివర్సల్ బ్యాంక్‌గా మారిన మొట్టమొదటి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా అవతరించింది, ఇది లక్ష్యం, పట్టుదల మరియు క్రమశిక్షణ ద్వారా రూపొందించబడిన ఒక మైలురాయి. ఈ నియంత్రణ ఆమోదం ఎయు యొక్క ఒక దృఢమైన బిజినెస్ మాడల్, ఇది దృఢమైన పాలన మరియు ఆర్థిక చేరికకు శాశ్వత నిబద్ధతకు ఒక బలమైన ధృవీకరణ. మరింత ముఖ్యంగా, ఇది ఎయు యొక్క పూర్తి బ్యాంకుగా పరిణామాన్ని ధృవీకరిస్తుంది, ఇది నేటి కస్టమర్ ఆశించే రిటైల్, వ్యాపారం మరియు డిజిటల్ పరిష్కారాలలో విస్తరించి ఉన్న బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవల యొక్క పూర్తి స్పెక్ట్రమ్‌ను అందిస్తుంది.

ఎయు యొక్క అసాధారణ ప్రయాణంలో కేంద్ర బిందువు ఎయు వ్యవస్థాపకుడు, ఎండి మరియు సిఇఓ సంజయ్ అగర్వాల్ గారి కథ భారతదేశ వ్యాపార నీతిని ఉటంకిస్తుంది. 1996లో, కేవలం 26 సంవత్సరాల వయసులో, జైపూర్ నుండి కొత్తగా అర్హత సాధించిన బంగారు పతక విజేత, మొదటి తరం వ్యవస్థాపకుడు మరియు క్రికెట్ ఔత్సాహికుడు అయిన చార్టర్డ్ అకౌంటెంట్, భారతదేశంలోని పేదలు మరియు బ్యాంకులు లేనివారు గౌరవప్రదమైన ఆర్థిక సేవలకు అర్హులనే ఏకైక నమ్మకంతో తన సొంత ఫైనాన్స్ కంపెనీని ప్రారంభించడానికి సాంప్రదాయ కార్పొరేట్ కెరీర్‌ను తిరస్కరించారు. సంస్థాగత మూలధనం మరియు వారసత్వ ప్రభావం లేకుండా ప్రారంభించి, శ్రీ అగర్వాల్ రాజస్థాన్ కేంద్ర భూభాగంలో చిన్న వ్యవస్థాపకులకు వాహన ఫైనాన్స్ అందించడంపై దృష్టి సారించిన రుణ సంస్థను స్థాపించారు. అది ఒక నిరాడంబరమైన కలగా ప్రారంభమైంది, అప్పటి నుండి పట్టుదల, స్థిరమైన వృద్ధి యొక్క మాస్టర్‌క్లాస్, పదునైన అమలు మరియు సంస్థ నిర్మాణంలో కేస్ స్టడీగా మారింది. అన్నారు.

## జీ తెలుగు వీకెండ్ స్పెషల్ ప్రోగ్రామ్స్




జీ తెలుగు ఈ వారం అంత్యక్రియలతో మరియు కొత్త సినిమా ప్రీమియర్‌తో ప్రేక్షకులకు అదరగొట్టబోతోంది. ఆగస్టు 9 శనివారం రాత్రి 9 గంటలకు డ్రామా జూనియర్స్ 8 గ్రాండ్ ఫినాలే పార్ట్-1 ప్రసారం అవుతుంది. ఈ సీజన్ లో చిన్నారులు అద్భుతమైన నాటకాలతో తమ ప్రతిభ చూపించి, జడ్జిలు అనిల్ రవిపూడి, రోషా, లస్య, అశికా పదుకోనే తగిన మార్కులు ఇచ్చారు. ప్రత్యేక అతిథులుగా తేజ సజ్జా, సత్య రాజ్, సుస్మిత కొణిదెల పాల్గొన్నారు. పార్ట్-2 ఆగస్టు 16న ప్రసారం కానుంది.

ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు ద్వార మరో హిట్ చిత్రం "జబిలమ్మ నీకు అంతా కోపమా" టెలివిజన్ ప్రీమియర్ కానుంది. దానుష్ దర్శకత్వంలో వచ్చిన ఈ తెలుగుభాషా రొమాంటిక్ కామెడీ చిత్రం యువకుడు ప్రభు మరియు అతని ప్రేమకథల చుట్టూ తిరుగుతుంది. ప్రధాన పాత్రల్లో పవీష్ నారాయణన్, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్ తదితరులు కనిపిస్తారు. ఈ సినిమా ప్రేమ, హాస్యం, భావోద్వేగాలతో నిండిన కథను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తుంది.

జీ తెలుగు వీకెండ్ ఎంటర్‌టైన్‌మెంట్ తో ప్రతి వయస్కుడికి సంతృప్తిని ఇస్తుంది. డ్రామా జూనియర్స్ గ్రాండ్ ఫినాలే మరియు జబిలమ్మ నీకు అంతా కోపమా ప్రీమియర్‌ని తప్పకుండా చూడండి!

## వృద్ధుల రక్షణ కోసం డిజిటల్ సురక్షతపై దృష్టి




వృద్ధులు డిజిటల్ ప్రపంచంలో కొత్తగా అడుగులు వేస్తున్న కొద్దీ, ఫ్రాడ్ ప్రకటనలు, కాల్ స్కామ్‌లు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ట్రూకాలర్ మరియు ఖ్యాల్ సంస్థలు కలిసి వృద్ధుల కోసం సురక్షిత, విశ్వసనీయ కమ్యూనికేషన్ వాతావరణాన్ని సృష్టించడానికి భాగస్వామ్యం చేసుకున్నాయి. ఖ్యాల్ వృద్ధుల అవసరాలు, సమస్యలను బాగా అర్థం చేసుకుని, ట్రూకాలర్ యొక్క ఆధునిక కాలర్ ఐడెంటిఫికేషన్ సాంకేతికతతో కలసి, మోసం కాల్‌ల నుంచి రక్షణ అందించే ప్రత్యేక సేవలను అందిస్తాయి.

ఈ భాగస్వామ్యం ద్వారా ఖ్యాల్ సభ్యులు ట్రూకాలర్ ప్రీమియం సభ్యత్వంపై 50% డిస్కౌంట్ పొందగలరు. అంతేకాదు, కొత్త మోసం విధానాలను తెలియజేసే విద్యా కార్యక్రమాలు, వర్క్‌షాప్లు, పోటీలు నిర్వహించి వృద్ధులను మోసాల నుంచి రక్షించేలా తయారుచేస్తారు. "50 పైన 50" అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మాధ్యమాల ద్వారా డిజిటల్ భద్రతపై అవగాహన పెంచబడుతుంది.

ట్రూకాలర్ గ్లోబల్ సిఇఒ రిషిత్ జుంజున్వాలా, వృద్ధులు డిజిటల్ యుగంలో సురక్షితంగా జీవించేందుకు ఈ భాగస్వామ్యం ముఖ్యమైన దశ అని వ్యాఖ్యానించారు. ఖ్యాల్ వ్యవస్థాపకుడు హేమాంశు జైన్, మోసాలుకారణంగా వృద్ధులు ఎదుర్కొనే ఆర్థిక-మనోస్థైర్య నష్టాలను గుర్తించి, వారికి సరైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్య లక్ష్యం అని తెలిపారు. ఈ సాంకేతిక మరియు విద్యా మిళితం వృద్ధులకు డిజిటల్ ప్రపంచంలో విశ్వాసంతో జీవించేందుకు సహాయపడుతుంది.

## ప్రసార్ భారతి - ఎఇఎక్స్ స్పోర్ట్ భాగస్వామ్యం



భారత క్రీడా ప్రక్షాళన రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికేలా, ప్రసార్ భారతి మరియు యూకే కేంద్రంగా ఉన్న అడిగ్రూప్ క్రీడా విభాగం ఎఇఎక్స్ స్పోర్ట్, గ్లోబల్ లీగ్ రెజ్లింగ్ (జిఎల్‌డబ్ల్యు) ప్రసారానికి ఉద్దేశించి కీలక సహకార ఒప్పందాన్ని ప్రకటించాయి. ఇది భారత్‌తో పాటు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మొట్టమొదటి ప్రొఫెషనల్ రెజ్లింగ్ లీగ్ కావడం విశేషం. ఈ లీగ్ భారతీయ క్రీడా సంస్కృతి, పౌరాణిక కథనాలను ఆధారంగా చేసుకొని, గ్లోబల్ స్థాయిలో ఉత్పత్తి నాణ్యత, కథన శైలితో మిళితమై ఉండనుంది. 17 సెప్టెంబర్ 2025న అధికారికంగా పరిచయం కాబోతున్న జిఎల్‌డబ్ల్యు, 4 అక్టోబర్ 2025న ప్రసారమవుతుంది. డిడి స్పోర్ట్స్, ఆకాశవాణి మరియు ప్రసార్ భారతి డిజిటల్ ప్లాట్‌ఫాం "అలలు" ద్వారా 40 వారాల పాటు కుటుంబాభిమానీ కార్యక్రమంగా ప్రసారం కానుంది.

భారత యువతకు నూతన అవకాశాలు

జిఎల్‌డబ్ల్యు ప్రారంభం తో భారత ప్రొ-రెజ్లింగ్ కి ఒక జాతీయ వేదిక ఏర్పడనుండగా, భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇదొక పెద్ద అవకాశంగా మారుతుంది. ప్రసార్ భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ మాట్లాడుతూ, "జిఎల్‌డబ్ల్యు ద్వారా భారత క్రీడలు గ్లోబల్ ప్రమాణాలను అందుకుంటాయని" పేర్కొన్నారు. బ్రాండ్ అంబాసడర్‌గా ది గ్రేట్ ఖలీ డబ్ల్యుడబ్ల్యుఇ ఛాంపియన్ ది గ్రేట్ ఖలీ ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసడర్ మరియు టాలెంట్ కమిషనర్‌గా వ్యవహరించనున్నారు.

## భారతదేశంలో డేటా చోరీ ఖర్చు అత్యధికం



ఐబీఎం 2025 డేటా చోరీ నివేదిక ప్రకారం, భారత్‌లో సగటు సంస్థకు జరిగిన డేటా ఉల్లంఘన ఖర్చు రూ. 220 మిలియన్గా నమోదైంది, ఇది గత సంవత్సరం కంటే 13% ఎక్కువ. ఎఐ అమలు వేగంగా జరుగుతుండగా, భద్రతా ప్రమాణాలు, పాలన వ్యవస్థలు అనుసరించకపోవడం ద్వారా సంస్థలు నూతన సైబర్ ప్రమాదాలకు లోనవుతున్నాయి. ఎఐ పాలన విధానాలు లేని లేదా అభివృద్ధి దశలో ఉన్న సంస్థలు లిలి60%లిలిగా ఉండటం, భద్రతా లోపాల ప్రాముఖ్యతను బహిర్గతంచేస్తోంది.

డేటా ఉల్లంఘనకు ప్రధాన కారణాలు ఫిషింగ్ (18%), మూడవ పక్షాల ద్వారా భద్రతా లోపాలు (17%) మరియు సాంకేతిక లోపాల వినియోగం (13%). షాడో ఎఐ అనే నియంత్రణలేని ఎఐ వినియోగం వల్ల ఉల్లంఘనకు అదనంగా రూ. 17.9 మిలియన్ ఖర్చు వస్తోంది. పరిశోధన రంగం అత్యధికంగా ప్రభావితమవగా, రెండవ స్థానంలో రవాణా రంగం ఉంది. ఎఐ భద్రతా నిధుల మీద పెట్టుబడులు పెడితే ఉల్లంఘన ఖర్చు సగానికి తగ్గే అవకాశం ఉన్నా, 73% సంస్థలు ఇంకా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇది భద్రతా పరంగా సంస్థలు తీసుకోవాల్సిన పాఠంగా నిలుస్తోంది.

## జెన్జీ దృష్టిని ఆకర్షించే డిజిటల్ ప్రకటనల భవిష్యత్తు




స్నాప్‌చాట్, డబ్ల్యుపిపి మీడియా మరియు ల్యూమెన్ సంయుక్తంగా చేపట్టిన "అటెన్షన్ అడ్వాంటేజ్" అనే అధ్యయనం భారతదేశంలో జెన్జీ వినియోగదారులను ఆకర్షించేందుకు ప్రకటనల తీరును తిరిగి నిర్వచిస్తోంది. 3,000 మందికి పైగా భారతీయులపై నిర్వహించిన ఈ పరిశోధనలో, గమ్మత్తుగా, స్వచ్ఛందంగా చూసే ప్రకటనలకే అసలైన వ్యాపార ఫలితాలు వస్తాయని తేలింది. కేవలం 5% శాతం ఎక్కువ దృష్టి, బ్రాండ్ గుర్తింపు మరియు అభిమానం రెండింతలు పెరిగేలా చేస్తుందని, ఎఆర్ లెన్సెస్ వంటి ఫార్మాట్లు మరింత దృష్టిని ఆకర్షిస్తాయని తెలిపింది.

ఈ అధ్యయనంలో, వ్యూథ్రూ రేట్ కంటే అటెన్షన్ ఎనిమిది రెట్లు మెరుగ్గా బ్రాండ్ గుర్తింపును అంచనా వేస్తుందని తేలింది. స్నాప్‌చాట్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో 2 రెట్లు ఎక్కువ అటెన్షన్ లభిస్తోందని, ముఖ్యంగా ఎఆర్ లెన్సెస్ మూడు రెట్లు ఎక్కువగా వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయని గుర్తించారు. ప్రచారాల్లో వీడియోతో పాటు ఎఆర్ ఉపయోగించడం, అసలైన, వినియోగదారులే సృష్టించిన కంటెంట్ ద్వారా ఆకర్షణ పెరిగేలా చేయడం ముఖ్యమని బ్రాండ్లకు 'అటెన్షన్ ప్లేబుక్' ద్వారా సూత్రాలను అందించారు.

### తెనాలి డబుల్ హార్స్: ఇన్‌స్టామార్ట్ తో పాన్-ఇండియా విజయ పయనం




ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా నుంచి పుట్టిన తెనాలి డబుల్ హార్స్, రెండున్నర దశాబ్దాల వ్యవసాయ నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇప్పుడు ఇన్‌స్టామార్ట్ ద్వారా తన ఆన్‌లైన్ వ్యాపారంలో సుమారు ఒక అయిదో భాగం సాధిస్తోంది. ఈ వేదిక ద్వారా బ్రాండ్ 12 రాష్ట్రాలలో, ముఖ్యంగా నగరవాసుల మధ్య తన ఉత్పత్తులను విస్తరించుకుని, పునరావృత కొనుగోళ్లతో తమ పలు పదార్థాలను ఆదరణ పొందుతోంది. ఇన్‌స్టామార్ట్ తో భాగస్వామ్యం ద్వారా వారు తేలికపాటి, నాణ్యమైన, వేగవంతమైన కొనుగోళ్లకు అనువుగా మారడం మాత్రమే కాక, వినియోగదారుల అభిప్రాయాలను సులభంగా సేకరించి కొత్త ఉత్పత్తుల అభివృద్ధిని కూడా వేగవంతం చేస్తున్నారు.

తెనాలి డబుల్ హార్స్, పప్పులు మరియు దాళ్లతో పాటు, ఇప్పుడు ఆహార రుచులకు ప్రత్యేకమైన మిలెట్స్ ఆధారిత ఉత్పత్తులు, పికిల్స్, మసాలాలు, చాక్లెట్లు వంటి విభిన్న వస్తువులను కూడా ప్రవేశపెడుతుంది. వీటివల్ల ఆరోగ్యప్రియుల మనసులను గెలుచుకుంటూ, పాత సంప్రదాయ నైపుణ్యాలను ఆధునిక వేగవంతమైన వాణిజ్య వ్యవస్థతో కలిపి, నూతన డిజిటల్ వినియోగదారులను ఆకర్షిస్తోంది. ఇన్‌స్టామార్ట్ ప్లాట్‌ఫాం ద్వారా వారి విస్తృత వాణిజ్య విస్తరణకు దారితీస్తున్న ఈ భాగస్వామ్యం, స్థానిక బ్రాండ్లకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది.

### ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ 16% మరియు 41% నికర లాభం వృద్ధి

ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ 2025 జూన్ త్రైమాసికంలో ₹2,101 కోట్లు ఆపరేషన్ ఆదాయం నమోదు చేసి, గత సంవత్సరం కన్నా 15.7% వృద్ధి సాధించింది. ఇబిఐటిడిఎ 19.2% మార్జిన్‌తో ₹404 కోట్లు (20.1% పెరుగుదల)గా ఉండగా, నికర లాభం (పిఎటి) ₹215 కోట్లు (41% సంవత్సరం వృద్ధి) చేరింది. దేశీయ మార్కెట్ ₹995 కోట్లు (9.4% వృద్ధి), అంతర్జాతీయ మార్కెట్ ₹1,106 కోట్లు (22.1% వృద్ధి)ను నమోదు చేశాయి.

అంతర్జాతీయ వ్యాపారం ముఖ్యంగా "రెస్ట్ ఆఫ్ వరల్డ్" ప్రాంతం 42% వృద్ధితో ప్రభావవంతంగా పెరిగింది. కెనడా 16.4%, యూరోప్ 12.8% వృద్ధిని చూపాయి. దేశీయంగా, ముఖ్య థెరపీ విభాగాలు మరియు డర్మా, ఓటిసి రంగాల్లో కొత్త ప్రయత్నాలు ఆదాయ వృద్ధికి తోడ్పడ్డాయి. సనోఫీతో భాగస్వామ్యం విస్తరించడంతో, ఎమ్క్యూర్ మెటాబోలిక్ సెగ్మెంట్లో బలోపేతం పొందింది. సిఇఒ సతీష్ మెహతా మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన ఉత్పత్తి లైన్ మరియు మార్కెట్ విస్తరణ భవిష్యత్ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

### కాలిఫోర్నియా బాదం తో ఆరోగ్యకరమైన రాఖీ పండుగ



రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని జరుపుకునే సందడి. ఈ సందర్భంలో తమ్ముళ్ల ఆరోగ్యం, సుఖసంతోషాల కోసం మంచి ఆహారాన్ని ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో ముఖ్యమని ఈ సంవత్సరం గుర్తించండి. ఆహార పండుగల్లో తీయదనం, అతి తినడం సహజం అయినప్పటికీ, కాలిఫోర్నియా బాదం వంటి పోషకాహార సమృద్ధిగా ఉన్న వాటిని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సెలబ్రేషన్ చేయొచ్చు.

బాదాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో, హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పండుగల సమయంలో మిఠాయిల పట్ల జాగ్రత్తగా ఉండి, సహజ స్వీట్‌లు, బేక్ చేసిన వంటకాలను ఎన్నుకోవడం ద్వారా కుటుంబ సుఖసంతోషం కోసం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బాలీవుడ్ నటిస్సా సోహా అలీ ఖాన్ కూడా తన కుటుంబంలో బాదాలను ముఖ్యంగా వాడతారని చెప్పింది.

డైటీషియన్‌లు కూడా పండుగల్లో బాదాలను ఆరోగ్యకరమైన ఎంపికగా సూచిస్తూ, దీర్ఘకాలిక ఆరోగ్యం, కుటుంబ సంతోషానికి బాదాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ రాఖీ పండుగను ఆరోగ్యకరమైన ఆహారపు ఎంపికలతో జరుపుకొని, రోజూ ఉదయం కాలిఫోర్నియా బాదాలు తినడం ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోండి.

## కపిల్ షోలో రాఖీ సోదర సడలింపులు




ఈ ఆగస్టు 9న, నెట్‌ఫ్లిక్స్‌లో 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' రాఖీ ప్రత్యేక ఎపిసోడ్‌తో సోదర సోదరీమణులు మధ్య అనుభూతులు, నవ్వులు, కొంచెం మసాలా మస్తీని తెచ్చిపెడుతుంది. శిల్పా, శమిత, హుమా, సాకిబ్ వంటి సెలబ్రిటీలు రాఖీలు కట్టుకొని, తమ అసలు ముఖాలను చూపిస్తారు. శిల్పా శమిత డేటింగ్ జీవితంపై హాస్యంగా మాట్లాడగా, హుమా కపిల్‌ను పెద్ద రాఖీతో కట్టాలని ప్లాన్ చేస్తుంది. సాకిబ్ తన సోదరి హుమా కింద కొన్ని విషయాలను దాచుకుంటానని అంగీకరిస్తాడు, ఇది వారి స్నేహానికి మరియు హాస్యానికి తోడ్పడుతుంది.

ఈ ఎపిసోడ్‌లో అభిమానుల ప్రపోజల్స్, సునీల్ గ్రోవర్ యొక్క లైలా క్షణం, డాన్స్ ఆఫ్ మరియు డేటింగ్ యాప్స్ గురించి చర్చలు ఉంటాయి. ఫిల్మీ మరియు సరదాగా సాగే ఈ రాఖీ ఎపిసోడ్ ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్, ఎమ్బారసింగ్ సీక్రెట్స్ అన్ని కలిపి ప్రేక్షకులను వినోదంలో మునిగిస్తుంది. ఎందుకంటే, రాఖీకి సోదర సోదరీమణుల మధ్య చిట్టి కొట్టకుంటే మాత్రం ఏమి ఫాయిదా!

## సిప్ అకాడమీ 22 సంవత్సరాల విజయోత్సవాలు




హైదరాబాద్‌లోని సిప్ అకాడమీ 22 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుని, భారత్‌లో 1250కి పైగా కేంద్రాలతో అతిపెద్ద ఆఫ్టర్-స్కూల్ విద్యా సంస్థగా ఎదిగింది. సిప్ అబాకస్, గ్లోబల్ ఆర్ట్, మికిడ్స్ మరియు క్రికో ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలతో 14 లక్షల పిల్లల జీవితాల్లో ప మెలిమి చేర్చింది. గ్రాండ్ చెన్నైలో జరిగిన వేడుకలో ఫ్రాంచైజీలు, విద్యార్థులు, శిక్షణదారులు, భాగస్వాములు పాల్గొన్నారు. సిప్ అకాడమీ తమ 22వ వార్షికోత్సవాన్ని మూడు ముఖ్య కార్యక్రమాలతో ప్రత్యేకంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాల్లో ప్రధానంగా 10వ అంకగణిత మేధావి పోటీ లో జాతీయ విజేతలకు ఇస్రో రాకెట్ లాంచ్ ప్రత్యక్షంగా చూడడానికొద్దీ ప్రైజ్ ఇచ్చారు. పిల్లల స్టెమ్ విద్యాపై ఆసక్తి పెంచేందుకు ఇది ఒక పెద్ద అవకాశమని సిప్ తెలిపింది. అంతేకాక, సిప్ 3 కొత్త మియావాకి అడవులు (కోల్కతా, తాంజావూరు, శివకాసి) నాటుతోంది, ఇది విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తుంది.



# అమెరికా 50శాతం టారిఫ్ సరికాదు

● ట్రంప్ తీరును ఖండించిన భారత్ ● చైనా, రష్యా, బ్రెజిల్ వంటి దేశాల మద్దతు
● వాణిజ్య రాజకీయాల్లో భారత్ స్థానం మరింత బలపడుతోందని అక్కసు

న్యూఢిల్లీ : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై 50 శాతం దిగుమతి సుంకాలను విధించిన తర్వాత, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ చర్యను భారత ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా అనేక నాయకులు దీని పై స్పందించారు. అంతేకాక, ఇతర దేశాలతోనూ భారత్ సంప్రదింపులు జరిపింది. ట్రంప్ టారిఫ్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం ఖండించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ దీనిపై స్పందిస్తూ, ఇది "అన్యాయమైనది, అనవసరమైనది, వివేకహీనమైనది" అని వ్యాఖ్యానించింది. ప్రపంచ వాణిజ్యానికి ఇది నష్టం కలిగించే చర్యగా పేర్కొంది. ఈ వివాదంపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం తాను వ్యక్తిగతంగా ఏమైనా మూల్యం చెల్లించాల్సి వచ్చినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ పరిణామం భారత-రష్యా ద్వైపాక్షిక సంబంధాలకు బలాన్ని చేకూర్చే దిశగా సాగింది. బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా ప్రధానమంత్రి మోదీకి ఫోన్ చేసి, ట్రేడ్, టారిఫ్ అంశాలపై చర్చించారు. భారత్ తీసుకున్న ఈ చురుకైన స్పందనలు అంతర్జాతీయ వేదికలపై తన స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చూపిస్తున్నాయి. రైతుల సంక్షేమం, దేశ ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ కోసం భారత్ తగిన చర్యలు తీసుకుంటోంది. ఇతర శక్తివంత దేశాల మద్దతుతో కలిపి ఇది భారత వాణిజ్య పరంగా ప్రాధాన్యత కలిగిన మలుపుగా నిలవనుంది.

# ఉజ్వల యోజన కొనసాగింపు

● రూ.12,000 కోట్ల రూపాయలు కేటాయింపు ● ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్ ● అస్సాం, త్రిపురకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద 4250 కోట్లు 275 సాంకేతిక విద్యా సంస్థల్లో మెరిట్ పథకం అమలు ● వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

ఢిల్లీ: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం.. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.పీఎం ఉజ్వల యోజనకు 2025-26 సంవత్సరానికి రూ.12,000 కోట్ల రూపాయలు కేటాయించింది. మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సాంకేతిక విద్యా పథకానికి 4200 కోట్ల రూపాయలను కేబినెట్ కేటాయించింది. ఉజ్వల యోజన కింద కేంద్రం గ్యాస్ సిలిండర్లను సబ్సిడీతో అందిస్తోంది. ఈ సబ్సిడీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా 10.33 కోట్ల మంది లబ్ధిదారులు లాభపడతారు.అస్సాం, త్రిపురకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద 4250 కోట్ల రూపాయలు కేటాయింపులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మరక్కనం- పుదుచ్చేరి నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ. 2001 కోట్ల రూపాయల ఖర్చుతో రహదారి నిర్మాణానికి కేబినెట్ ఒకే చెప్పింది.మెరిట్ పథకం ద్వారా సాంకేతిక విద్య అభివృద్ధి చేస్తూ 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ పథకం ద్వారా నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా సుమారు 7.5 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లాభపడతారని అంచనా.అనంతరం అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై కేబినెట్లో చర్చ జరిగింది. అమెరికా సుంకాలకు భారత్ దీటైన కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ ప్రకటించింది. ఇప్పటికే అమెరికా క్షిపణుల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ తెలిపింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అమెరికా పర్యటన కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇటీవల భారత్పై 50 శాతం టారిఫ్ విధిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.



# పుతిన్‌కు మోడీ ఫోన్

**23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సుకు ఆహ్వానం**



న్యూఢిల్లీ, : రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండడంతో భారత్పై అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తన మాట వినడం లేదంటూ భారత్పై ఆయన ప్రతీకార సుంకాలను అంతకంతకు పెంచుకుంటూ పోతున్నారు. అలాంటి వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్కి భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. భారత్లో పర్యటించాలని పుతిన్ను ఆహ్వానించారు. ఈ ఏడాది చివరిలో 23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని రష్యా దేశాధ్యక్షుడు పుతిన్ను మోదీ కోరారు.దీంతో భారత్, రష్యా దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కావడంపై వీరిరువురు చర్చించారు. ఉక్రెయిన్తో యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలను ప్రధాని మోదీకి ఈ సందర్భంగా పుతిన్ వివరించారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్కు ప్రధాని మోదీ సూచించారు. అలాగే ఈ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు



# చొరబాటుదారులే విపక్షం ఓటు బ్యాంకు

● అందుకే సర్‌ని కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి ● ఓట్ల కోసం దేశ ప్రజలకి తీరని ద్రోహం చేస్తున్న పార్టీలు
● రాహుల్ ఓటు బ్యాంకు రాజకీయాలు ఆపాలి ● విపక్షాలపై కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా విమర్శలు

సీతామర్హి (బీహార్), ఆగస్టు 8 : బీహార్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్ కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు. శుక్రవారం అమిత్ షా బీహార్ లో పర్యటించారు. సీతామర్హి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా బీహార్లో ప్రతిపక్ష పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్ లపై అమిత్ షా విరుచుకుపడ్డారు. చొరబాటుదారులు వారి ఓటు బ్యాంకు అని.. అందుకే ప్రతిపక్ష పార్టీలు సర్ ని వ్యతిరేకిస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఈ ఎస్ఐఆర్ అనే ప్రక్రియ దేశంలో మొదటి సారి జరగడం లేదని, ఈ విధానాన్ని మాజీ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించారని కేంద్ర మంత్రి చెప్పారు. 'బీహార్లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. నేను ఇక్కడికి వచ్చేముందు నన్ను విలేకర్లు సర్ గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. అయితే, దీని గురించి నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. మనం ఓటర్ల జాబితా నుండి వలసదారులను తొలగించకూడదా? లాలూ ప్రసాద్ యాదవ్ ఎవరిని రక్షించాలనుకుంటున్నారు? బయటి నుండి వచ్చి బీహార్ ప్రజల ఉద్యోగాలు లాక్కునే బంగ్లాదేశీయులను మీరు రక్షించాలనుకుంటున్నారా?' అంటూ అమిత్ షా ఆర్జేడీ టార్గెట్ గా ప్రశ్నలు సంధించారు.అటు, కాంగ్రెస్ పైనా అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'రాహుల్ గాంధీ ఈ ఓటు బ్యాంకు రాజకీయాలను ఆపాలి. సర్ దేశంలో మొదటిసారి జరగడం లేదు.. దీనిని జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించారు. ఇది 2003లో కూడా జరిగింది. వీళ్లంతా బీహార్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణాలను వెతుక్కుంటున్నారు' అని అమిత్ షా అన్నారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలా వద్దా? భారతదేశంలో పుట్టని వారికి భారత రాజ్యాంగం ఓటు హక్కు ఇవ్వదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని మోసుకుంటూ తిరుగుతున్నాడు.. అయితే, ఆయన దానిని తెరిచి చదవాలి.' అని అమిత్ షా చురకలంటించారు. చొరబాటుదారులు, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల ఓటు బ్యాంకు కాబట్టే వాళ్లు సర్ ని వ్యతిరేకిస్తున్నారని అమిత్ షా అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డిఏ భారీ మెజారిటీతో బీహార్లో తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని



అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఇలా ఉండగా, బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రతిపక్ష బ్లాక్ ఇండియా సవరణ ప్రక్రియ పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపుకు దారితీస్తుందని ఆరోపిస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీలు బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణపై చర్చకు డిమాండ్ చేస్తున్నాయి.

## ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే 3 రెట్లు ఫైన్

**తాగి నడిపితే 10 రెట్లు జరిమానాలు వేసే దిశగా కేంద్రం ఆలోచనలు**



న్యూఢిల్లీ: బీమా లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలకు కేంద్రం రెడీ అవుతోంది. ఇప్పటివరకు రోడ్డు మీద ఇన్సూరెన్స్ లేని వెహికిల్ దొరకితే.. మొదటిసారి రూ. 2,000, రెండవసారి రూ. 4,000 ఫైన్ వేస్తున్నారు. ఇకపై, మొదటి సారి ఇన్సూరెన్స్ లేకుండా బండి నడిపితే%ొ% బీమా ప్రీమియం మొత్తానికి 3 రెట్లు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అప్పటికీ బీమా తీసుకోకుండా.. రెండో సారి దొరికితే.. వారి నుంచి ప్రీమియం మొత్తానికి 5 రెట్లు వసూలు చేయనున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, డ్రంకన్ డ్రైవ్ విషయంలో కూడా కొత్త రూల్స్ రాబోతున్నాయి.అతివేగం లేదా మద్యం తాగి వాహనం నడిపితే.. వారికి ఇప్పుడున్న దానికి 10 రెట్లు జరిమానాలు వేసే దిశగా కేంద్రం ఆలోచిస్తోంది. అలాగే, వారందరూ మళ్ళీ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవటానికి డ్రైవింగ్ పరీక్ష రాయాలనే రూల్ తీసుకురానున్నారు. అలాగే, 55 ఏళ్లు నిండిన వారు.. మళ్లీ డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష రాయాలి. అలాగే, టెస్ట్ డ్రైవ్ చేయాల్సిందే. కొత్త రూల్స్ ప్రకారం.. నేషనల్ హైవేలు, ఎక్స్ప్రెస్వేలలో స్పీడ్ కంట్రోల్ ను నిర్ణయించే హక్కు ఇకపై.. కేంద్రం నిర్ణయించనుంది. అయితే రాష్ట్ర రహదారులు, స్థానిక రోడ్ల మీద వేగం పరిధిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయిస్తాయి. ఈ మార్పులను ప్రతిపాదించిన కేంద్రం, దీనిపై పలు రాష్ట్రాల అభిప్రాయాలు సేకరిస్తోంది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఇతర మంత్రిత్వ శాఖల అభిప్రాయాలు రాగానే వాటిని మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన వెంటనే ఈ కొత్త నియమాలు దేశవ్యాప్తంగా అమలు చేయనున్నారు. ఇక నుంచి మీరు వాహనం నడుపుతుంటే ఇప్పుడు మరింత జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. ముఖ్యంగా బీమా, వేగ పరిమితి, లైసెన్స్ విషయంలో అప్రమత్తంగా లేకపోతే భారీ జరిమానా చెల్లించాల్సి రావచ్చు.

# ప్రధాని మోడీకి చైనా ఆహ్వానం

● తియాంజిన్‌లో షాంఘై సహకార సదస్సు ● అధికారికంగా ఆహ్వానం పంపిన చైనా

న్యూఢిల్లీ:ప్రధాని మోదీ ఆగస్టు చివర్లో చైనాకు వెళ్లనున్నారనే వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కీలక అప్డేట్ వచ్చింది. తియాంజిన్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు రావాలని మోదీకి చైనా శుక్రవారం అధికారికంగా ఆహ్వానం పలికింది. ఈ శిఖరాగ్ర మీటింగ్ ఇరు దేశాల మధ్య స్నేహం, సంఘీభావానికి వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. ఆగస్టు 30న ద్వైపాక్షిక వార్షిక సదస్సులో పాల్గొనేందుకు జపాన్కు వెళ్లనున్నారు.ఆ తర్వాత ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో చైనాలో జరగనున్న షాంఘై సహకార సంస్థ ) సదస్సులో పాల్గొననున్నారు. దీనిపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందించారు. షాంఘై సహకార సంస్థ దేశాలతో సహా 20 దేశాధినేతలు అలాగే 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు దీనికి హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. 2020లో గల్వాన్ లోయలో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు దెబ్బపడింది. నాలుగేళ్ల పాటు భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీకి సంబంధించిన విషయంలో ఇరు దేశాలకి అంగీకారం కుదిరింది. దీంతో ఎట్టకేలకు అక్కడ సుదీర్ఘంగా కొనసాగిన ప్రతిష్టంభన వీడింది. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం సానుకూల వాతావరణ ఉన్న నేపథ్యంలో ప్రధానీ మోదీ పర్యటన ఖరారైంది.అయితే 2019 తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనకు ముందు భారత్, చైనాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ఉన్నతస్థాయి సమావేశాలు జరిగాయి. ఇదిలాఉండగా ఇటీవలే రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి జై శంకర్ చైనాలో పర్యటించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి పాటించకూడదని.. లష్కరే తయిబా, జైషే మహ్మద్ లాంటి ఉగ్ర సంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్



ఎస్సీఓ భద్రతా సలహాదారు ఆ మీటింగ్లో చెప్పారు.ఇదిలాఉండగా షాంఘై సహకార సంస్థలో భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్, ఖజికిస్తాన్, ఉజ్బెకిస్థాన్, ఇరాన్, కిర్గిస్థాన్ తజికిస్థాన్ మొత్తం తొమ్మిది దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ఈ సంస్థను 2001లో స్థాపించారు. ఈ ఏడాది తయాంజిన్లో జరగనున్న ఈ సదస్సు చరిత్రలోనే అతిపెద్ద సదస్సుగా నిలవనుంది చైనా పేర్కొంది. సుమారు 20 దేశాల అధినేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

## ఈసీకి 5 రాహుల్ గాంధీ ప్రశ్నలు



ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘానికి ఎక్స్ వేదికగా లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. " 1. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు? 2. సీసీ పుటేజీని ఎందుకు? ఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? 3. నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు?4. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది?5. భాజపా ఏజెంట్గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు.

# అమెరికాతో బోయింగ్ విమానాల ఒప్పందం రద్దు?

**50 శాతం టారిఫ్ల ట్రంప్‌ను ధీటుగా ఎదుర్కోనాలని మోడీ సర్కార్ నిర్ణయం**



న్యూఢిల్లీ : భారత్పై సుంకాలతో రెచ్చిపోతున్న అగ్రరాజ్యం అమెరికాకు భారత్ షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అమెరికా నుంచి బోయింగ్ విమానాల కొనుగోలు చేయడానికి చేసుకున్న 3.6 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాన్ని భారత్ నిలిపివేసినట్లు జాతీయ మీడియా చెప్పుకొచ్చింది. 6 పీ-8%×% జెట్ల కొనుగోలు కోసం 2021లో 2.42 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం భారత్, అమెరికా మధ్య జరిగింది. ముడిసరకు ధరలు, ద్రవ్యోల్బణం, ట్రంప్ టారిఫ్ల ప్రభావంతో ఈ డీల్ విలువ 3.6 బిలియన్ డాలర్లుకు చేరింది. అయితే, భారత వస్తువులపై 50 శాతం టారిఫ్లను ట్రంప్ విధించిన వేళ ఇండియా ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.

**భారీగా పెరిగిన ఖర్చు :** ట్రంప్ టారిఫ్ల దెబ్బతో ఈ ప్రాజెక్ట్ వ్యయం భారీగా పెరిగినట్లు సమాచారం. దీనివల్ల విమానాల విడిభాగాలు, భాగాలు ఖరీదైనవిగా మారిపోతాయి. దీంతో జెట్ల డీల్ విలువ దాదాపు 50 శాతం పెరగనుంది. ఈ ఖర్చు భారమంతా ఇండియా మీదే పడనుంది. ఈ క్రమంలో అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి. అయితే ఈ డీల్ను వ్యూహాత్మకంగానే నిలిపేసిందని పలు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న ఖర్చులు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి వంటి అంశాలు ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు గురించి భారత ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు.

**ధరలు 50శాతం ఎందుకు పెరుగుతాయి?**

జెట్ల తయారీకి ముడి సరుకులు భారత్ నుంచి ఎగుమతి అవుతాయి. తాజాగా భారతీయ వస్తువులపై ట్రంప్ 50 శాతం టారిఫ్లు విధించిన నేపథ్యంలో వాటి ధరలు అమెరికాలో భారీగా పెరుగుతాయి. దీంతో ఈ డీల్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ భారం భారత్ పడే అవకాశం ఉన్నందువల్ల ఈ ఒప్పందాన్ని ఇండియా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

**భారత్- యూఎస్ బోయింగ్ ఒప్పందం ఏంటీ?**

ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్లను అమెరికాలో రెట్రోఫిట్టింగ్ కోసం పంపించడం ప్రారంభించిన తర్వాత రెండు దేశాల మధ్య బోయింగ్ జెట్ విమానాల డీల్ కుదిరింది. ఎయిర్ ఇండియా వద్ద మొత్తం 33 డ్రీమ్ లైనర్లు ఉండగా, వాటిలో 26 లెగసీ బోయింగ్ 787-8లు. మిగతా 7 బోయింగ్ 787-9లు. ఎయిర్ ఇండియా మొదటి లెగసీ డ్రీమ్ లైనర్లను అమెరికాలోని బోయింగ్ ఫెసిలిటీలోని రెట్రోఫిట్ కోసం పంపించారు. టెంప్లేట్గా ఉండే రెట్రోఫిట్ చేసిన విమానం ఈ ఏడాది చివరి నాటికి ఫ్లీట్లో చేరుతుందని ఆశిస్తున్నారు.

అది పూర్తయిన తర్వాత, ప్రతి నెలా రెండు లెగసీ డ్రీమ్ లైనర్లను రెట్రోఫిట్ చేయడానికి పంపాలని ఎయిర్ లైన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. ఈ రెట్రోఫిట్ చేసిన విమానాలు థర్డ్ క్లాస్ కాన్ఫిగరేషన్ను కలిగి ఉంటాయి. వీటిలో ప్రతి ఒక్కటి 20 బిజినెస్ క్లాస్, 25 ప్రీమియం ఎకానమీ, 205 ఎకానమీ క్లాస్ సీట్లతో ఉంటాయి.

**భారత్పై ట్రంప్ అక్కసు :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న నెపంతో భారత్ పై 50 శాతం సుంకాలను అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే విధించారు. ఈ క్రమంలో భారత్ కూడా దీటుగా స్పందిస్తూ తమ దేశంలోని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి భారత్ గురించి వ్యాఖ్యానించారు. టారిఫ్ల వివాదం పరిష్కారం అయ్యేవరకు న్యూఢిల్లీతో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని అన్నారు.

## ఆధారాలు లేకుండా ఆరోపణలా?

● గతంలో చేసిన ఆరోపణలపై నేటికీ వివరణలివ్వని రాహుల్ గాంధీ
● ఓట్ల దొంగలంటూ ఈసీపై చేసిన వ్యాఖ్యలకు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్!



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కౌంటర్ ఇచ్చారు. రాహుల్ ఎలాంటి ఆధారలు లేకుండా ఈసీపై ఆరోపణలు చేశారన్నారు. గతంలో చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని అతనికి ఈసీ లేఖ రాసిందని వాటిపై ఆయన ఇంకా స్పందించలేదని అన్నారు. ఎందుకంటే ఆయన దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. ఈ విషయంలో అధికారిక చర్యలను ప్రారంభించడానికి సంతకం చేసిన అఫిడవిట్ను సమర్పించాలని మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా ప్రధాన ఎన్నికల అధికారి రాహుల్ గాంధీని కోరారని.. కానీ ఆయన ఇప్పటివరకు వాటిని సమర్పించలేదని కేంద్రమంత్రి తెలిపారు.రాహుల్ గాంధీని ప్రజలు అధికారం నుండి తొలగించిన తర్వాత, ఆయన అబద్ధాల దుకాణం మొదలు పెట్టాడని కేంద్రమంత్రి ఎగతాళి చేశారు. రాజ్యాంగాన్ని చేతిలోకి తీసుకొని ఎమర్జెన్సీ విధించిన నాటి ఇందిరా గాంధీ నుంచి వారు రాజ్యాంగ సంస్థల గురించి తమకు నచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.మహారాష్ట్ర ఎన్నికల్లో సమయంలో 70 లక్షల మంది ఓటర్లు అదనంగా చేరారని ఆయన చెప్పారు. కానీ చేరింది 40 లక్షల మంది ఓటర్లేనని ఈసీ స్పష్టం చేసిందని ఆయన అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలోనూ ఆయన కోటి మంది ఓటర్లు పెరిగారని అన్నారు. రాఫెల్ అంశంపై కూడా ఆయన అబద్ధం చెప్పారు. 2004, 2009లో యుపిఎ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఎన్డీఏ హయాంలో కూడా ఇది పెరిగింది. గతంలో మహారాష్ట్రలో గెలిచింది తాను ఒక్కడినే కాదని ఆయన ఎత్తి చూపారు.ఓటరు జాబితా ఇచ్చినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదుఎన్నికలకు ముందే ఓటరు కార్డుల ముసాయిదా జాబితా ఇస్తారు. అప్పుడు అధికారులు ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ఆయన ప్రశ్నించారు. 2024లో ఏదైనా అక్రమం జరిగితే, అది మీ స్వంత ప్రభుత్వ అధికారులే చేసి ఉండేవారు. ఓటరు జాబితా ఇచ్చినప్పుడు మీరు దీని గురించి ఎందుకు మాట్లాడలేదు? ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మీరు కోర్టులో ఎందుకు పిటిషన్ దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ఎలాంటి పత్రాలు అడగలేదు. కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ లాగా వేరే ప్రపంచంలో ఉన్నారా లేదా దేశంలో ఉన్నారా అని ఆయన విమర్శించారు.

## ఆధార్ ఫేస్ అథెంటికేషన్.. అద్భుతమైన పురోగతి

AADHAAR

ఢిల్లీ: ఆధార్ ఫేస్ అథెంటికేషన్ రోజురోజూకు అభివృద్ధి చెందుతూ.. అద్భుతమైన పురోగతి సాధిస్తోందని కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. జూలై 2025లో 19.36 కోట్ల లావాదేవీలతో ఆల్టైమ్ రికార్డ్ నమోదు చేసిందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 5.77 కోట్ల లావాదేవీలు జరిగాయని పేర్కొన్నారు.ఆధార్ ఫేస్ అథెంటికేషన్ సొల్యూషన్ కూడా నెల నెలా స్థిరమైన వృద్ధిని చూపుతోందని కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది. జూలై ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలు జూన్ కంటే 22% వృద్ధిని నమోదు చేశాయని వివరించింది. జూలైలో ఒకే రోజులో అత్యధిక ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలను కూడా నమోదు అయినట్లు చెప్పారు. ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, ఆర్థిక సంస్థలు, చమురు కంపెనీలు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు ఇతరులు సహా 150 కంటే ఎక్కువ సంస్థలు ప్రయోజనాలు,సేవల పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఫేస్ అథెంటికేషన్ను ఉపయోగిస్తున్నాయని స్పష్టం చేశారు.ఈ ఏఐ-ఆధారిత ఫేస్ అథెంటికేషన్ విధానం ఆండ్రైడ్ ఫ్లాట్ఫారమ్లలో పనిచేస్తుందని తెలిపారు. ఆధార్ ఫేస్ అథెంటికేషన్ జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం తో కూడా అనుసంధానించబడిందన్నారు. అదేవిధంగా, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు వంటి కేంద్ర నియామక సంస్థలు కూడా అభ్యర్థుల నమోదు కోసం ముఖ ప్రామాణీకరణను వాడుతున్నట్లు వివరించారు. మొత్తంమీద, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ జూలైలో 221 కోట్ల ఆధార్ ప్రామాణీకరణ లావాదేవీలను నమోదు చేసిందని వెల్లడించారు. లక్షలాది మంది ప్రజలకు జీవన సౌలభ్యానికి ఇది ఉత్ప్రేరకమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా, జూలైలో, 39.56 కోట్ల ఈ - కెవైసి లావాదేవీలు జరిగాయని తెలిపారు. ఆధార్ ఈ - కెవైసి సేవ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో.. బ్యాంకింగ్, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవలతో సహా పలు రంగాలలో వ్యాపారం చేయడంలో సులభతరం చేయడంలో ఫేస్ అథెంటికేషన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అనడంలో అతిశయోక్తి లేదని కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ చెప్పుకొచ్చింది.

# వెనిజుల అధ్యక్షుడిని పట్టివ్వండి

**రూ.430 కోట్లు ఇస్తామంటూ అమెరికా బంపర్ ఆఫర్**



వాషింగ్టన్: అమెరికా బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఓ దేశ అధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సాయం చేస్తే భారీగా సొమ్ము ఇస్తామని తెలిపింది. గత కొన్నేళ్ల నుంచి వెనజువెల అధ్యక్షుడు నికోలస్ మదురో అమెరికాకు తలనొప్పిగా మారారు. దీంతో ఆయన్ని తమ అధీనంలోని తీసుకోవాలని ట్రంప్ సర్కార్ భావిస్తోంది. ఇందుకోసం నికోలస్ను అరెస్టు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఆయన్ని అరెస్టు చేసేందుకు ఎవరైనా సమాచారం ఇస్తే వాళ్లకు ఏకంగా 50 మిలియన్ డాలర్లు (రూ.430 కోట్లు) ఇస్తామని ఆఫర్ ప్రకటించింది.దీనికి సంబంధించిన వీడియోను అమెరికా అటార్నీ జనరల్ పామ్బాండీ ఎక్స్లో పోస్ట్ చేశారు. '' అమెరికాలో డ్రగ్స్ వాడకాన్ని పెంచేందుకు, హింసను ప్రేరేపించేందుకు నికోలస్ మదురో.. ట్రెన్ డె అరాగువా, సినలో, కార్టెల్ ఆఫ్ ది సన్స్ వంటి విదేశీ ఉగ్ర సంస్థలను వాడుకుంటున్నారని తెలిపారు. నికోలస్, ఆయనకు సన్నిహితులకు సంబంధించి ఇప్పటిదాకా 30 టన్నుల కొకైన్ను అమెరికా డ్రగ్ ఎన్ఫోర్స్మెంట్ అడ్మినిస్ట్రేషన్ సీజ్ చేసిందని పామ్బాండీ పేర్కొన్నారు. ఇందులో 7 టన్నులతో స్వయంగా మదురోకు లింక్ ఉందని ఆరోపణలు చేశారు. వెనుజువెలా, మెక్సికో కేంద్రంగా ఉన్న ఈ డ్రగ్ సంస్థలకు ఇదే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నట్లు పేర్కొన్నారు.అంతేకాదు నికోలస్కు కేవలం కొకైన్తో మాత్రమే కాకుండా ఫెంటెనిల్ స్మగ్లింగ్తో కూడా లింక్స్ ఉన్నట్లు పామ్బాండీ వెల్లడించారు. దీనివల్ల అమెరికాలో ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని తెలిపారు. 2020 మార్చిలో ఆయనపై దక్షిణ న్యూయార్క్ డిస్ట్రిక్ట్లో కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. నికోలస్ తమ నుంచి తప్పించుకోలేరన్నారు. ఇదిలాఉండగా ట్రంప్ మొదటిసారి అధికారంలో వచ్చినప్పుడు కూడా నికోలస్పై 15 మిలియన్ డాలర్ల రివార్డు ఉండేది. ఆ తర్వాత జో బైడెన్ ప్రభుత్వం వచ్చాక ఆ రివార్డును 25 మిలియన్ డాలర్లకు పెంచింది. మరోవైపు ఇప్పటికే డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్ నికోలస్ మదురోకు సంబంధించి 700 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. వీటిలో తొమ్మిది వాహనాలు, ప్రైవేట్ జెట్లు కూడా ఉన్నాయి

## ఏపీ లిక్కర్ కుంభకోణంలో వైఎస్ జగన్ అరెస్ట్ ఖాయం..

**ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు..**

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో లిక్కర్ స్కామ్ కేసు సంచలనంగా మారింది. ఇప్పటికే కీలక వ్యాఖ్యలు అరెస్ట్ అయ్యారు.. అయితే, లిక్కర్ కుంభకోణంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అరెస్ట్ ఖాయమని అంటున్నారు బీజేపీ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. జగన్ ఎప్పుడు అరెస్టు అవుతారో డేట్ చెప్పలేమని చెబుతున్నారు. బిగ్ బాస్ ఎవరో చెప్పినట్లుగా సిట్ వద్ద వీడియో ఆధారాలు ఉన్నట్లుగా తెలుస్తోందని అన్నారు. అప్పట్లో చంద్రబాబుని ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసి, 53 రోజులు జైల్లో ఉంచినా ఆధారాలు చూపలేకపోయారని మండిపడ్డారు.. మద్యం స్కామ్ లో సిట్ ఆధారాలు సేకరించి అరెస్టులు చేస్తుందని వివరించారు ప్రజలు తనను ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాకూడదనే మనస్తత్వంలో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. రాకూడదనే మళ్లీ నేనే అధికారంలోకి వస్తానని జగన్ అంటున్నారని తీవ్రంగా విమర్శించారు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.





# వైఎస్ఆర్ విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయాలి

**లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం : షర్మిలా హెచ్చరిక**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై ఉన్న కోపాన్ని దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద చూపిస్తుందని ఏపీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప సేవలు చేశారని, పార్టీల రహితంగా ఆయన్ను అందరూ అభిమానించారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటుందని శుక్రవారం మీడియాకు వివరించారు. వైఎస్ ఆర్ విగ్రహాల మీద ఆ కోపాన్ని చూపిస్తుందని చెప్పారు. నందిగామ గాంధీ సెంటర్ లో మహానేత విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్యగా ఆమె పేర్కొన్నారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత మరణం తర్వాత గాంధీ సెంటర్ వద్ద నాటి ప్రభుత్వం అక్కడ వైఎస్ ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఆ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోండి. మాకేం అభ్యంతరం లేదని తెలిపారు. కానీ ఇదే సాకుగా చూపి విగ్రహాల మీద చేయి వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమం తప్పదని ఆమె హెచ్చరించారు.



# ట్రంప్ దెబ్బకు పతనమైన రొయ్యల ధరలు

● అమెరికాకు నిలిచిన ఎగుమతులు ● ట్రంప్ దెబ్బకు రొయ్యల రైతు కుదేలు ● యూరప్ దేశాలకు ఆక్వా ఎగుమతులు
● పంట మార్పిడిపై రైతులు ఆలోచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా అధ్యక్షులు ట్రంప్ మన దేశ ఎగుమతులపై సుంకాలు పెంచడంతో రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆక్వా ఉత్పత్తులపై ఇప్పటి వరకు ఉన్న 5 శాతం సుంకాన్ని అమెరికా 50 శాతానికి పెంచడంతో ఆ దేశానికి ఎగుమతులు నిలిచిపోయాయి. నిన్నమొన్నటి వరకు 20 కౌంట్ రొయ్యలు కిలో ధర రూ.640 వరకు ఉంది. అయితే ఆ దేశానికి ఎగుమతులు నిలిచిపోవడంతోపాటు దేశీయంగా మార్కెట్ పెద్దగా లేకపోవడం, ఇంకా యూరప్ దేశాలకు ఎగుమతులు ప్రారంభం కాకపోవడంతో కిలో రూ.590 వరకు తగ్గిపోయింది. పంట చేతికొచ్చే దశలో ధరలు తగ్గిపోవడంతో ఆక్వా రైతుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ట్రంప్ సుంకాల పెంపు ప్రారంభంలోనే ఆక్వా రైతుకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అధికారులను అప్రమత్తం చేశారు. దేశీయంగా మార్కెట్ ఉండే ప్రాంతాలను గుర్తించి, ఆ నగరాలు, పట్టణాలు, అక్కడి మార్కెటింగ్ పరిస్థితులపై అవగాహన కలిగించాలని ఆదేశాలు జారీ చేశారు.

**వ్యాపారుల దోపిడీ:** ట్రంప్ ప్రకటనను అడ్డుపెట్టుకొని కూడా వ్యాపారులు ధరల తగ్గిస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఇటీవల వరకూ 20 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.640 ఉండగా, ఇప్పుడు రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ ధర రూ.470, 40 కౌంట్ ధర రూ.380 ఉంది. వీటి ధర సగటున కిలోకు ధర రూ.40 పతనమైంది. ఈ లెక్కన రైతుకు టన్నుకు రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లుతోంది. వెనామీ రొయ్య వంద కౌంట్ రూ.250 నుంచి 220 కు పడిపోయింది. మన రాష్ట్రం నుంచి రొయ్యలు అమెరికాకు 20 నుంచి 30 శాతం ఎగుమతి అవుతున్నాయని ఆక్వా రైతులు తెలిపారు. ఎక్కువగా శాతం చైనా, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే చైనాకు కూడా ఎగుమతులు తగ్గిపోవడంతో యూరోప్ దేశాలకు రొయ్యలను ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**పంట మార్పిడిపై ఆలోచన :** కోస్తా ప్రాంతంలో ఆయువుపట్టుగా ఆక్వా సాగు ఉంది. ప్రస్తుతం ట్రంపు పెంచిన సుంకంతో ఆక్వా సాగు ఒడిదిడుల్లో పడే అవకాశాలు కనపడుతున్నాయి. సమీప భవిష్యత్ లో అమెరికా దేశం సుంకాలు తగ్గించే అవకాశాలు లేకపోవడంతో రొయ్యల రైతులు రానున్న సీజనులో పంట మార్పిడి చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

**ఇది సామాన్యుడిపై ఎలా పడుతుంది?**

ధరలు పెరగొచ్చు: మన వస్తువులు అమెరికాలో ఖరీదైతే, ఎగుమతులు తగ్గొచ్చు. దీనివల్ల మన దేశంలో ఉద్యోగాలు, వ్యాపారాలు దెబ్బతినొచ్చుఅందుకే ? యూరోప్, యూకేలాంటి దేశాలతో భారత ప్రభుత్వం కొత్త వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నది. దేశీయంగా సొంత ఉత్పత్తులను వాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**సుంకాలు అంటే?**

సుంకాలు అంటే వస్తువులు ఒక దేశం నుంచి మరో దేశానికి దిగుమతి (ఇంపోర్ట్) చేసినప్పుడు లేదా ఎగుమతి (ఎక్స్‌పోర్ట్) చేసినప్పుడు ప్రభుత్వం విధించే ఒక రకమైన పన్ను (టాక్స్). ఈ సుంకం వల్ల వస్తువుల ధర పెరుగుతుంది. ఉదాహరణకు, భారత్ నుంచి అమెరికాకు బట్టలు పంపితే, అమెరికా ప్రభుత్వం ఆ బట్టలపై సుంకం వేస్తే, అవి అక్కడ ఖరీదైనవి అవుతాయి. దీనివల్ల ఆ వస్తువులు కొనేవాళ్లు తగ్గొచ్చు, లేదా ఎగుమతి చేసే దేశానికి నష్టం రావచ్చు. సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్పాలంటే, సుంకం అంటే ఒక దేశం మన వస్తువులపై పెట్టే "అదనపు ఫీజు". ఇది వస్తువుల ధరను పెంచి, వ్యాపారాన్ని, ఉద్యోగాలను ప్రభావితం చేస్తుంది.

## క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయి-ఏపీ ఎస్పీ జోన్ కమాండెంట్

**స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పోటీలు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర రాష్ట్ర సచివాలయం వేదికగా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విజయవాడ జోన్ స్పోర్ట్స్ మీట్ ను ఏపీఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐజి బివి రామిరెడ్డి వారి ఆదేశముల మేరకు వాలీబాల్ మరియు బాడ్మింటన్ ఆటల పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకర్ రావు మాట్లాడుతూ ఈ జోన్ నందు ఉన్నటువంటి ఐదు యూనిట్లు అనగా ఏపీ సెక్రటేరియట్, ఏపీ హైకోర్టు విజయవాడ గాడ్స్ డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఇబ్రహీంపట్నం మరియు ఎయిర్పోర్ట్ గన్నవరం నుండి సిబ్బంది హాజరై వారి ప్రతిభను ఈ ఆటల పోటీలు నందు కనబరిచారని తెలిపారు. ఈ ఆటల పోటీలు దయనందిన జీవితంలో ఒత్తిడిని తగ్గిస్తాయని, వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. . రాష్ట్ర సచివాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.వి.ఎస్.ఎన్.మల్లికార్జున రావు మాట్లాడుతూ ఆటలు సమష్టి కృషిని, మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ ఆటల పోటీలకు ఇన్స్ట్రక్టర్ ఎం. వెంకటేశ్వర్లు మరియు ఎస్. రమణ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు

# విజ్ఞాన్స్ వర్సిటీ - హైదరాబాద్ ఐఐటీల మధ్య అవగాహన

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ – హైదరాబాద్లోని ఐఐటీ హైదరాబాద్ ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శుక్రవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఐటీ – హైదరాబాద్లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జీ. నరహరి శాస్త్రి తో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్మెంట్ ప్రాజెక్టను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్షాప్లు, సెమినార్లు మరియు ఇండస్ట్రీ%–%అకాడెమియా ఇంటరాక్షన్స్ను నిర్వహిస్తామన్నారు.

వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్షిప్ అవకాశాలను అందించడం, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులకు కొన్ని కోర్సులను ఐఐటీ – హైదరాబాద్ ఫ్యాకల్టీ బోధిస్తారని వెల్లడించారు. విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకులను ఫ్యాకల్టీ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్లు లేదా పరస్పర అంగీకారంతో ఏదైనా ఇతర శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరస్పర ఆసక్తికరమైన అత్యాధునిక రంగాల్లో విద్యా మరియు పరిశోధన సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, జాతీయ మరియు అంతర్జాతీయ పేటెంట్లను పొందేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా ఐఐటీ – హైదరాబాద్లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జీ. నరహరి శాస్త్రి మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే



ఈ ఒప్పందం లక్ష్యమన్నారు.కార్యక్రమంలో ఐఐటీ – హైదరాబాద్ బయో టెక్నాలజీ అధ్యాపక బృందం, విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలి

**నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : – అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.505 కోట్లలో సుమారు రూ. 300 కోట్లు విడుదల చేయకపోయిన విషయాన్ని అధికారులు వెల్లడించగా, ఇది సరికాదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ) ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సిఓఈలు ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, పప్పాయ, చీనీ, దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. అంతేకాకుండా, రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, తద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు మరియు విలువ జోడింపు అవకాశాలు కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యున్నతి మరియు ఉద్యానవన రంగ అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉండాలని, అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో ముందంజ వేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.



# పీడిస్తున్న జ్వరాలు - మంచం పట్టిన పల్లె సీమలు

● గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం ● ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు ● గ్రామాల్లో పెరుగుతున్న జ్వరాలు
● ఆస్పత్రులకు రోగుల తాకిడి ● పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం మార్పు వచ్చింది. పరిశుభ్రమైన తాగునీరు అందించడం లో అధికారులు విఫలమవుతున్నారు.. వీధుల్లో, ఇండ్ల పక్కన నీరు నిలిచి ఉంటోంది. ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉంటోంది. దీనివల్ల పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. పల్లెలు, పట్టణం అనే తేడా లేకుండాదోమలు దండయాత్ర చేస్తున్నాయి.. వర్షాకాలం కావటం వల్ల వాతావరణంలో పెద్ద ఎత్తున మార్పులు ఏర్పడి సీజనల్వ్యాధులువిజృభిస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, జిల్లాల వ్యాప్తంగా గ్రామాలు జ్వరాల బారిన పడుతున్నాయి. అనేక గ్రామాల్లో రోగులు మంచం ఎక్కుతున్నారు. అనేకమంది వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పల్లె, పట్టణం,, అనే తేడా లేకుండా అనేక ప్రజలు జ్వరాలతో బాధ పడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది., గుంటూరు నగరం తో పాటు అనేక మండల ప్రాంతాల్లో తరచూ వర్షాలు పడటం, తీవ్రంగా ఎండలు ఉండటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షం పడితే చాలు అనేక గ్రామాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచి దోమలు ,ఈగలకు నివాసాలుగా మారుతున్నాయి ప్రజలు వాపోతున్నారు. అనేక గ్రామాల్లో చిన్న పార్టీ వర్షం కురిసినా.రహదారులు బురద మయంగా మారుతున్నాయని గగ్గోలు పెడుతుంది.. దీంతో ఈ ప్రాంతాల్లో రాత్రి వేళ దోమలు చెలరేగిపోతూ వ్యాధులకుకారణమవుతోందిస్థానికులువాపోతున్నారు. . పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విష జ్వరాలు దాడి చేస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది.వైద్యాధికారులు,పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు వల్ల జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజలు రోగాలబారినపడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలతో జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఓపీ సంఖ్య పెరుగుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట,తెనాలి ప్రభుత్వ ,, ప్రైవేటు వైద్యశాలలకు సీజనల్ వ్యాధుల చికిత్స కోసం వస్తున్న వారే ఎక్కువ. జిల్లాలోని వివిధ పట్టణాల్లోని పీహెచ్సీలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఓపీ సంఖ్య పెరుగుతోంది. ఇదే పరిస్థితులు కొనసాగితే టైఫాయిడ్, మలేరియా కేసులు నమోదయ్యే అవకాశం ఉందని కొంతమంది వైద్యులుసూచిస్తున్నారు.. ప్రతిరెండుసంవత్సరాలకు ఒకసారి డెంగీ వైరస్లో మార్పులు జరుగుతాయని, ఈసారి డెంగీ కేసులు వస్తే మాత్రం కొంత ఆందోళన కలిగించే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. కాబట్టి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనివారుసూచిస్తున్నారు.

**ఓపీ పెరుగుతోంది..**

సీజనల్ వ్యాధులతో జిల్లా ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఒక అంచనా ప్రకారం 5 రోజుల కిందటి వరకు రోజూ 400 నుంచి 600 మంది ఆసుపత్రులకు వచ్చేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 800 వరకు పెరిగిందని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. వీరితో ఎక్కువ మంది తీవ్రమైన జ్వరం, డయేరియాతో బాధ పడుతున్న వారే. వీరిలో కొందరు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. మిగతా వారు మందులు తీసుకుని ఇళ్లకు వెళ్లిపోతున్నారు. కొంత మంది వైద్యశాలలు గ్రామాలకు దూరం అని భావించి వారు తమ గ్రామ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెళుతున్నారు. దీంతో ఆ ఆస్పత్రులకు కూడా రోగుల తాకిడి ఎక్కువగానే ఉంటోంది. ఇదే సమయంలో తమకు వచ్చింది సాధారణ జ్వరమా? లేక డెంగీ జ్వరమా అని ప్రజలు ఆందోళనచెందుతున్నారు.ఏదైనా గ్రామాల్లో పెద్ద ఎత్తున రోగాల బారిన పడితే అక్కడ నామమాత్రంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం పరిపాటిగా మారింది.

జిల్లాలో వర్షాలు అంతగా లేనప్పటికీ, తరచూ మబ్బు పట్టడం, విపరీతంగా ఎండలు కాయటం వంటి వాతావరణ పరిస్థితిలో మార్పు వల్ల ఈ రోగాలు వస్తున్నాయి.వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ స్థితి మీద ప్రజలు అవగాహన కల్పించాల్సి ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలి. జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇవేవీ జరగడం లేదు. కేవలం సమీక్షలతోసరిపెడుతున్నారు. పీహెచ్సీలకు వెళ్లిరావడం మినహా గ్రామాల్లో పరిస్థితిని అంచనా వేయలేకపోతున్నారు. చాలా గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో పైపులు పగిలిపోయి తాగునీరు కలుషితమై డయేరియా ప్రబలుతోంది. ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయడంలేదు.ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులుపట్టీపట్టనట్లువ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు నమోదైనప్పుడు మాత్రం హడావుడి చేసి... తమ తప్పు లేదని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు అధికారులు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నారు కూడా. దీనికి తోడు చాలా పీహెచ్సీల్లో వైద్యులు, సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చు.

గ్రామాల్లో ఇదీ పరిస్థితి.. గ్రామాల్లో అసలే అంతంత మాత్రంగా ఉన్న పారిశుధ్యం తరచూ కురిసే వర్షాలకు మరింత దిగజారింది. దీనితో పాటు అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని పలువురు చెబుతున్నారు . చాలా గ్రామాల్లో ఊరుకు నీరు బయటకు పోవడానికి డ్రైనేజీలు లేవు. దీంతో వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి వీధులు దుర్వాసన వెదజల్లుతున్నాయి. గుంతలమయమైన రోడ్లలో మురుగునీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. మరోపక్క ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం నిండిపోయింది. వీటన్నిటి వల్ల దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పరిస్థితి ఇలా ఉంటే సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీల్లో చేస్తున్న పనులు శూన్యమనే చెప్పాలి. దోమల నివారణ కోసం బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ వంటివి కూడా చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మేజర్ పంచాయతీల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులు, విష జ్వరాలను తరిమికొట్టవచ్చు.

**ముందు జాగ్రత్తలు లేవు ..**

ప్రతి సంవత్సరం సీజన్ మొదలు కాగానే వ్యాధులు సోకడం మామూలే. ఈ సంగతి వైద్యాధికారులకు తెలుసు. మామూలుగా ఆగస్టులో మొదలు కావాల్సిన సీజనల్ వ్యాధులు ఈసారి వర్షాలు ముందుగా కురియడంతో జూలైలోనేప్రారంభమయ్యాయి. దీనికి తగ్గట్లు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు కనిపించడం లేదు. దీనివల్ల జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయి. 2019 లో కొవిడ్ ఉండటంతో పరిసరాలు శుభ్రంగా ఉండటం, ప్రజలు గట్టిగా జాగ్రత్తలు తీసుకోవడంతో డెంగీ, మలేరియా కేసులు తక్కువగానమోదయ్యాయి.ఆతర్వాత కొవిడ్ తగ్గుముఖం పట్టడంతోమళ్లీకేసులుఎక్కువయ్యాయి. గత సంవత్సరం అతి తక్కువ డెంగీకేసులునమోదయ్యాయి. మలేరియా కేసులు స్వల్పంగానమోదయ్యాయి. ఇక ఈ సంవత్సరం ఇప్పటికే డెంగీ , మలేరియా కేసులు ఏమైనా ఉన్నాయో గుర్తించలేదు. ఇక జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల. వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ జ్వరాల సంగతి చెప్పనక్కర లేదు. పిల్లలు, పెద్దలు అందరూ జ్వరాల బారిన పడుతున్నారు. జిల్లాలోని పట్టణాల్లోని చిన్న పిల్లల ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి.

## శరవేగంగా నేతన్నల హామీల అమలు

**రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచే రాష్ట్ర చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానంతరంగా అత్యధిక ప్రజలు ఆధారపడిన రంగంగా చేనేత నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019–24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేనేత కష్టాలు పరిష్కరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తాటిపర్తిలో

● పటిష్ట భద్రతా ఏర్పాట్లు ● అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్..

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న పాడేరు లో జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా, విమాడుగుల మండలం, తాటిపర్తిలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేపట్టడానికి అనకాపల్లి జిల్లా పోలీసులు పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు.భద్రతా చర్యల భాగంగా, సోమవారం ఎ ఎస్ ఎల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్, నర్సీపట్నం ఆర్డీవో శ్రీ వి.వి. రమణ పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్ ప్రదేశం, కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక సదుపాయాలు, బారికేడింగ్, వైద్య సేవలు, రూట్ మ్యాప్ లభ్యత, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నియంత్రణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉపయోగించే అన్ని ప్రత్యేక భద్రతా ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు.అనకాపల్లి జిల్లా పోలీసులు అన్ని స్థాయిల్లో సమన్వయంతో పని చేస్తూ, ఫైర్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్, వీఐపీ మువ్మెంట్స్ వంటి విభాగాల్లో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్ ఆఫీసర్ ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, డీఎస్పీలు శ్రీమతి ఎం.శ్రావణి, పి.నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇ.ఇ, ఫైర్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్.బి సీఐ బాల సూర్యారావు,



కె.కోటపాడు సీఐ పైడిపునాయుడు, వి.మాడుగుల ఎస్సై నారాయణరావు తదితర అధికారులు పాల్గొన్నారు.తరువాత, తాటిపర్తి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ హెలిప్యాడ్, రహదారి మార్గాలు, మరియు ఇతర ముఖ్య ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.

## రాష్ట్ర వ్యవసాయ ప్రయోగశాలలు, పరీక్ష కేంద్రాలకు ఎన్ ఏ బీ ఎస్ గుర్తింపు

**వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నాణ్యత ప్రమాణాలను బలోపేతం చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా నెల్లూరు, బాపట్ల, కర్నూలు లోని ప్రయోగశాలలకు నేషనల్ ఆక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ సంస్థ గుర్తింపు లభించిందని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. బాపట్లలోని ఎరువుల నియంత్రణ ప్రయోగశాల, నెల్లూరులోని జీవ, సేంద్రీయ ఎరువుల నాణ్యత నియంత్రణ ప్రయోగశాల, కర్నూలులోని పురుగు మందుల పరీక్ష కేంద్రాలకు ఈ గుర్తింపు లభించిందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రయోగశాలలు తమ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రమాణాలతో నాణ్యత పరీక్షల రంగములో సామర్థ్యం మరియు ప్రమాణాలు నిరూపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించాయని తెలిపారు. దీని ద్వారా వ్యవసాయ వనరుల నాణ్యతపై రైతులకు నమ్మకం మరింత బలపడుతుంది అని , ఇది వ్యవసాయ ఉత్పాదకతలో నాణ్యతా ప్రమాణాలను స్థిరపరిచే దిశగా కీలక అడుగు అని తెలిపారు . బాపట్ల, నెల్లూరు మరియు కర్నూలు ప్రయోగశాలల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రశంసించారు. ఈ గుర్తింపును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ ప్రయోగశాలలను దశలవారీగా ఎన్ ఏ బీ ఎస్ గుర్తింపు పరిధిలోకి తీసుకురావాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం తీసుకుంది అని డిల్లీ రావు తెలిపారు.

# టీడీపీ గూటికి ఒంటిమిట్ట ఎంపీపీ, వైస్ ఎంపీపీ..

**పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



కడప : కడప జిల్లాలో రెండు జడ్పీటీసీ స్థానాలకు జరుగుతోన్న ఉప ఎన్నిక ఇప్పుడు హాట్ టాపిక్గా మారిపోయింది.. ఓవైపు పులివెందుల, మరో వైపు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు అటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఇటు కూటమి పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి.. అయితే, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ వైసీపీకి షాక్ తగిలినట్టు అయ్యింది.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒంటిమిట్ట ఎంపీపీ అక్కి లక్ష్మి దేవి, ఉప మండలాధ్యక్షురాలు గీతా.. తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరితోపాటు పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరగా, వారికి మంత్రి రాంప్రసాద్రెడ్డి.. టీడీపీ కండువాలు కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు.. విద్యావంతులు టీడీపీలోకి స్వచ్ఛందంగా వచ్చి చేరడం ఆనందంగా ఉందన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి.. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు టీడీపీ నేతలు, పార్టీ శ్రేణులు..ఒంటిమిట్ట మండలం, సాలాబాద్ గ్రామం, కాలనీల్లో జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించాం.. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవితో పాటు తిప్పల వెంకట కృష్ణారెడ్డి, చింతం శ్రీనివాసరెడ్డి కుటుంబాల ఆధ్వర్యంలో వైసీపీని వీడి పలువురు నేతలు టీడీపీలో చేరారని.. వీరందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ జడ్పీటీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగారని సోషల్ మీడియాలో వెల్లడించారు..

# రక్షణకు భరోసా

# రాఖీ

## తోబుట్టువుల ప్రేమానురాగాల తీపి వేడుక



**రక్షా బంధన్ పండుగను శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుడి మణికట్టుపై ప్రేమ, ఆప్యాయత రక్షిత దారాన్ని కట్టారు. సోదరీమణులు కూడా తమ సోదరుల దీర్ఘాయువు కోసం ప్రార్థిస్తారు. దీనికి బదులుగా, సోదరులు తమ ప్రియమైన సోదరీమణులను కాపాడతామని వాగ్దానం చేస్తారు. ఈసారి రక్షాబంధన్ పండుగను 9 ఆగస్టు 2025 న జరుపుకుంటారు. నిపుణులు విశ్వసిస్తే, రక్షాబంధన్ భద్ర ప్రభావంలో ఉంటుంది. . అయితే, పౌర్ణమి తిథి ఆగస్టు 8నే ప్రారంభమవుతున్నందున పండుగ తేదీపై కొద్దిగా గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో రాఖీ పండుగ ఎప్పుడు జరుపుకోవాలి, శుభ ముహూర్తం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.**

రక్షా బంధన్, రాఖీ అని కూడా పిలుస్తారు, ఇది హిందూ సంస్కృతిలో సోదరులు మరియు సోదరీమణుల మధ్య బంధాన్ని జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండుగను హిందూ మాసం శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు, ఇది సాధారణంగా ఆగస్టులో వస్తుంది.రాఖీ పండుగ సోదరీ సోదరుల ప్రేమకు ప్రతీకఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే జరుపుకునే ఈ పండుగ. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ ఒక్కరు జరుపుకుంటున్నారు. చిన్నా పెద్దా, పేద ధనిక తేడాలు లేకుండా అందరూ రాఖీని జరుపుకుంటారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారు.

**రాఖీ కడుతూ ఈ మంత్రాన్ని చదవాలి**

**"యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేనత్వామభిబధ్నామి రక్షే మా చల మా చల"**

**అర్థం: అత్యంత దయగల రాజు బలికి కట్టిన అదే పవిత్రమైన దారాన్ని నేను నీ మణికట్టుపై కడుతున్నాను. అది నిన్ను అన్ని కష్టాల నుండి శాశ్వతంగా కాపాడుతుంది.'**

### రక్షా బంధన్ చరిత్ర

**రాఖీ పండుగకు సంబంధించిన ప్రస్తావనలు:**

జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్త అయిన అలెగ్జాండర్ను చంపవద్దని రోక్సానా పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్ను చంపకుండా విడిచిపెడతాడు.

**హిందూ గ్రంథాలలో కూడా రక్షా బంధన్ గురించి అనేక కథనాలు ఉన్నాయి:**

అలాంటి ఒక కథలో ఇంద్రుని భార్య శచి, బలి అనే రాక్షసుడితో జరిగిన యుద్ధంలో ఇంద్రుడిని రక్షించడానికి అతని మణికట్టు చుట్టూ ఒక దారం కట్టడం ఉంటుంది. ఈ కథ పురాతన భారతదేశంలో పవిత్ర దారాలను ఉపయోగించారని సూచిస్తుంది, ఇవి యుద్ధానికి వెళ్ళే పురుషులకు రక్షణ కల్పిస్తాయి, మరియు అన్నదమ్ముల సంబంధానికి మాత్రమే పరిమితం కాదు.

భాగవత పురాణం మరియు విష్ణు పురాణం నుండి మరొక పురాణం విష్ణువు బలి రాజును ఓడించి మూడు లోకాలను జయించిన తరువాత, బలి రాజు విష్ణువును తన రాజభవనంలో నివసించమని ఎలా అభ్యర్థిస్తాడో వివరిస్తుంది.

విష్ణువు భార్య లక్ష్మీదేవి ఈ ఏర్పాటును అంగీకరించదు మరియు రాజు బలికి రాఖీ కట్టి, అతన్ని తన సోదరుడిగా చేస్తుంది. ఈ సంజ్ఞకు ముగ్ధుడైన రాజు బలి ఆమెకు ఒక కోరికను తీరుస్తాడు మరియు లక్ష్మి విష్ణువును ఇంటికి తిరిగి రమ్మని అడుగుతుంది.

మరొక కథలో, గణేష్ సోదరి దేవి మానస, రక్షా బంధన్ నాడు అతనిని సందర్శించి అతని మణికట్టుకు రాఖీ కడుతుంది. ఇది గణేష్ కుమారులు శుభ్ మరియు లాభ్ లకు స్ఫూర్తినిస్తుంది, వారు రక్షా బంధన్ వేడుకలో పాల్గొనాలని కోరుకుంటారు కానీ సోదరి లేకుండా ఒంటరిగా ఉన్నట్లు భావిస్తారు. వారు గణేష్ ను తమకు సోదరిని ఇవ్వమని ఒప్పిస్తారు, దీని ఫలితంగా సంతోషి మాత సృష్టి జరుగుతుంది. అప్పటి నుండి, ముగ్గురు తోబుట్టువులు ప్రతి సంవత్సరం కలిసి రక్షా బంధన్ జరుపుకుంటారు.



రక్షా బంధన్ చరిత్ర పురాతన కాలం నాటిది, హిందూ పురాణాలలో మూలాలు ఉన్నాయి. ఈ పండుగతో ముడిపడి ఉన అత్యంత ప్రసిద్ధ ఇతిహాసాలలో ఒకటి శ్రీకృష్ణుడు మరియు ద్రౌపది కథ. రక్షా బంధన్ సమయంలో కృష్ణుడు మరియు ద్రౌపది ఒక ముఖ్యమైన క్షణాన్ని పంచుకుంటారు. యుద్ధంలో కృష్ణుడి వేలుకు గాయమైనప్పుడు, ద్రౌపది తన చీర ముక్కను చింపి అతని గాయానికి కట్టు కట్టుతుంది. ఆమె ప్రేమకు ముగ్ధుడైన కృష్ణుడు ఆమె దయకు ప్రతిఫలం ఇస్తానని వాగ్దానం చేస్తాడు. తరువాత, ఒక క్లిష్టమైన సమయంలో ద్రౌపదికి సహాయం చేయడం ద్వారాకృష్ణుడు తన వాగ్దానాన్ని నెరవేరుస్తాడు

అదనంగా, మహాభారతంలో, ద్రౌపది కృష్ణుడు యుద్ధంలో పోరాడటానికి బయలుదేరే ముందు అతనికి రాఖీ కడుతుంది. అదేవిధంగా, పాండవుల తల్లి కుంతి, తన మనవడు అభిమన్యు తన సొంత యుద్ధానికి బయలుదేరే ముందు అతనికి రాఖీ కడుతుంది. ఈ కథలు రక్షా బంధన్తో ముడిపడి ఉన్న గొప్ప సాంస్కృతిక ప్రాముఖ్యతను మరియు విభిన్న కథనాలను హైలైట్ చేస్తాయి, జీవసంబంధమైన సంబంధాలకు అతీతంగా ఉన్న ప్రేమ మరియు రక్షణ యొక్క లోతైన బంధాలను ప్రదర్శిస్తాయి

### రక్షాబంధన్ 2025: తేదీ, సమయం



ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున రక్షాబంధన్ జరుపుకుంటారు. అయితే ఈసారి పౌర్ణమి తిథి ఆగస్టు 8న మధ్యాహ్నం 2:12 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 9న మధ్యాహ్నం 1:24 గంటలకు ముగుస్తుంది. రాఖీ కట్టడా నికి శుభ ముహూర్తం ఆగస్టు 9న ఉదయం 5:47 నుంచి మధ్యాహ్నం 1:24 వరకు ఉంది. ఈ శుభముహూర్తం మొత్తం 7 గంటల 37 నిమిషాల పాటు ఉంటుంది.

### రక్షా బంధన్ ఆచారాలు

రక్షా బంధన్ ఆచారాలు సరళమైనవి అయినప్పటికీ అర్థవంతమైనవి. పండుగ రోజున, సోదరీమణులు రాఖీ, రోలి, బియ్యం గింజలు, స్వీట్లు మరియు దియా వంటి ముఖ్యమైన వస్తువులతో థాలీని తయారు చేస్తారు. హారతి చేసిన తర్వాత, వారు తమ సోదరుల నుదిటిపై తిలకం వేసి రాఖీని కడతారు.సోదరీమణులు ఆరతి చేయడం ద్వారా ఆచారాన్ని ప్రారంభిస్తారు, వారి సోదరుల ముందు దీపాన్ని వృత్తాకార కదలికలలో సున్నితంగా ఊపుతూ మరియు వారి నుదిటిపై రోలి తిలకంతో అలంకరించుకుంటారు. దీని తరువాత, వారు తమ సోదరుల మణికట్టు చుట్టూ రాఖీని సున్నితంగా కట్టి, వారి శ్రేయస్సు మరియు శ్రేయస్సు కోసం హృదయపూర్వక ప్రార్థనలు చేస్తారు. ప్రతిగా, సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందజేస్తారు, వారి ఆప్యాయతకు ప్రతీకగా మరియు అన్ని సవాళ్ల నుండి వారిని రక్షించడానికి ప్రతిజ్ఞ చేస్తారు. పూజా విధి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పరుస్తుంది, తోబుట్టువుల బంధాన్ని బలపరుస్తుంది మరియు ప్రేమ మరియు సంరక్షకత్వానికి ఆనందోత్సాహాలుగా రక్షా బంధన్ యొక్క లోతైన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది

### రాఖీ యొక్క ప్రతీక

రాఖీ అనేది సోదరులు మరియు సోదరీమణుల మధ్య బంధానికి చిహ్నం. ఇది తన సోదరుడి శ్రేయస్సు కోసం సోదరి ప్రేమ మరియు ప్రార్థనలను, అలాగే తన సోదరిని రక్షించి, ఆదుకుంటానని సోదరుడు చేసిన వాగ్దానాన్ని సూచిస్తుంది.

### ఆధునిక కాలంలో రక్షా బంధన్

ఆధునిక కాలంలో, రక్షా బంధన్ కొత్త సంప్రదాయాలు మరియు ఆచారాలను చేర్చడానికి పరిణామం చెందింది. సాంకేతికత రాకతో, దూరం కారణంగా విడిపోయిన తోబుట్టువులు ఇప్పుడు వీడియో కాల్స్ మరియు ఆన్లైన్ బహుమతి ఇవ్వడం ద్వారా కలిసి పండుగను జరుపుకోవచ్చు. ఈ పండుగ మరింత అందరినీ కలుపుకుని పోయింది, ప్రజలు తరచుగా సన్నిహితులు లేదా బంధువులతో రాఖీ దారాలను కట్టుకుంటారు, ఇది రక్షణ మరియు ప్రేమ బంధాన్ని సూచిస్తుంది.

### రక్షా బంధన్ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యత

రక్షా బంధన్ భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం మరియు దేశవ్యాప్తంగా గొప్ప ఉత్సాహం మరియు ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ పండుగ కుటుంబాలు కలిసి వచ్చి తమ బంధాలను బలోపేతం చేసుకోవడానికి ఒక అవకాశం. తోబుట్టువులు తిరిగి కలుసుకోవడానికి మరియు ఒకరిపై ఒకరు తమ ప్రేమ మరియు నిబద్ధతను పునరుద్ఘాటించుకోవడానికి కూడా ఇది ఒక సమయం.

### రక్షా బంధన్ కుటుంబ విలువలు

రక్షా బంధన్ అనేది కుటుంబ విలువలు మరియు తోబుట్టువుల సంబంధాల ప్రాముఖ్యతను జరుపుకునే వేడుక. సోదరులు మరియు సోదరీమణులు ఒకరి జీవితాల్లో ఒకరు పోషించే పాత్రను మరియు ఈ సంబంధాలను పెంపొందించుకోవడం మరియు అభినందించడం యొక్క ప్రాముఖ్యతను ఈ పండుగ నొక్కి చెబుతుంది. రక్షా బంధన్ జరుపుకోవడం ద్వారా, కుటుంబాలు తమ బంధాలను బలోపేతం చేసుకోవచ్చు మరియు ప్రేమ, గౌరవం మరియు బాధ్యత విలువలను బలోపేతం చేసుకోవచ్చు.రక్షా బంధన్ అనేది సోదరులు మరియు సోదరీమణుల మధ్య బంధాన్ని జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఇది ప్రేమ, రక్షణ మరియు తోబుట్టువుల సంబంధాల వేడుక, మరియు ఇది కుటుంబ విలువలు మరియు సంబంధాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మనం రక్షా బంధన్ జరుపుకునేటప్పుడు, మన తోబుట్టువులు మరియు కుటుంబ సభ్యులతో మన సంబంధాలను పెంపొందించుకోవడం మరియు అభినందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తాము.

### రక్షా బంధన్ ప్రాముఖ్యత



రక్షా బంధన్ అనేది సోదరులు మరియు సోదరీమణుల మధ్య పవిత్ర బంధానికి ఒక వేడుక. ఈ పండుగ తోబుట్టువుల సంబంధాల ప్రాముఖ్యతను మరియు సోదరులు మరియు సోదరీమణులు ఒకరి జీవితాల్లో ఒకరు పోషించే పాత్రను నొక్కి చెబుతుంది. ఈ రోజున, సోదరీమణులు తమ సోదరుల మణికట్టు చుట్టూ రాఖీ (పవిత్ర దారం) కడతారు, ఇది వారి సోదరుల శ్రేయస్సు కోసం వారి ప్రేమ మరియు ప్రార్థనలను సూచిస్తుంది. ప్రతిగా, సోదరులు తమ సోదరీమణులను రక్షించి, ఆదుకుంటామని ప్రతిజ్ఞ చేస్తారు. తోబుట్టువుల సంబంధాల ప్రాముఖ్యతను మరియు సోదరులు మరియు సోదరీమ ణులు ఒకరి జీవితాల్లో ఒకరు పోషించే పాత్రను గుర్తుచేసేది కూడా రాఖీ.ఈ పండుగ ప్రేమ, గౌరవం మరియు సంబంధాలలో బాధ్యత యొక్క ప్రాముఖ్యతను కూడా హైలైట్ చేస్తుంది.

### భద్రలో రాఖీ ఎందుకు కట్టరు?

రక్షాబంధన్ నాడు భద్ర కాలంలో రాఖీ కట్టకూడదు. దీని వెనుక ఒక పౌరాణిక కథ కూడా ఉంది. భద్ర కాలంలో లంకాపతి రావణుని సోదరి అతని మణికట్టుకు రాఖీ కట్టిందని, అది ఒక సంవత్సరంలోనే నాశనమైందని చెబుతారు. భద్ర శని దేవుడి సోదరి అని చెబుతారు. భద్రలో ఎవరు ఏ శుభకార్యమైనా, శుభకార్యాలు చేసినా దాని ఫలితాలు అశుభం కలుగుతాయని భద్రుడు బ్రహ్మదేవుని నుండి శాపాన్ని పొందాడు.

### అదనపు వాస్తవాలు

– మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.– ఆధునిక కాలంలో ఈ పండుగ మరింత అందరినీ కలుపుకుని పోయింది, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకుంటారు.భారతదేశ పండుగ రక్షా బంధన్కు ప్రత్యేక స్థానం ఉంది. రక్షా బంధన్ ఉత్సవాలు భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ వైవిధ్యాలను ప్రదర్శిస్తాయి. ఉదాహరణకు, మహారాష్ట్రలో, రక్షా బంధన్తో పాటు, సముద్ర దేవత వరుణుడిని గౌరవించడానికి అంకితం చేయబడిన 'నరాలి పూర్ణిమ' ను జరుపుకుంటారు. కొన్ని ఉత్తర భారత ప్రాంతాలలో, సోదరీమణులు ఈ ఆచారాన్ని తమ అన్నదమ్ములకు విస్తరించి, వారిని పవిత్ర దారాలతో అలంకరిస్తారు. రక్షా బంధన్ను భారతదేశంలో ప్రధానంగా జరుపుకున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సమాజాలు కూడా దీనిని పాటిస్తాయి. దీని ప్రజాదరణ వివిధ దేశాలలో దీనికి గుర్తింపును తెచ్చిపెట్టింది. రాఖీ వేడుకలు రక్త సంబంధాలకు మించి విస్తరించాయి. ప్రజలు సన్నిహితులకు, బంధువులకు, పొరుగూరికి కూడా రాఖీలు కడతారు, రక్షణ మరియు ప్రేమ బంధాన్ని నొక్కి చెబుతారు.శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగను మన దేశ వ్యాప్తంగా సోదరులు సోదరీమణులు తమ మధ్య ఉన్న ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకుంటారు. మానవ సంబంధాల మెరుగుదలకు, సమాజంలో ప్రస్తుతం అవసరంగా మారిన మానవ విలువలకు రాఖీ పండుగ అద్దం పడుతుంది. రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్యనే జరుపుకోవాలని లేదు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారు ఒకరికి ఒకరు అండగా ఉన్నామని చెప్పవచ్చు.

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి , జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**

సూర్య
స్పోర్ట్స్
విజయవాడ
శనివారం
9 ఆగస్టు 2025


# వర్క్లోడ్ మేనేజ్మెంట్ పనికిమాలిన వ్యవహారం: సందీప్ పాటిల్ ఫైర్



టీమిండియాను ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్ సందీప్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నవతరం ఆటగాళ్లంతా పనిభారం అంటూ సాకులు చూపడం సరికాదని విమర్శించాడు. ఆధునిక క్రికెట్లో కెప్టెన్, హెడ్కోచ్ కంటే ఫిజియోలకే ఎక్కువ ప్రాముఖ్యం దక్కుతోందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. కాగా ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీ ఆడేందుకు టీమిండియా ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఆతిథ్య జట్టుతో ఆద్యంతం రసవత్తరంగా సాగిన ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్ను గిల్ సేన 2-2తో సమంగా ముగించింది.

**బుమ్రా మూడే ఆడాడు :** అయితే, ఈ సిరీస్లో ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగా.. అతడిని కేవలం మూడు టెస్టుల్లోనే ఆడించారు. పనిభారం తగ్గించుకునే క్రమంలో బుమ్రా కీలక సమయంలో.. కీలక మ్యాచ్లకు దూరం కావాల్సి వచ్చింది. సిరీస్ డ్రా అయింది కాబట్టి సరిపోయింది గానీ.. లేదంటే బుమ్రాతో పాటు మేనేజ్మెంట్పై విమర్శల దాడి మరింత ఎక్కువయ్యేది.

ఈ నేపథ్యంలో వర్క్లోడ్ మేనేజ్మెంట్ గురించి క్రికెట్ వర్గాల్లో చర్చ నడుస్తుండగా.. టీమిండియా మాజీ చీఫ్ సెలక్టర్ సందీప్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

**అతడే డిసైడ్ చేస్తాడా?**

"అసలు బీసీసీఐ ఇలాంటి వాటికి ఎలా అంగీకరిస్తుందో నాకైతే అర్థం కావడం లేదు. కెప్టెన్, హెడ్కోచ్ కంటే వీరికి ఫిజియోనే అత్యంత ముఖ్యమైన వ్యక్తి అయ్యేలా ఉన్నాడు. అసలు సెలక్టర్లు ఏం చేస్తున్నారు?

సెలక్షన్ కమిటీ సమావేశాల్లో వీరితో కలిసి ఫిజియో కూడా కూర్చుంటాడా ఏమిటి?. ఎవరి వర్క్లోడ్ ఎంత? ఎవరు ఆడాలని అతడే డిసైడ్ చేస్తాడా?" అని 1983 వన్డే వరల్డ్కప్ విన్నర్ సందీప్ పాటిల్ అసహనం వ్యక్తం చేశాడు.

**పనికిమాలిన వ్యవహారం :** అదే విధంగా.. "వర్క్లోడ్ మేనేజ్మెంట్ అనేదే ఓ పనికిమాలిన వ్యవహారం. ఆటగాళ్లు ఫిట్గా ఉన్నారా? లేదంటే అన్ఫిట్?.. ఈ రెండిటి ఆధారంగానే జట్ల ఎంపిక ఉండాలి. అంతేగానీ.. ఈ వర్క్లోడ్ బిజినెస్ను పట్టించుకోకూడదు.మా రోజుల్లో అయితే ఫ్యాన్సీ స్ట్రోక్స్ ఆడేందుకు ప్రయత్నించినా సునిల్ గావస్కర్ తిట్టేవాడు. అయితే, రోజులు మారాయి. కానీ ఈ నవతరం క్రికెటర్లు తరచూ మ్యాచ్లు మిస్ కావడాన్ని నేను జీర్ణించుకోలేకపోతున్నా" అని సందీప్ పాటిల్ మిడ్-డేతో పేర్కొన్నాడు.

# సంజూ సీఎస్కెలోకి, అశ్విన్ రాయల్స్కు? ఐపీఎల్ ట్రేడ్ రూమర్స్ హీట్



ఐపీఎల్-2026 సీజన్ ఆరంభానికి ముందే ట్రేడింగ్ రూపంలో జట్లలో భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు సంజూ శాంసన్. రాజస్తాన్ రాయల్స్కు కెప్టెన్గా రాణించిన ఈ కేరళ బ్యాటర్.. వచ్చే ఎడిషన్లో ఈ ఫ్రాంఛైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాను ఫిట్గా ఉన్నా రియాన్ పరాగ్ కు కెప్టెన్సీ ఇవ్వడం, మెగా వేలంలో జోస్ బట్లర్ను విడిచిపెట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో సంజూ.. రాయల్స్ను వీడేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడు చెన్నై సూపర్ కింగ్స్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**సీఎస్కేకు అశ్విన్ఆగుడ్బై?**

ఈ క్రమంలో తెరమీదకు వచ్చిన మరో ఆసక్తికర వార్త ఇందుకు బలం చేకూరుస్తోంది. టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (జఅఎష్టుుఅసతీఖఅ ాంప్త్రఙఅఅ).. తనను విడిచిపెట్టమని సీఎస్కేను కోరాడని దాని సారాంశం. దీనిని బట్టి సీఎస్కే అశూను రాయల్స్కు ఇచ్చి.. వారి నుంచి సంజూను ట్రేడ్ చేసుకోనుందనే ప్రచారం ఊపందుకుంది.కాగా 2009లో అశ్విన్ సీఎస్కేతోనే తన ఐపీఎల్ కెరీర్ ఆరంభించాడు. ఆ తర్వాత రైజింగ్ పుణె సూపర్జెయింట్ (ఇప్పుడు మనుగడలో లేదు), పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్కు ఆడాడు. ఇక 2022లో రాజస్తాన్ రాయల్స్లో చేరిన అశ్విన్.. గతేడాది వరకు అక్కడే విజయవంతంగా కొనసాగాడు.అయితే, ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు రాయల్స్ అతడిని విడుదల చేయగా.. సీఎస్కే రూ. 9.75 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ.. ఈ సీజన్లో అశ్విన్కు తొమ్మిది మ్యాచ్లలో ఆడే అవకాశం మాత్రమే దక్కింది. అయితే, అందులోనూ అతడు నిలకడగా రాణించలేకపోయాడు. కేవలం ఏడు వికెట్లు మాత్రమే తీయగలిగాడు.

**వేరే జట్టుకు మారతాడా?**

యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు ఇచ్చే క్రమంలో మేనేజ్మెంట్ అశూను పలు మ్యాచ్లలో బెంచ్కే పరిమితం చేసింది. ఈ నేపథ్యంలో 38 ఏళ్ల ఈ రైటార్మ్ ఆఫ్బ్రేక్ స్పిన్నర్ సీఎస్కేను వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే, రాయల్స్ అతడిని తిరిగి తీసుకుంటుందా? లేదంటే వేరే జట్టుకు మారతాడా? అనేది త్వరలోనే తెలుస్తుంది. కాగా ఐపీఎల్లో అశ్విన్ మొత్తంగా 220 మ్యాచ్లు ఆడి 187 వికెట్లు కూల్చాడు.ఇక గతేడాది ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడే అశూ అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. టీమిండియా తరఫున 106 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20 మ్యాచ్లు ఆడిన ఈ చెన్నై ప్లేయర్.. టెస్టుల్లో 537, వన్డేల్లో 156, టీ20లలో 72 వికెట్లు కూల్చాడు. ఆయా ఫార్మాట్లలో వరుసగా 3503, 707, 184 పరుగులు సాధించాడు.

# నకిలీ సర్టిఫికెట్లతో పోటీలు: 11 మంది రెజ్లర్లకు డబ్ల్యూ ఎఫ్ఐ సస్పెన్షన్




న్యూఢిల్లీ: నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) కన్నెర్ర చేసింది. 11 మంది రెజ్లర్లపై సస్పెన్షన్ వేటు వేసింది. కొందరు రెజ్లర్లు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) జారీ చేసినట్లుగా నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలతో వయో విభాగాల టోర్నీలో పాల్గొనేందుకు చూస్తున్నారు. దీనిపై విచారణ చేపట్టగా కొందరు కావాలని పుట్టిన ఏడాదిలోపు కాకుండా చాలా ఆలస్యంగా ఎంసీడీలో జనన నమోదు చేస్తున్నారు. తద్వారా తక్కువ వయస్సు విభాగంలో లబ్ధి పొందాలని చూస్తున్నారు. విచారణలో జనన నమోదు చేసుకున్న వారిలో కొందరు ఉద్దేశ పూర్వకంగానే ఆలస్యంగా దరఖాస్తు చేసుకున్నారని తేలడంతో డబ్ల్యూఎఫ్ఐ 11 మందిపై సస్పెన్షన్ వేటు వేసింది. సక్ష్యం, మనుజ్, కవిత, అన్ను, అరుశ్ రాణా, శుభమ్, గౌతమ్, జగ్రూప్ ధన్కర్, నకుల్, దుష్యంత్, సిద్ధార్థ్ బలియాన్లపై నిషేధం విధించారు. ప్రత్యేకించి రెజ్లింగ్లో రెండు రకాల నకిలీ పత్రాలు సమాఖ్యకు తలనొప్పిగా మారాయి. ఇందులో మొదటిది తప్పుడు వయో ధ్రువీకరణ కాగా... రెండోది ఒక ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ పత్రాలతో స్థానికత నిబంధనకు విరుద్ధంగా పోటీపడటం. హరియాణాలో రెజ్లింగ్కు విపరీతమైన పోటీ ఉంటుంది. కుప్పలుతెప్పలుగా ఉన్న అఖాడాల నుంచి వందల సంఖ్యలో రెజ్లర్లు తయారవుతారు.

కానీ వీరంతా జాతీయ పోటీల్లో పాల్గొనాలంటే రాష్ట్రం తరఫున గట్టి పోటీ ఉంటుంది. చాలామందికి అవకాశాలు రావు. దీంతో హరియాణా రెజ్లర్లు పక్క రాష్ట్రాలకు చెందిన రెజ్లర్లుగా నకిలీ పత్రాలు సృష్టించి పోటీల్లో పాల్గొంటారు. ప్రతి క్రీడలోనూ వయో విభాగాలు, జూనియర్ టోర్నీల్లో నకిలీ సర్టిఫికెట్ల బెడద వేధిస్తోంది. దీనివల్ల అర్హులైన పిన్న వయస్కులు నష్టపోతున్నారు.

క్రీడా శాఖకు రెజ్లర్ తండ్రి ఫిర్యాదు హరియాణాకు చెందిన ఇషిక రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఢిల్లీ తరఫున పోటీపడింది. దీనిపై ఢిల్లీ రెజ్లర్ రితిక తండ్రి నీరజ్ కుమార్ కేంద్ర క్రీడాశాఖకు ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. స్థానికత నిబంధనలకు విరుద్ధంగా ఇషికను 53 కేజీల కేటగిరీలో ఢిల్లీ తరఫున పోటీపడేందుకు అనుమతించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇషిక నివాస ధ్రువీకరణ పత్రాలను ఆ ఫిర్యాదుకు జతచేసినట్లు ఆయన చెప్పారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని నీరజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# కెనడియన్ టీనేజర్ విక్టోరియా ఎంబోకోపై ఒసాకాకు షాక్ ఓటమి, మొదటి టైటిల్ కైవసం



కెనడియన్ టీనేజర్ విక్టోరియా ఎంబోకో గురువారం నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన నవోమి ఒసాకాను 2-6, 6-4, 6-1 తేడాతో ఓడించి, తన మొదటి టైటిల్తో కెనడియన్ ఓపెన్లో అద్భుత విజయాన్ని సాధించింది. 18 ఏళ్ల ఎంబోకో మరియు ఆమె మొదటి ఫైనల్లో ఆడుతున్న ఆమె, 2021 ఆస్ట్రేలియన్ ఓపెన్ తర్వాత ఒసాకాకు తన మొదటి టూర్-లెవల్ టైటిల్ను నిరాకరించింది, 2024 ప్రారంభంలో ప్రసూతి సెలవు నుండి తిరిగి వచ్చినప్పటి నుండి స్థిరత్వాన్ని కనుగొనడంలో ఇబ్బంది పడుతున్న 27 ఏళ్ల జపనీస్ స్టార్ను ఓడించింది. సీజన్ను ప్రారంభించడానికి టాప్ 300 వెలుపల ర్యాంక్లో ఉన్న మరియు వారంలోకి ప్రవేశించిన 85వ స్థానానికి చేరుకున్న ఎంబోకో, ఇప్పుడు ప్రపంచంలో 34వ స్థానానికి ఎదుగుతారని అంచనా. 11,000 మంది సెంటర్-కోర్ట్ ప్రేక్షకులను ఉత్సాహపరిచే ముందు, ఆమె తన తొమ్మిది బ్రేక్ పాయింట్లలో ఎనిమిదింటిని మార్చుకుంది, గ్రాండ్ స్లామ్ విజేతపై వారంలో ఆమె నాలుగో విజయాన్ని సాధించింది.ఆమె రెండవ రౌండ్లో మాజీ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ సోఫియా కెనిన్ను ఓడించి, నాల్గవ రౌండ్లో ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ కోకో గౌఫ్ను ఓడించి, మాజీ వింబుల్డన్ విజేత ఎలెనా రైబాకినాపై సెమీఫైనల్ విజయానికి దారితీసే క్రమంలో మ్యాచ్ పాయింట్ను కాపాడింది."ఇది ఇప్పుడు నమ్మశక్యం కానిదిగా అనిపిస్తుంది" అని ఎంబోకో అన్నారు, "రోజు ఎలా గడిచిందో పదాలు నిజంగా వర్ణించలేవు" అని అన్నారు. సెమీఫైనల్లో ఆమె గాయపడిన కుడి మణికట్టుపై %వీ=×%తో ఇది ప్రారంభమైంది మరియు ఆమె చిన్ననాటి హీరోలలో ఒకరిపై ఆకస్మిక విజయంతో మరియు ఆమెను హృదయపూర్వకంగా తీసుకున్న అభిమానుల నుండి చివరి ప్రశంసలతో ముగిసింది."నేను ఆ విజయ క్షణం పొందినప్పుడు మరియు చాలా మంది నిలబడి నన్ను ఉత్సాహపరిచినప్పుడు, అది ఒక రకమైన అవాస్తవిక అనుభవం అని నేను అనుకుంటున్నాను" అని ఎంబోకో అన్నారు. "ఇలాంటిది ఇంత అకస్మాత్తుగా వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.

"మీ కలలు మీరు అనుకున్నదానికంటే దగ్గరగా ఉన్నాయని ఇది రుజువు చేస్తుందని నేను భావిస్తున్నాను." వింటేజ్ పవర్ మరియు ఖచ్చితత్వాన్ని ప్రదర్శించిన ఒసాకా, మొదటి సెట్లో తన అనుభవం లేని ప్రత్యర్థికి ఉపాయాలు చేయడానికి తక్కువ స్థలాన్ని ఇచ్చింది, 3-0 ఆధిక్యానికి చేరుకునే మార్గంలో ప్రారంభ బ్రేక్ను పొందింది మరియు సెట్లో 22 అన్ఫోర్స్ ఎర్రర్లను కలిగి ఉన్న ఎంబోకో, రెండు ఫోర్హ్యాండ్లను మిస్ఫైర్ చేసి తన సర్వ్ను రెండవసారి వదులుకున్నప్పుడు సెట్ను జేబులో వేసుకుంది.ఏడు సర్వ్ బ్రేక్లను కలిగి ఉన్న రెండవ సెట్లో ఎంబోకో ఆటుపోట్లను తిప్పికొట్టింది. ఎంబోకో ఒత్తిడిని పెంచడంతో ఒసాకా దిగ్భ్రాంతి చెందింది, కెనడియన్ క్రీడాకారిణి ఆమె లవ్ను 5-2 ఆధిక్యం కోసం బ్రేక్ చేసింది.అయితే, సెట్ కోసం సర్వ్ చేస్తున్నప్పుడు, ఎంబోకో మూడు డబుల్ ఫాల్ట్లను చేసి విరిగిపోయింది. ఒసాకా లవ్ను హోల్డ్ ఎట్ లవ్తో రిప్రైవ్ను సద్వినియోగం చేసుకుంది, కానీ తదుపరి గేమ్లో ఒసాకా ఫోర్హ్యాండ్ సెట్ పాయింట్పై లాంగ్ ఎట్ చేసినప్పుడు ఎంబోకో సెట్ను కైవసం చేసుకుంది.ఒసాకా నిరాశకు గురైనట్లు కనిపించింది, ఆమె లవ్ వద్ద విరిగిపోయింది మూడవ సెట్ను తెరవండి.మ్యాచ్లో 13 డబుల్ ఫాల్ట్లు చేసిన ఎంబోకో, బ్రేక్ను ఏకీకృతం చేయలేకపోయింది.కానీ ఒసాకా మూడవ గేమ్లో మళ్ళీ తాడులపైకి వచ్చింది, బ్రేక్ పాయింట్పై తన మొదటి సర్వ్ను కోల్పోయిన తర్వాత నిరాశతో బంతిని ఆకాశం వైపు బ్యాటింగ్ చేయమని హెచ్చరిక జారీ చేసింది - ఆమె మరొక తప్పు ఫోర్హ్యాండ్తో దానిని వదులుకుంది.దీనితో ఎంబోకో వరుసగా ఐదు గేమ్ల పరుగు ప్రారంభమైంది.ఇద్దరు ఆటగాళ్లకు విజేతలు రావడం కష్టమని నిరూపించబడింది మరియు కెనడియన్ క్రీడాకారిణి 3-1 ఆధిక్యం కోసం నాలుగు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసినప్పుడు, ఒసాకా ఎక్కాల్సిన పర్వతం ఉంది, అది చివరికి చాలా నిటారుగా నిరూపించబడింది.మ్యాచ్ పాయింట్పై ఒసాకా నెట్లోకి బ్యాక్హ్యాండ్ను కొట్టినప్పుడు, "అల్లెజ్ విక్కీ" అనే నినాదాలతో ఆమెకు మద్దతు ఇచ్చిన ప్రేక్షకులు మరోసారి ప్రశంసలు కురిపించడంతో ఎంబోకో కోర్టులోకి దిగింది.ప్రపంచంలో 49వ ర్యాంక్లో ఉన్న టోర్నమెంట్లోకి వచ్చిన ఒసాకా, కోచింగ్ షేక్అప్ తర్వాత మాంట్రియల్లో ఉత్సాహంగా కనిపించింది. కానీ ఎంబోకో ఈ మ్యాచ్ కోసం వైదొలగడంతో ఆమె తన సానుకూల వైఖరిని కొనసాగించలేకపోయింది. విజయం."ఇది కొంత ఫన్నీగా ఉంది. ఈ ఉదయం నేను చాలా కృతజ్ఞుడను. నా భావోద్వేగాలు ఎందుకు అంత త్వరగా మారిపోయాయో నాకు తెలియదు, కానీ ఫైనల్లో ఆడినందుకు నేను సంతోషంగా ఉన్నాను" అని ఆమె చెప్పింది."విక్టోరియా నిజంగా బాగా ఆడిందని నేను అనుకుంటున్నాను" అని ఒసాకా జోడించింది, ఆమె ట్రోఫీ ప్రదానోత్సవంలో తన అభినందనలు తెలియజేయడంలో నిర్లక్ష్యం చేసింది.గురువారం ప్రారంభమైన సిన్సినాటి ఓపెన్కు ఎంబోకో దూరంగా ఉన్నప్పటికీ, యుఎస్ ఓపెన్ కోసం చివరి ట్యూనప్లో ఆమె ఎలా స్పందిస్తుందో చూడటానికి ఒసాకా ఆసక్తిగా ఎదురుచూస్తోంది."నేను బాగా ఆడగలనని నాకు అనిపించింది, కానీ ఏ అంశంలో నేను నిజంగా ఖచ్చితంగా తెలియదు... నా తదుపరి మ్యాచ్ ఏమిటి మరియు నేను ఎలా ఆడబోతున్నానో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది."

## హ్యాట్రిక్తో మెరిసిన రొనాల్డో, 2027 వరకు అల్ నాస్ర్లో కొనసాగింపు



ఎస్టాడియో దో అల్గార్వేలో గురువారం జరిగిన ప్రీ-సీజన్ ఫ్రెండ్లీ మ్యాచ్లో రియో అవేపై 4-0 తేడాతో విజయం సాధించడానికి పోర్చుగీస్ సూపర్స్టార్ క్రిస్టియానో రొనాల్డో మూడు గోల్స్ సాధించడంతో అల్-నాస్ర్ తన అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. ఎస్టాడియో దో అల్గార్వేలో గురువారం జరిగిన ప్రీ-సీజన్ ఫ్రెండ్లీ మ్యాచ్లో రియో అవేపై 4-0 తేడాతో విజయం సాధించడానికి పోర్చుగీస్ సూపర్స్టార్ క్రిస్టియానో రొనాల్డో మూడు గోల్స్ సాధించడంతో అల్-నాస్ర్ స్కోరింగ్ను ప్రారంభించాడు, తర్వాత రొనాల్డో అద్భుతమైన హ్యాట్రిక్తో అభిమానులను ఉన్మాదంలో ముంచెత్తాడు. స్టార్ ఫుట్బాల్ ఆటగాడు పెనాల్టీ ప్రాంతంలో జోవో ఫెలిక్స్తో అద్భుతంగా కలిసి అద్భుతమైన ముగింపును సాధించాడు. సాడియో మానే సౌదీ జట్టుకు పెనాల్టీని మిస్ చేశాడు, కానీ పదహారు సెకన్ల తర్వాత, రొనాల్డో వారి మూడవ గోల్ను హెడ్ చేశాడు. పెనాల్టీ స్పాట్ నుండి ఐదు నిమిషాల తర్వాత హ్యాట్రిక్ పూర్తయింది. పోర్చుగీస్ ఐకాన్ గురువారం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ %శ%లో "కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది. అదే అభిరుచి, అదే కల. కలిసి చరిత్ర సృష్టిద్దాం" అని ఒక పోస్ట్తో ప్రకటనను అధికారికంగా ప్రకటించాడు. అల్ నాస్ర్ వెంటనే ఒక నిర్ధారణను ఇచ్చాడు: "క్రిస్టియానో రొనాల్డో 2027 వరకు ఏ%యూశ్రీచీఝంతీఖీజ%లో ఉంటాడు." మాంచెస్టర్ యునైటెడ్ నుండి హై-ప్రొఫైల్ నిష్క్రమణ తర్వాత 2022 చివరిలో అల్ నాస్ర్లో చేరిన రొనాల్డో, పోటీలలో 105 ప్రదర్శనలలో 93 సార్లు గోల్ చేయడం ద్వారా గోల్ సాధించడంలో అద్భుతంగా ఉన్నాడు.సౌదీ అరేబియాకు అతని తరలింపు ప్రపంచ ఫుట్బాల్లో గణనీయమైన మార్పును గుర్తించింది, సౌదీ ప్రో లీగ్కు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది మరియు ఈ ప్రాంతంలో స్టార్ రాకపోకలకు వేదికను ఏర్పాటు చేసింది.సంభావ్య నిష్క్రమణకు సంబంధించిన వారాల తరబడి ఊహాగానాల తర్వాత పొడిగింపు వచ్చింది.

# ఫిట్నెస్తో కెరీర్ పొడిగిస్తున్న హాకీ స్టార్ మన్ప్రీత్ సింగ్



సింగ్న్యూఢిల్లీ: ఆటలో కొత్తగా వస్తున్న మార్పులను ఆహ్వానిస్తూ... ఫిట్నెస్ కాపాడుకోవడం ద్వారానే ఇంకా జాతీయ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించగలుగుతున్నానని మన్ప్రీత్ సింగ్ అన్నాడు. భారత్ తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్లు ఆడిన జాబితాలో మన్ప్రీత్ 402 మ్యాచ్లతో రెండో స్థానంలో ఉండగా... మాజీ కెప్టెన్ , ప్రస్తుత హాకీ ఇండియా (హెచ్ఐ) అధ్యక్షుడు దిలీప్ టిర్కీ 412 మ్యాచ్లాడి అగ్రస్థానంలో ఉన్నాడు. త్వరలోనే టిర్కీని దాటేయనున్న మన్ప్రీత్... ప్రస్తుతానికి వచ్చే ఏడాది జరగనున్న ఆసియా క్రీడలపై దృష్టి సారించాడు. కఠినమైన సాధనతో పాటు కఠోరమైన ఆహార నియమాలతో ఫిట్నెస్ను కాపాడుకుంటున్నట్లు వెల్లడించాడు. 2020 టోక్యో ఒలింపిక్స్ కాంస్యం గెలిచిన భారత జట్టుకు సారథిగా వ్యవహరించిన మన్ప్రీత్... 2024 పారిస్ ఒలింపిక్స్లో కాంస్యం గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. 14 ఏళ్లుగా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 32 ఏళ్ల మన్ప్రీత్ పంచుకున్న విశేషాలు అతడి మాటల్లోనే.

**ఫిట్నెస్పై ప్రత్యేక దృష్టి :** 2024 పారిస్ ఒలింపిక్స్ తర్వాత కెరీర్ను పొడిగించాలంటే ఫిట్నెస్పై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నా. జట్టులోకి ఎప్పటికప్పుడు యువ ఆటగాళ్లు దూసుకొస్తున్నారు. వారితో పోటీపడి రేసులో నిలవాలంటే ఫిట్నెస్ తప్పనిసరి. అనుభవం మంచిదే కానీ, కేవలం అనుభవంతో జాతీయ జట్టులో కొనసాగే పరిస్థితి లేదు. టాలెంట్తో పాటు వేగం కూడా అవసరం. శరీరాకృతిని కాపాడుకునేందుకు కఠిన ఆహార నియమాలు పాటిస్తున్నా. తీపి పదార్థాలు తినడం పూర్తిగా మానేయడంతో పాటు జంక్ఫుడ్కు స్వస్తి చెప్పా. 'లో%-%కార్బ్' డైట్ ఫాలో అవుతున్నా. వారంలో ఒక్కసారి చాలా తక్కువ మోతాదులో మాత్రమే స్వీట్స్ తీసుకుంటున్నా. కసరత్తులు కూడా క్రమపద్ధతిలో చేస్తున్నా. దీని వల్ల ఏడు కిలోల బరువు తగ్గా. ఆ మార్పు మైదానంలో స్పష్టంగా కనిపిస్తుంది. బరువు తగ్గిన తర్వాత వేగం పెరిగింది. యోయో పరీక్షల్లోనూ ఎంతో మెరుగయ్యా. అందుకే ఇక ముందు కూడా దీన్నే కొనసాగించాలనుకుంటున్నా.

**క్రిస్టియానో రొనాల్డో నాకు స్ఫూర్తి. :** 19 ఏళ్ల వయసులో 2011లో తొలిసారి జాతీయ జట్టుకు ఆడే అవకాశం దక్కింది. అప్పటి నుంచి అంతే ఉత్సాహంతో ఆడుతున్నా. గత రెండు ఒలింపిక్స్లో పతకాలు సాధించిన భారత జట్టులో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ముఖ్యంగా 2020 టోక్యో ఒలింపిక్స్లో నా కెప్టెన్సీలో భారత జట్టు 41 ఏళ్ల తర్వాత పతకం గెలవడం ఎప్పటికీ మరచిపోలేనిది. 2028 లాస్ఏంజెలిస్ ఒలింపిక్స్ గురించి ఇప్పటినుంచి ఆలోచించడం లేదు.

ప్రస్తుతానికి వచ్చే ఏడాది జరగనున్న ఆసియా క్రీడలపై దృష్టి సారించా. ఇదే ఫిట్నెస్ కొనసాగిస్తే అది పెద్ద కష్టం కాదు. నేను ఫిట్గా లేనని అనుకుంటే తక్షణమే తప్పుకొని మరో ఆటగాడికి జట్టులో అవకాశమిస్తా. పోర్చుగల్ ఫుట్బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోను అభిమానిస్తా. అతడు నలభై ఏళ్ల వయసులోనూ చాలా ఫిట్గా ఉంటాడు. అతడే నాకు స్ఫూర్తి. 14 ఏళ్లుగా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా... దీన్ని మరింత పొడిగించేందుకు నిరంతరం ప్రత్యేక కసరత్తులు చేస్తున్నా.

**ప్రతి మ్యాచ్ ఆడాలనుకుంటా :** ప్రస్తుత భారత జట్టు నైపుణ్యం, ఫిట్నెస్, తీవ్రత విషయంలో అగ్రజట్లకు ఏమాత్రం తీసిపోదు. టోక్యో ఒలింపిక్స్ ముందు నుంచే ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, జర్మనీ వంటి జట్లపై నిలకడగా విజయాలు సాధిస్తున్నాం. అయితే వ్యూహాలను అమలు చేసే విషయంలో ఇంకాస్త మెరుగు పడాల్సిన అవసరముంది. మేం దానిపై దృష్టి సారించాం.

జాతీయ జట్టు, భారత్ 'ఎ', భారత్ అండర్%-%19 ఇలా ఎందరో ప్లేయర్లు అందుబాటులో ఉన్నారు. యువ ఆటగాళ్లకు కూడా అవకాశాలు లభిస్తాయి. వర్క్లోడ్ నిర్వహణను జాగ్రత్తగా చూసుకుంటారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ప్రతిఒక్కరికీ రాదు. అలాంటి దాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ వదులుకోను. నా వరకైతే జాతీయ జట్టు ఆడే ప్రతి మ్యాచ్లో నేను ఉండాలనుకుంటా. దేశానికి ప్రాతినిధ్యం వహించడం కంటే గొప్ప గౌరవం ఏముంటుంది. టోర్నమెంట్ అనంతరం తిరిగి ఎలా కోలుకోవాలో తెలుసు. దానిపై దృష్టి పెట్టి కొత్త ఉత్సాహాన్ని నింపుకుంటా అంతేకాని మ్యాచ్లకు దూరంగా ఉండాలని అనుకోను.

**హాకీ వరల్డ్కప్లో సత్తా చాటుతాం:** వచ్చే ఏడాది జరగనున్న హాకీ ప్రపంచకప్నకు భారత జట్టు అర్హత సాధించడం ఖాయమే. 1975లో జరిగిన టోర్నీలో టీమిండియా చాంపియన్గా నిలిచింది. 2023లో భువనేశ్వర్ వేదికగా జరిగిన మెగా టోర్నీలో ఆతిథ్య భారత జట్టు తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. టోక్యో ఒలింపిక్స్కు ముందు 41 ఏళ్లుగా విశ్వక్రీడల్లో మన ప్రదర్శన నామమాత్రమే. అలాంటి ఒక సందర్భం వస్తుంది. ఈసారి ప్రపంచకప్లో మెరుగైన ఆటతీరు కనబరుస్తాం.

గత వరల్డ్కప్లో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూసుకుంటూ సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆధునిక హాకీలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇప్పుడు ఫేవరెట్ అంటూ ఎవరూ లేరు. ఎవరు ఎవరినైనా ఓడించవచ్చు. ఒలింపిక్స్లో జర్మనీపై దక్షిణాఫ్రికా గెలుపొందింది. అనూహ్య ఫలితాలు అంటూ ఏమీ ఉండవు.

మా వరకైతే ప్రత్యర్థుల గురించి పట్టించుకోము... మా బలాలను పెంచుకొని మెరుగైన ఫలితాలు సాధిస్తాం. ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ యూరప్ అంచె పోటీల్లో వరస పరాజయాలు ఎదురైన మాట వాస్తవమే. అయితే ఓడిన మ్యాచ్లో సైతం మేం ఎంతో పోరాడాం. చివరి నిమిషంలో ప్రత్యర్థికి ఆధిక్యం సమర్పించుకునే అలవాటును దూరం చేసుకోవాల్సి ఉంది. డిఫెన్స్లో మరింత రాటుదేలుతాం. ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్ల సిరీస్ యువ ఆటగాళ్ల సత్తాకు పరీక్ష కానుంది.

# లవ్లీనాపై అమర్యాద ఆరోపణలు, బీఎఫ్ఐ అధికారి పై దర్యాప్తు




ఢిల్లీ: భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కల్నల్ అరుణ్ మలిక్ తనతో అమర్యాదకరంగా ప్రవర్తించినట్లు, లింగ వివక్ష చూపించినట్లు టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గోహేన్ ఆరోపించింది. లవ్లీనా ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని, త్వరలో నివేదిక సమర్పిస్తారని భారత క్రీడాప్రాధికార సంస్థ (సాయ్) అధికారి తెలిపారు. జులై 8న జూమ్ సమావేశంలో మలిక్ అవమానించాడని, తన విజయాలను తక్కువ చేస్తూ మాట్లాడాడంటూ కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ, సాయ్ డీజీ, టాప్స్, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ), బీఎఫ్ఐలకు లవ్లీనా ఫిర్యాదు చేసింది. ఆన్లైన్ సమావేశంలో సాయ్, టాప్స్ అధికారులు కూడా పాల్గొన్నారు. తన వ్యక్తిగత కోచ్ను జాతీయ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు.. తనతో పాటు ప్రయాణించేందుకు అనుమతించాలని లవ్లినా కోరింది. "నోరు మూసుకో. అయితే లవ్లీనా ఆరోపణల్ని మలిక్ ఖండించాడు. బీఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున లవ్లీనా అభ్యర్థనలను గౌరవపూర్వకంగా తిరస్కరించినట్లు తెలిపాడు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఐఓఏ.. టాప్స్ సీఈఓ ఎన్.ఎస్.జొహాల్, ఐఓఏ అథ్లెట్స్ కమిషన్ వైస్ ఛైర్మన్ శరత్ కమల్, మహిళా న్యాయవాదితో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రెండు వారాల్లో తన నివేదికను ఇవ్వనుంది. లవ్లీనా, మలిక్ సంభాషణతో పాటు సమావేశాన్ని అధికారులు రికార్డు చేశారు.

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ‘ది ప్యారడైజ్’

## స్టైలిష్ అవతార్ ఫస్ట్ లుక్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ ‘ది ప్యారడైజ్’ లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్-ఎల్వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ది ప్యారడైజ్ నుండి నేచురల్ స్టార్ నాని ఫస్ట్ లుక్ విడుదలై అభిమానులు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. నాని నెవర్ బిఫోర్ లుక్ టాక్ అఫ్ ది టౌన్ గా మారింది. రగ్గడ్ మీసం, గెడ్డం, రెండు జడలతో కనిపించిన నాని అదిరిపోయే ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ఆ రెండు జడలే ఆయనకు పేరుగా మారాయి. ఇందులో ఆయన పాత్ర పేరు “జడల్”. పేరు చాలా యూనిక్ గా వుంది. పోస్టర్ కంపోజిషన్ మరింత ఫైర్ పెంచింది. ఆయన వెనక, కత్తులు-బుల్లెట్లతో తయారైన ఒక భారీ రౌండ్ వీల్ ఒక రకమైన డేంజర్ ని చూస్తోంది. పొగమంచులో ఎగిరే కాకులు ప్రతి ఎలిమెంట్‌లోనూ సింబాలిజం కట్టిపడేస్తోంది. It started as a braid. It ended as a revolution.” అనే క్యాప్షన్ మరింత క్యురియాసిటీ పెంచింది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇటీవల వచ్చిన “రా స్టేట్మెంట్” గ్లింప్స్ తర్వాత ఈ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్‌కి అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పుడు నాని ఫస్ట్ లుక్‌తో, ఆ అంచనాలను మేకర్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లారు. డైరెక్టర్ శ్రీకాంత్ విజన్, డీటైలింగ్ గురించి దేశం మొత్తం మాట్లాడుతోంది. కేవలం పోస్టర్ కంటెంట్‌తోనే హైప్ మల్టీఫోల్డ్‌గా పెరిగిపోయింది. దసరా తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల మరోసారి కలిసి చేస్తున్న ఈ సినిమా, హైదరాబాద్-సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా రాబోతోంది.

# ఎపిక్ టీజర్ ‘జటాధర’

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ విజువల్ వండర్ గా వుంది. లోభం %జం% త్యాగం, చీకటి దైవత్యం మధ్య జరిగే పోరాటంని అద్భుతంగా ఆవిష్కరించారు. ఆకాశమంత ఆరాధన కలిగించేలా శివుని సాక్షాత్కారం టీజర్‌లో స్పిరిచువల్ హైపాయింట్. టీజర్ మిస్టరీ, పవర్, హై-స్టేక్స్ మైథాలజీతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేసింది. సుధీర్ బాబు ప్రజెన్స్ డివైన్ వైబ్స్ కలిగించింది. త్యాగంతో పుట్టిన రక్షకుడిగా కనిపించిన పాత్రలో ఆయన లుక్ అదిరిపోయింది. సోనాక్షి కలకలం సృష్టించే శక్తిగా కనిపించింది. ఈ మైథాలజికల్ సూపర్‌నేచురల్ థ్రిల్లర్ హై ఆక్టేన్ స్టోరీటెల్లింగ్, మైండ్‌బ్లోయింగ్ విజువల్స్ అదరగొట్టింది. స్కేల్, మేకింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఎక్జిక్యూషన్ అన్నింట్లోనూ ఈ టీజర్ ఒక అద్భుతమైన మైథాలజికల్ స్పెక్టకిల్ రాబోతుందనే హింట్ ఇచ్చింది. ‘జటాధర’లో ఇండియన్ హెరిటేజ్‌ని కటింగ్-ఎడ్జ్ గ్రాఫిక్స్, హై కాన్సెప్ట్ నేరేటివ్‌తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచబోతుంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ గ్రాండియర్ కనిపించింది. రిచ్ సెట్స్, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఎపిక్ స్టోరీటెల్లింగ్‌తో ‘జటాధర’ బిగ్ సినిమాటిక్ ఈవెంట్ కానుంది. జీ స్టూడియోస్, ప్రేర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమేష్ కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా ప్రొడ్యూస్ చేస్తున్నారు. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో., క్రియేటివ్ డైరెక్షన్ దివ్య విజయ్. జీ స్టూడియోస్ స్ట్రాటజిక్ విజనరీ ఉమేష్ కుమార్ బన్సాల్ మద్దతుతో, ప్రొడ్యూసర్స్ శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అర్నుణ అగర్వాల్, శిల్ప సింగాల్, కో-ప్రొడ్యూసర్స్ అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుం అరోరా ఈ ప్రాజెక్ట్ కు మద్దత్తు ఇస్తున్నారు. టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్‌మాన్, పరి వంటి హిట్స్ ఇచ్చిన ప్రేర్ణా అరోరా మళ్లీ హై-కాన్సెప్ట్ సినిమాను రూపొందిస్తున్నారు.



# పులిచర్ల కాంబో మూవీ లాంచ్



బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అంజలి లీడ్ రోల్‌లో 9 క్రియేషన్స్ నిర్మాణంలో డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచెర్ల రూపొందిస్తున్న కొత్త మూవీ హైదరాబాద్‌లోని మూవీ ఆఫీస్ లో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ చిత్రానికి రాజచంద్రశేఖర్ రెడ్డి కందుల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచర్ల గతంలో సుడిగాలి సుధీర్ తో “సాఫ్ట్ వేర్ సుధీర్”, “గాలోడు” అనే కమర్షియల్ గా సక్సెస్ ఫుల్ చిత్రాలు రూపొందించి దర్శకుడిగా తన ప్రతిభ నిరూపించుకున్నారు. అంజలితో చేస్తున్న ఈ లేడీ ఓరియెంటెడ్ ఫిలిం ఆయన కెరీర్ లో మరో స్పెషల్ మూవీ కానుంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో లేడీ ఓరియెంటెడ్ జానర్ లో సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి. రాంప్రసాద్ కలర్ ఫుల్ విజువల్స్ అందించనున్నారు. ఈ చిత్రానికి పనిచేసే ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# అఖండ 2

## తాండవం డబ్బింగ్ పూర్తి

‘గాడ్ ఆఫ్ ది మాసెస్’ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హై-ఆక్టేన్ సీక్వెల్ ‘అఖండ 2: తాండవం’తో రాబోతున్నారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో భారీ స్థాయిలో నిర్మించబడుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ సమీపిస్తున్నందున, మిగిలిన అన్ని పోస్ట్-ప్రొడక్షన్ పనులను షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేయడానికి టీం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. తాజాగా అఖండ 2: తాండవం కోసం బాలకృష్ణ డబ్బింగ్ పూర్తిచేశారు. ఇది సినిమా పనుల్లో ఒక ముఖ్యమైన మైల్ స్టోన్. మిగతా పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా ఫుల్ స్పీడ్‌లో జరుగుతున్నాయి. సీజీ వర్క్, రీ-రికార్డింగ్, ఇంకా మిగతా టెక్నికల్ పనులన్నీ ఒకేసారి చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా పెండింగ్ పనులు మొత్తం పూర్తవుతాయి. మరో మూడు వారాల్లో ఫస్ట్ కాపీ రెడీ అవుతుంది. ఈ దసరాకు, అంటే సెప్టెంబర్ 25న సినిమా థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ మరోసారి తెలియజేశారు. ఈ సినిమా టీజర్ ఇప్పటికే ఇంటరె న్టట్‌లో సంచలనం సృష్టించింది. నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ లేని విధంగా ఫెరోషియస్ అవతారంలో కనిపిస్తూ అభిమానులని ప్రేక్షకులని కట్టిపడేశారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆమెతో పాటు ఎప్పుడూ వెర్సటైల్‌గా ఉండే ఆది పినిశెట్టి, ఇంటెన్సిటీ, డెప్త్ ఉన్న ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. హర్షాలి మల్హోత్రా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆమె కూడా స్టోరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.



# ‘కనకావతి’ గా రుక్మిణి వసంత్ ఫస్ట్ లుక్

వరమహాలక్ష్మి పండుగ శుభ సందర్భంగా సినిమాటిక్ ఎపిక్ కాంతార చాప్టర్ 1నుంచి కనకావతి పాత్రలో హీరోయిన్ రుక్మిణి వసంత్ పాత్ర ఫస్ట్ లుక్‌ను హొంబాలే ఫిల్మ్ లాంచ్ చేసింది. రిషబ్ శెట్టి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2022 బ్లాక్‌బస్టర్ కాంతారకు ప్రీక్వెల్. ఈ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు, విమర్శకుల నుండి ప్రశంసలు పొందింది. మేకర్స్ రిషబ్ శెట్టి పుట్టినరోజున అతని ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు,. ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో భారీ సంచలనం సృష్టించింది. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు, కనకావతిగా రుక్మిణి వసంత్ పాత్రలో కనిపించిన ఫస్ట్ లుక్ సినిమా చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఈ చిత్రం కాంతార యూనివర్స్ లో మరో అద్భుతమైన అధ్యాయం కానుంది. అర్వింద్ ఎస్. కాశ్యప్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోకనాథ్ అందించిన సంగీతం, హొంబలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమా విజువల్ వండర్ గా ఉండబోతుంది.

# నాగచైతన్య లాంచ్ చేసిన ‘బుల్లెట్టు బండి’ టీజర్

దైరీ సినిమాతో సక్సెస్ సాధించిన నిర్మాత ఫైవ్ స్టార్ క్రియేషన్స్ కతిరేసన్ మళ్లీ దర్శకుడు ఇన్నాసి పాండియన్ తో జట్టుకట్టారు. రాఘవ లారెన్స్ హీరోగా సూపర్-నేచురల్ యాక్షన్ థ్రిల్లర్ ‘బుల్లెట్టు బండి’ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. రాఘవ లారెన్స్ తో పాటు ఆయన తమ్ముడు ఎల్విన్ కూడా లీడ్ రోల్ చేస్తున్నారు. ఫాస్ట్ పేస్‌తో సాగే ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి తెరకెక్కుతోంది. యువసామ్రాట్ నాగచైతన్య ఈరోజు బుల్లెట్టు బండి టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ అంచనాలను పెంచేలా క్రియేట్ చేసినందుకు టీమ్‌ను ప్రశంసించారు. 80, 90ల్లో అభిమానుల డ్రీమ్ గర్ల్‌గా వెలుగొందిన డిస్కో శాంతి శ్రీహరి ఈ సినిమా ద్వారా 28 ఏళ్ల తర్వాత సినీ రంగంలోకి తిరిగి అడుగుపెడుతున్నారు. 1997 తర్వాత ఆమె సినిమాల్లో నటించలేదు. ఈ సినిమాలో ఆమె ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు. చెన్నై, తేంకాసి, కేరళతో పాటు పలు అద్భుతమైన లొకేషన్లలో షూట్ జరిగింది. వైశాలి రాజ్, సునీల్, అరవింద్ ఆకాష్, కాళీ వెంకట్, రంగరాజ్ పాండే, ఆర్. సుందరరాజన్, చామ్స్, శివ శరా, కేపీవై వినోత్, విజే థనికై, సెంద్రాయన్ వంటి పలువురు నటులు ముఖ్య పాత్రల్లో నటించారు. దర్శకుడు ఇన్నాసి పాండియన్ మాట్లాడుతూ.. “ఇది ఫుల్ లెంగ్త్ సూపర్-నేచురల్ యాక్షన్ థ్రిల్లర్. ఈ జానర్‌ను ఆడియన్స్‌కు టీజర్ అద్భుతంగా కన్వే చేస్తోంది.



# “పెళ్లిలో పెళ్లి” టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్



గౌరి ఫిలింస్ తో కలిసి సుఖకర్త ఫిలింస్ ప్రొడక్షన్ నెం.1గా “పెళ్లిలో పెళ్లి” చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో శివ సాయిరిషి, సంస్కృతి గోరే, విష్ణు ప్రియ, ఉమా మహేశ్వరరావు, తనికెళ్ల భరణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గణేష్ కోలి నిర్మిస్తున్న “పెళ్లిలో పెళ్లి” సినిమాకు శ్రీకాంత్ సంబరం దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. గురువారం ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ తో పాటు బ్యానర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి, యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ గణేష్ కోలి మాట్లాడుతూ -లి మేము మహారాష్ట్రలో ఉంటాం కానీ తెలుగు సినిమాలు చూస్తుంటాం. తెలుగు భాషను అభిమానిస్తాం. తెలుగులో తెరకెక్కే కుటుంబ కథా చిత్రాలంటే చాలా ఇష్టపడతాం. సినిమా మేకింగ్ మీద అభిరుచితో “పెళ్లిలో పెళ్లి” చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశాను. ఈ సినిమా రూపకల్పన బాధ్యత మొత్తం మా దర్శకుడు శ్రీకాంత్ చూసుకున్నారు. ఈ కథలో ట్విస్ట్ ఏంటనేది ఇంకా నాకు కూడా రివీల్ చేయలేదు. నేనూ మీతో పాటే థియేటర్స్ లో చూడబోతున్నా. ఈ టీమ్ అందరికీ మంచి పేరు రావాలి, గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నా అన్నారు. డైరెక్టర్ శ్రీకాంత్ సంబరం మాట్లాడుతూ -లి మా ఈవెంట్ కు పిలవగానే వచ్చిన ఆకాష్ జగన్నాథ్ గారికి థ్యాంక్స్. ఆయనను ఇన్వైట్ చేసేప్పుడు నేను దేవుడిలా భావించే పూరి జగన్నాథ్ గారిని కలిశాను. షోలాపూర్ కు తెలుగు వాళ్లు వెళ్లి వందేళ్లవుతోంది. కానీ అక్కడి నుంచి ఒక తెలుగు సినిమాను చేసింది మాత్రమే మేమే. నేను గణేష్ మండపం దగ్గర ప్రొడ్యూసర్ గణేష్ కోలి గారిని కలిశాను. ఇప్పుడు పోస్టర్ లాంఛ్ ఈవెంట్ చూస్తుంటే ఆ వినాయకుడే మమ్మల్ని ఇక్కడిదాకా నడిపించాడని అనిపిస్తోంది. భరణి గారు మా మూవీలో కీ రోల్ చేశారు. ఈ చిత్రం మా అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ. ఆ ఎమోషన్ ప్రేక్షకులకు కూడా రీచ్ అవుతుందని నమ్ముతున్నాం. ఎంఎల్ రాజా ఇచ్చిన మ్యూజిక్ మా మూవీకి సోల్ లాంటిది. మాలాంటి కొత్త వాళ్లకు సపోర్ట్ ఇచ్చి నిలబెట్టాల్సింది మీరే అన్నారు.

# ‘కిష్కిందపురి’ హారర్ మిస్టరీ

## - బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, కౌశిక్ పెగల్లపాటి, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ కిష్కిందపురి నుండి వైబ్రెంట్ బీట్స్ లవ్ మెలోడీ, ఫస్ట్ సింగిల్ ఉండిపోవే నాతోనే సాంగ్ లాంచ్. యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం ‘కిష్కిందపురి’ లో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై డైనమిక్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి నిర్మించి చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి రచన దర్శకత్వం వహించారు. శ్రీమతి అర్చన ప్రజెంట్ చేస్తున్నారు. ఈ గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ థ్రిల్లర్‌లో అనుపమ పరమే శ్వరన్ కథానాయికగా నటిం చింది. చిల్లింగ్ ఫస్ట్ గ్లింప్స్‌తో బజ్ క్రియేట్ చేసిన తర్వాత ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ సింగిల్ ఉండిపోవే నాతోనే లాంచ్ చేశారు. లాంచ్ చేసిన ఈ పాట మ్యూజిక్ ప్రమో షన్స్‌కి శ్రీకారం చుట్టి ఆడియన్స్ లో మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. చైతన్ భరద్వాజ్ స్వరపరిచిన ఈ అందమైన పాటలో బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. వైబ్రెంట్ బీట్స్‌తో ఈ పాట కట్టిపడేసింది. జావేద్ అలీ వోకల్స్ మెస్మరైజ్ చేశా యి. ప్రేమలో ఉన్న భావోద్వేగా లను పూర్ణా చారి సాహిత్యం ద్వారా మరింత అందంగా ప్రజెంట్ చేశారు. బ్యూటీఫుల్ బీచ్‌సైడ్ విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. టీజర్‌లో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్ళిన దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి, ఈ సాంగ్ తో ఒక రొమాంటిక్ టచ్ ఇచ్చాడు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.